SAMAYAM
epaper.samayamdaily.net
APTEL/2006/18267
# సమయం
మన గొంతుక.. మన పత్రిక
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 19 | సంచిక: 71 | ఎడిటర్ : విక్రం కుమార్ | గురువారం 25 డిసెంబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |

# ఇస్రో మరో మైలురాయి

## బాహుబలి రాకెట్ ప్రయోగం విజయవంతం



కక్ష్యలోకి చేరిన అత్యంత భారీ ఉపగ్రహంగా బ్లూబర్డ్ బ్లాక్-2 రికార్డు

భారత వాణిజ్య అంతరిక్ష సామర్థ్యానికి అంతర్జాతీయ గుర్తింపు

అమెరికా పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టామన్న ఇస్రో చైర్మన్

04

భారత అంతరిక్ష పరిశోధాన సంస్థ ఇస్రో మరో మైలురాయిని చేరింది. శ్రీహరి కోటలో బాహుబలి రాకెట్ ప్రయోగం విజయవంతం అయ్యింది. అమెరికాకు చెందిన భారీ కమ్యూనికేషన్ శాటిలైట్ బ్లూ బర్డ్ బ్లాక్-2ను ఈ రాకెట్ విజయవంతంగా నింగిలోకి తీసుకెళ్లింది. తొలిసారిగా ఇంతటి భారీ ఉపగ్రహాన్ని ఇస్రో నింగిలోకి పంపింది. కేవలం 15 నిమిషాల్లోనే బ్లూబర్డ్ ప్రయోగం విజయవంతమైంది.

04

## ఇస్రో ప్రయోగంతో బలమైన పునాదులు

అంతరిక్షంలో ప్రపంచసహకారంతో ముందుడుగు

ఇస్రోకు ప్రధాని మోడీ అభినందనలు..



# పంచాయతీలకు నిధుల నజరానా

## పెద్ద జీపీలకు రూ. 10 లక్షలు.. చిన్న వాటికి రూ. 5 లక్షలు



### ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

గ్రామాల అభివృద్ధికి నడుం బిగించాలని పిలుపు

కేంద్రం నుంచి మార్చిలోగా రూ. 3వేల కోట్లు వస్తాయని వెల్లడి

కొడంగల్ లో సర్పంచులకు సన్మానం

**మహబూబ్‌నగర్,డిసెంబర్24:** గ్రామాల అభివృద్ధికి కొత్త సర్పంచ్‌లు తమవంతుగా కృషి చేయాలని, వారికి ప్రభుత్వం తోడ్పాటుగా ఉంటుందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచ్‌లకు నేరుగా నిధులు అందిస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. కొడంగల్ నియోజకవర్గం పరిధిలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం.. సర్పంచ్‌లకు శుభవార్త చెప్పారు.

మిగతా 2 లో

## నేనున్నంత కాలం నీకు అధికారం కలే

- బీఆర్ఎస్, కేసీఆర్ ఇక చరిత్రే
- కేసీఆర్‌వి సోయిలేని మాటలు.. స్థాయిలేని విమర్శలు
- సొంత చెల్లిని మెడబట్టి గెంటిన కేటీఆర్ నాపై విమర్శలా
- కొడంగల్ సభలో రేవంత్

.. వివరాలు 2లో



## పంచాయతీలకు వెంటనే నిధులు ఇవ్వాలి

లేకుంటే రాష్ట్ర ప్రభుత్వ మెడలు వంచుతాం

కేంద్ర మంత్రి బండి సంజయ్

.. వివరాలు 3లో





## హెచ్-1 వీసా ఫీజుపై కోర్టులో సవాల్

.. వివరాలు 3లో

# నీటి ద్రోహంపై జవాబు చెప్పలేక నికృష్టపు మాటలు

- రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా చలనం లేని సీఎం
- ఎక్స్ వేదికగా మండిపడ్డ కేటీఆర్

03





## సీఎం ఊరూరా ప్రచారం చేసినా ఫలితం రాలే

- హరీష్ రావు

03



# 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యం

స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధనపై సీఎం చంద్రబాబు సమీక్ష

పది సూత్రాలను పది మిషన్లుగా అమలు చేయాలని ఆదేశం

'మేడ్ ఇన్ ఆంధ్ర' బ్రాండ్‌ను ప్రపంచవ్యాప్తం చేయాలని దిశానిర్దేశం

**అమరావతి :** స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్య సాధన కోసం రూపొందించిన పది సూత్రాలను పది మిషన్లుగా స్వీకరించి పనిచేయాలని సీఎం చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. పాలనలో వేగాన్ని పెంచి, ప్రజలకు సత్వర సేవలు అందించేందుకు ప్రతి ప్రభుత్వ శాఖ పనితీరును తెలిపే ప్రత్యేక సూచికలను (ఇండికేటర్లు) సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. సచివాలయంలో ఇవాళ ఆయన స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలు, పది సూత్రాల అమలుపై నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం

మిగతా 5 లో



2

## నేను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నా

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్



## గుజరాత్ నుంచి తీసుకు వచ్చి పిల్లల విక్రయం

2



## నీటి ద్రోహంపై జవాబు చెప్పలేక
# నికృష్టపు మాటలు

**రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా చలనం లేని సీఎం**

**ఎక్స్ వేదికగా మండిపడ్డ కేటీఆర్**

**హైదరాబాద్, డిసెంబర్ 24:** 2028లో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడం ఖాయమని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. కోస్గి సభలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ మండిపడ్డారు. నీటి ద్రోహంపై జవాబు చెప్పలేక నికృష్టపు మాటలు మాట్లాడుతున్నారని 'ఎక్స్' వేదికగా ధ్వజమెత్తారు. 'జల హక్కులను కాపాడటం రేవంత్‌రెడ్డికి చేతకాదు. పాలమూరు ప్రాజెక్టు గొంతుకోసి.. సొంత జిల్లానే దగా చేస్తున్నారు. తెలంగాణ సోయిలేని.. రాష్ట్ర ప్రయోజనాలు రక్షించలేని వ్యక్తి రేవంత్‌రెడ్డి. శాసన సభలో.. జనసభలో ప్రతిచోటా కాంగ్రెస్ జలద్రోహాన్ని ఎండగడతాం. జనం అన్నీ గమనిస్తున్నారు.. సందర్భం వచ్చినప్పుడు తొక్కి నారతీస్తారు' అని కేటీఆర్ అన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో 750 మందికి పైగా రైతులు మరణించినా సీఎం రేవంత్ రెడ్డికి కనీసం చీమ కుట్టినట్టు కూడా లేదని కేటీఆర్ విమర్శించారు. పంట కొనే దిక్కులేక కొనుగోలు కేంద్రం వద్దే జమ్మన్న అనే రైతు గుండెపోటుతో కుప్పకూలి మరణించడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. గద్వాల జిల్లా మానవపాడు మండలంలోని కలుకుంట్ల మొక్కజొన్న కేంద్రం వద్ద జరిగిన ఈ ఘటనకు పూర్తి బాధ్యత ముఖ్యమంత్రిదే అని చెప్పారు. నాలుగు రోజులుగా పడిగాపులు పడుతున్నా కూడా మొక్కజొన్న పంట కొనకుండా కాంగ్రెస్ సర్కారు అన్నదాత నిండు ప్రాణాన్ని బలితీసుకుందన్నారు. ఓ వైపు పెట్టుబడి సాయం అందక అప్పుల పాలై రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, మరోవైపు భారీ వర్షాలతో పంట నష్టపోయినా కూడా కనీసం పరిహారం అందక కౌలు రైతులు సైతం బలవన్మరణాలకు పాల్పడుతున్నారని చెప్పారు. ఇంకోవైపు పనికిరాని యాప్‌లతో యూరియా అందక అన్నదాతలు మళ్లీ ఈ సీజన్‌లోనూ అష్టకష్టాలు పడుతున్నారన్నారు. దేళ్లపాటు సంతోషంగా సాగిన సాగును కన్నీటి సేద్యంగా మార్చి.. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా సంక్షోభంలోకి నెట్టిన ఈ పాపం ఊరికే పోదని చెప్పారు. కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు పడుతున్న రైతుల కష్టాలు తీర్చేందుకు ఇప్పటికైనా రేవంత్ సర్కార్ మొద్దు నిద్ర వీడాలని అన్నారు. ముఖ్యమంత్రి నిర్వాకంతో ఇవాళ గుండె పగిలి మరణించిన జమ్మన్న కుటుంబానికి రూ.25లక్షల పరిహారం అందిచాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## డీజీపీ నియామక ఉత్తర్వులను
# రద్దు చేయలేం

**తదుపరి విచారణ జనవరి 20వ తేదీకి వాయిదా**



**హైదరాబాద్, డిసెంబర్ 24:** రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి నియామక ఉత్తర్వులు రద్దు చేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. రెండు వారాల్లోగా డీజీపీల ప్యానెల్ లిస్టును యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)కి పంపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా డీజీపీ ఎంపిక ఉండాలని హైకోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ప్యానెల్ లిస్టును యూపీఎస్సీకి పంపిన తర్వాత కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో తదుపరి విచారణను జనవరి 20వ తేదీకి వాయిదా వేసింది. ఇటీవల తెలంగాణ డీజీపీగా శివధర్ రెడ్డిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నియమించింది. ఈ నియామకాన్ని హైదరాబాద్‌కు చెందిన సోషల్ వర్కర్ టి. మధన్ గోపాల్ రావు హైకోర్టులో సవాల్ చేశారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో ప్రభుత్వం జారీ చేసిన డీజీపీ నియామక ఉత్తర్వులు 2018 నాటి సుప్రీంకోర్టు జారీ చేసిన గైడ్ లైన్స్‌కు పూర్తి వ్యతిరేకమంటూ పిటిషనర్ వ్యక్తిగతం హాజరై ఈ కేసును హైకోర్టులో వాదించారు. డీజీపీ పదవి విరమణకు కనీసం 3 నెలల ముందుగానే యూపీఎస్సీకి రాష్ట్ర ప్రభుత్వం డీజీపీ భర్తీ వివరాలను సమర్పించాల్సి ఉందన్నారు. అర్హులైన ఐపీఎస్ అధికారుల జాబితాను యూపీఎస్సీకి పంపడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. దాంతో శాశ్వత నియామక పక్రియ ఆగిందని వివరించారు. అనంతరం ఈ పిటిషన్‌పై హైకోర్టు పలుమార్లు విచారణ జరిపింది. తాజాగా డీజీపీ నియామక ఉత్తర్వులు రద్దు చేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది.

# నేను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నా

**ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్**



**హైదరాబాద్,డిసెంబర్ 24:** తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. మిగతా ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఎవరు, ఏ పార్టీలో ఉన్నారో తనకు తెలియదని వ్యాఖ్యానించారు. 'నేను ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ గెలుస్తుంది. జీహెచ్ఎంసీలో కాంగ్రెస్, ఎంఐఎం కలిపి మొత్తం 300 డివిజన్లు గెలుస్తాయి. గ్రేటర్ హైదరాబాద్ అంతటా ప్రచారం చేస్తా.. కాంగ్రెస్ పథకాలను వివరిస్తా అని దానం నాగేందర్ తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో గెలిచిన 10 మంది ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు దిశగా గులాబీ పార్టీ పోరాటం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఫిరాయింపు ఎమ్మెల్యేలు అందరూ తాము బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నామని చెబుతున్నారు. ఈ క్రమంలో దానం నాగేందర్ మాత్రం తాను కాంగ్రెస్‌లో ఉన్నానని ఒప్పుకున్నారు. హైకమాండ్ నుంచి స్పష్టమైన హామీ రావడంతోనే దానం నాగేందర్ ఈ ప్రకటన చేశారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# పంచాయతీలకు నిధుల నజరానా

- పెద్ద జీపీలకు రూ. 10 లక్షలు.. చిన్న వాటికి రూ. 5 లక్షలు
- ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- నేరుగా విడుదల చేస్తానని ప్రకటన
- గ్రామాల అభివృద్ధికి నడుం బిగించాలని పిలుపు
- కేంద్రం నుంచి మార్చిలోగా రూ. 3వేల కోట్లు వస్తాయని వెల్లడి
- కొడంగల్ లో సర్పంచులకు సన్మానం



**మహబూబ్‌నగర్,డిసెంబర్24:** గ్రామాల అభివృద్ధికి కొత్త సర్పంచ్‌లు తమవంతుగా కృషి చేయాలని, వారికి ప్రభుత్వం తోడ్పాటుగా ఉంటుందని సిఎం రేంవత్ రెడ్డి అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచ్‌లకు నేరుగా నిధులు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కొడంగల్ నియోజకవర్గం పరిధిలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం.. సర్పంచ్‌లకు శుభవార్త చెప్పారు. గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచ్‌లకు నేరుగా నిధులు అందిస్తామని చెప్పారు. పెద్ద గ్రామాలకు రూ. 10 లక్షలు, చిన్న గ్రామాలకు రూ. 5 లక్షలు చొప్పున ఇస్తామన్నారు. సర్పంచ్‌లకు స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద నిధులు ఇస్తామని సీఎం తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు సంబంధం లేకుండా నిధులు ఇస్తామని తెలిపారు. అలాగే గ్రామాల్లో అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తాని సీఎం ప్రకటించారు. కేంద్రం నుంచి 3వేల కోట్లు రావాల్సి ఉందని, మార్చిలోగా వాటిని తెచ్చే బాధ్యత తనదని, వాటిని నేరుగా గ్రామాలకు అందచేస్తామని అన్నారు. ఈ నిధులతో గ్రామాల్లో పనులు మొదలు పెట్టాలన్నారు. మీ సహకారం వల్లే నేను ఇంతటివాడిని అయ్యాను. 2009 నుంచి నన్ను మీ భుజాలపై మోశారు. కొడంగల్‌ను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతా. గ్రామాలు బాగుంటేనే దేశం బాగుంటుంది. గ్రామాల్లో వివక్ష లేకుండా పరిపాలన సాగాలి. పార్టీలు.. పంతాలకు పోకుండా కలిసికట్టుగా పనిచేయాలి. గ్రామాల అభివృద్ధికి పాటుపడేలా సర్పంచ్‌లు ఉండాలి. ప్రజలకు ఉన్నతమైన, నాణ్యమైన సేవలు అందించాలి. పార్టీలకు అతీతంగా గ్రామాలు అభివృద్ధి కావాలని నూతన సర్పంచ్‌లకు సీఎం రేవంత్ సూచించారు. నూతన సంవత్సరంలో గ్రామాలకు ప్రత్యేక అభివృద్ధి నిధులు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పంచాయతీలకు యథావిధిగా వచ్చే నిధులు కాకుండా చిన్న గ్రామాలకు రూ.5లక్షలు, పెద్ద గ్రామాలకు రూ.10లక్షలు చొప్పున ముఖ్యమంత్రి నిధి నుంచి ప్రత్యేక అభివృద్ధి నిధులు కేటాయిస్తామని ప్రకటించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాట నిలబెట్టు కునేందుకు గ్రామాల్లో సదుపాయాల కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని సర్పంచ్‌లకు సూచించారు.

గ్రామాల్లో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక అభివృద్ధి నిధులు ఉపయోగించాలన్నారు.కొడంగల్ నియోజకవర్గాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం. ప్రతి గ్రామం, తండాకు రోడ్లు పూర్తి చేస్తాం. గుడి, బడి, తాగునీరు, పేదలకు ఇళ్లు, రేషన్ కార్డులు అందిస్తాం. నిరుద్యోగుల కోసం ఇండస్ట్రియల్ పార్కును అభివృద్ధి చేస్తాం. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు.. గ్రామాల్లో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా ప్రజా సేవ చేయాలి. దేశ పునాదులు గ్రామాల్లో ఉన్నాయని గాంధీజీ చెప్పారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది. పేదలకు పథకాలు చేరినప్పుడే నిజమైన పాలన అందుబాటులోకి వస్తుంది. కొడంగల్‌ను ఆదర్శ నియోజకవర్గంగా నిలబెట్టిన నాయకులను అభినందిస్తున్నా. ఇక్కడి సమస్యల పరిష్కారానికి మా సోదరుడు తిరుపతిరెడ్డిని అందుబాటులో ఉంచా. ఎన్నికలు ముగిశాయి.. ఇక ఎలాంటి రాజకీయాలు లేవు. ఎన్నికల్లో పోటీ చేసినప్పుడే పార్టీలు, పంథాలు ఉండాలి. రాష్ట్రానికి నాయకత్వ వహిస్తున్న మనం అందరినీ కలుపుకొని పోదాం అని అన్నారు. నియోజకవర్గంలోని గ్రామాలు, తండాల్లో ఎలాంటి సమస్యలు ఉండకూడదని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, స్థానిక ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.



## వైకుంఠ ఏకాదశికి
# సీఎంకు ఆహ్వానం

**హైదరాబాద్,డిసెంబర్ 24:** యాదగిరిగుట్టలో వైకుంఠ ఏకాదశికి బారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలో ఈ నెల 30 న వైకుంఠ ఏకాదశి సందర్భంగా యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రాన్ని దర్శించాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డిని ఆలయ ఈఓ వెంకట్రావు, ఆలయ అర్చకులు ఆహ్వానించారు. సిఎంను ఆయన నివాసంలో కలిసిన వీరు స్వామి ప్రసాదాలను అందించి, వైకుంఠ ఏకాదశి దర్శానానికి ఆహ్వానించారు.

# నేనున్నంత కాలం నీకు అధికారం కలే

- రాష్ట్రంలో బీఆర్ఎస్, కేసీఆర్ ఇక గత చరిత్రే
- కేసీఆర్‌వి సోయిలేని మాటలు.. స్థాయిలేని విమర్శలు
- వరుస ఓటములు ఎదురయినా సిగ్గురాలేదా
- నన్నూ..నా కుటుంబాన్ని ఇబ్బంది పెట్టినా పట్టించుకోలే
- కేసులు పెట్టి జైలుకు తోసినా లాభం లేదని మిన్నకున్నా
- ఫామ్‌హౌజ్‌నే జైలుగా మార్చుకుని ఉంటున్నావని గుర్తుంచుకో
- నీలా పాస్‌పోర్టు బ్రోకర్ దందా చేసి పైకి రాలేదు
- సొంత చెల్లిని మెడబట్టి గెంటిన కేటీఆర్ నాపై విమర్శలా
- నీలాంటి వారిని చాలామందిని చూసా..గుర్తుంచుకో
- కిందిస్థాయి నుంచి వచ్చి సీఎంగా అయ్యా
- కొడంగల్ సభలో కేసీఆర్‌పై ఘాటు విమర్శలు చేసిన రేవంత్



**మహబూబ్‌నగర్, డిసెంబర్ 24:**తాను రాజకీయాల్లో ఉన్నంతకాలం కేసీఆర్, ఆయన కుటుంబానికి అధికారం దక్కనివ్వనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శపథం చేశారు. మంతరిగా, కేంద్రమంత్రిగా, సిఎంగా పదేళ్ల పనిచేసిన కెసిఆర్ నాలుగు మంచి మాటలు చెప్పకుండా తోలు తీస్తానంటూ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. నీలాగా తిట్టుడు మొదలు పెడితే తట్టుకోలేవు కెసిఆర్ అంటూ హెచ్చరికలు చేశారు. నారాయణపేట జిల్లా కోస్గిలో ఏర్పాటు చేసిన సర్పంచ్‌ల సన్మాన సభలో సీఎం మాట్లాడుతూ.. కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. 'రెండేళ్ల తర్వాత కేసీఆర్ బయటకు వచ్చి తోలు తీస్తానంటున్నారు. కేసీఆర్‌వి సోయిలేని మాటలు.. స్థాయిలేని విమర్శలు. గతంలో నన్ను, నా కుటుంబాన్ని ఎన్నో రకాలుగా ఇబ్బందులు పెట్టారు. పగ సాధించడం మెదలుపెడితే రాష్ట్రానికి నష్టం జరుగుతుందని వదిలిపెట్టా. నేను ప్రమాణం చేసినప్పుడే కూలబడ్డారు.. ఇంతకంటే పెద్ద శిక్ష ఇంకేం ఉంటుంది. ఫాంహౌస్‌ను కేసీఆర్ బందీఖానాగా మార్చుకుని చుట్టూ పోలీసులున్నారు. చర్లపల్లికైనా, చంచల్‌గూడ జైలుకు పంపినా అదే పరిస్థితి ఉంటుంది కదా. నన్ను గెలకవద్దు.. మర్యాదగా ఉండదని మాట్లాడటం లేదు. నల్లమల నుంచి వచ్చి జడ్పీటీసీ, ఎమ్మెల్యే, ఎంపీ తర్వాత సీఎం అయ్యా అంటూ ఘాటైన విమర్శలు చేశారు. పాలమూరు రంగారెడ్డి, ఎస్ఎల్‌బిసి వంటి ప్రాజెక్టులను పండబెట్టిన ఘనుడవని విమర్శించారు. స్థిరాస్తి వ్యాపారం దందా చేస్తున్నానని కేసీఆర్ ఆరోపిస్తున్నారు. ఇదేం పాస్‌పోర్టు బ్రోకర్ వ్యవహారం కాదు. దుబాయ్ పంపుతామని ఎవరినీ మోసం చేయలేదు. రియల్ ఎస్టేట్ వ్యాపారంతో రాష్ట్రానికి ఆదాయం వస్తుంది. మరో వైపు.. హైదరాబాద్‌లో స్థిరాస్తి వ్యాపారం పడిపోయిందని కేటీఆర్ చెబుతున్నారు. కక్ష సాధింపు రాజకీయాలు చేయం.. ఎవరి పాపాన వారు పోతారని వదిలేశాం. మైకు ముందుకు రావట్లేదు.. దాక్కున్నావని కేటీఆర్ ఆరోపిస్తున్నారు. నువ్వెంత.. నీ స్థాయి ఎంత? తండ్రి పేరు చెప్పుకొని బతుకుతున్నావు. ఏపీలో చదువుకున్న కేటీఆర్‌కు తెలంగాణ గురించి ఏం తెలుసు? మా ఊరికొస్తావా? మీ ఊరికి రావాలా? ఎవరు భయపడుతున్నారో తెలుస్తుంది. గజ్వేల్‌లో లక్షలాది మంది కార్యకర్తలతో నిరసన చేపడితో పాతాళానికి వెళ్లారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 119 సీట్లు అయితే.. 2/3 వంతు మెజార్టీతో 80కి పైగా సీట్లతో మళ్లీ మేమే అధికారంలోకి వస్తాం. ఒకవేళ 153 సీట్లయితే.. 100కి పైగా స్థానాల్లో విజయం సాధించి రెండో సారి ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేస్తాం. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు రాసి పెట్టుకోండి.. ఇదే నా సవాల్. నేను రాజకీయం చేసినంత కాలం కాలకూట విషం లాంటి కేసీఆర్ కుటుంబాన్ని అధికారంలోకి రానివ్వను.. ఇదే నా శపథం. కొడంగల్ బిడ్డగా ఈ గడ్డపై నుంచి శపథం చేస్తున్నా. నేను రాజకీయాల్లో ఉన్నంత కాలం... వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ కుటుంబానికి అధికారమనేది కల. భారత రాష్ట్ర సమితి, కేసీఆర్ చరిత్ర ఖతమే. మీ పార్టీకి, మీకు భవిష్యత్తు లేదు. బీఆర్ఎస్, కేసీఆర్ గతమే.. తెలంగాణ భవిష్యత్తు కాంగ్రెస్. గత చరిత్రతో ఒరిగేదేమీ లేదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించాం. పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా ఇచ్చాం. కంటోన్మెంట్‌లో బండకేసి కొట్టాం. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బోరబండలో బండ కింద పాతిపెట్టినం. 12,726 పంచాయతీల్లో 8,335 మంది సర్పంచ్‌లను గెలిపించుకున్నాం. ఇన్ని సార్లు ఓడించినా.. ఇంకా నాదే పైచేయి అంటారా? 2029 అసెంబ్లీ ఎన్నికల్లో తేల్చుకుందాం రండి. ఇప్పటికైనా కేసీఆర్ వయసును గౌరవిస్తాం. ఈనెల 29 నుంచి అసెంబ్లీ సమావేశాలు జరగబోతున్నాయి. మీరు చెప్పిన అన్ని అంశాలపై చర్చిద్దాం రండి. అసెంబ్లీలో చర్చించకుండా ఫాంహౌస్‌లో నిద్రపోయి.. ఖాళీగా ఉన్నప్పుడు పార్టీ ఆఫీసుకు వచ్చి ప్రెస్‌మీట్‌లు పెట్టడం కాదు. నిజమైన చర్చ అసెంబ్లీలో చేద్దాం.. ఎవరు ఏం మాట్లాడుతున్నారో ప్రజలు వింటారని కేసీఆర్ , ఆయన కుటుంబంపై నిప్పులు చెరిగారు. అత్యంత ఘాటైన పదజాలంతో విరుచుకుపడిన సీఎం, తనను , తన కుటుంబాన్ని గతంలో కేసీఆర్ వేధించారని, జైల్లో పెట్టి ఇబ్బందులకు గురిచేశారని గుర్తు చేసుకున్నారు. ఆయన చేసిన పాపాలే ఆయనను వెంటాడుతున్నాయి. జైల్లో పెట్టి ప్రభుత్వ ఖర్చుతో ఆయనకు తిండి పెట్టడం ఎందుకని నేను ఒక్క కేసు కూడా పెట్టకుండా వదిలేశాను. కానీ ఇప్పుడు సోయి లేకుండా మాట్లాడుతూ తోలు తీస్తా అని స్థాయి లేని మాటలు మాట్లాడుతున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్ వ్యాఖ్యలకు ప్రతిసవాల్ విసురుతూ, 'రా.. నీ చింతమడకకు రమ్మంటావా లేక కొడంగల్ వస్తావా? ఎక్కడైనా తేల్చుకుందాం. మటన్ కొట్టు మస్తాన్ దగ్గర పొట్టేలును కోసిన తర్వాత తోలు తీసే పని కేసీఆర్‌కు ఇమ్మని చెప్పాను. సాయంత్రం వెళ్లేటప్పుడు దావత్ కోసం ముక్కో బొక్కో ఇచ్చి పంపమని సూచించాను. నన్ను గెలికితే నేను మాట్లాడటం మొదలుపెడితే నువ్వు ఉరి వేసుకుని చస్తావు. మల్లన్న సాగర్‌లో పడి చావాల్సిందే అని అన్నారు. ఆస్తిలో వాటా ఇవ్వాల్సి వస్తుందనే భయంతో సొంత బిడ్డను, అల్లుడిని వెళ్లగొట్టాడని, సొంత చెల్లెలిని పండుగకు కూడా ఇంటికి పిలవలేని వ్యక్తి తన గురించి మాట్లాడటం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. 'పిడకల మూతి బోడిలింగం లాంటి కేటీఆర్, నువ్వు, నీ జాతి అంతా వచ్చినా నేను భయపడను. మీ రాజకీయం ఏంటో చూపిస్తా, రాసి పెట్టుకో' అని సవాల్ విసిరారు. సమావేశంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి , ఇతర ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# సీఎం ఊరూరా ప్రచారం చేసినా ఫలితం రాలే

**సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పిన ప్రజలు**

**సర్పంచ్‌ల అభినందనలో హరీష్ రావు**



**మెదక్, డిసెంబర్ 24:** సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ దెబ్బకు సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికలంటేనే గడగడ వణుకుతున్నడని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన నర్సపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ సర్పంచ్‌లు, వార్డు మెంబర్‌ల సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గెలిచిన వారికి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. రేవంత్‌రెడ్డిని ఏకిపారేశారు. 'సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన వారికి నా పక్షాన, బీఆర్ఎస్ పార్టీ పక్షాన హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు. ఈ గెలుపు మామూలు గెలుపు కాదు, అద్భుతమైన గెలుపు. ఓటమి భయంతో రేవంత్‌రెడ్డి కాలికి బలపం కట్టుకుని తిరిగినా ఫలితం దక్కలేదు. సాధారణంగా పంచాయతీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి ప్రచారం చేయరు. కానీ ఓడిపోతామనే భయంతో రేవంత్‌రెడ్డి ఊరూరు తిరిగిండు. 'అందిరికీ బతుకమ్మ చీరలు ఇచ్చిన, ఆ చీరలు కట్టుకుని వచ్చి కాంగ్రెపోళ్లకు ఓటేయాలె' చిల్లర మాటలు మాట్లాడిండు. అయినా కూడా కాంగ్రెస్ పార్టీ భంగపడింది. సాధారణంగా పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీకి 90 శాతం, వీలైతే 100 శాతం విజయాలు దక్కాలి. కానీ కాంగ్రెస్‌కు 64 శాతం ఫలితాలే వచ్చాయి. కాంగ్రెస్ 6 వేల సర్పంచ్ పదవులు గెలిస్తే, బీఆర్ఎస్ 4 వేల సర్పంచ్ పదవులు గెలుచుకుంది' అన్నారు. 'బీఆర్ఎస్ హయాంల 32 జిల్లాపరిషత్‌లు మనమే గెలిచినం. 10 డీసీసీబీలు, 10 డీసీఎంఎస్‌లు ఉంటే వంద శాతం మనమే గెలిచినం. సర్పంచ్ ఎన్నికల్లో 80 నుంచి 90 శాతం మనమే గెలిచినం. కానీ ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా 35 నుంచి 40 శాతం బీఆర్ఎస్ సర్పంచ్‌లను గెలిపించిండ్రు ప్రజలు. కాంగ్రెసోళ్లు పైసలు పంచి, సారా పంచి, గూండాగురి చేసినా గూడా బీఆర్ఎస్ పార్టీ నుంచి 4 వేల మంది సర్పంచ్‌లుగా గెలువడం మామూలు విషయం కాదు. రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ లేదు సచ్చిపోయింది అంటడు. కానీ నిద్రల గూడా బీఆర్ఎస్ పార్టీ గురించే కలువరిస్తడు. బీఆర్ఎస్ పార్టీ పేరు తీయకుండా, కేసీఆర్ పేరు తీయకుండా ఎప్పుడన్న మాట్లడుతడా రేవంత్‌రెడ్డి..? మల్ల మీదికెళ్లి మేకపోతు గాంభీర్యం. ఓసారి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇగ బీఆర్ఎస్ పని అయిపోయింది. ఇక నుంచి ఆ పార్టీ విత్తనం కూడా మొలకెత్తనియ్యను అని శపథం చేసిండు. కానీ ఇప్పుడు రేవంత్‌రెడ్డి గుండెల నుంచి 4 వేల మంది బీఆర్ఎస్ సర్పంచులు మొలకెత్తిండ్రు' అని వ్యాఖ్యానించారు. 'నీకు దమ్ముంటే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టు. కారు గుర్తులేని సర్పంచ్ ఎన్నికలల్లనే 4 వేల మంది గెలిచిండ్రు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెడితే అండ్ల కారు గుర్తు ఉంటది. కారు గుర్తు అంటే కేసీఆర్ గుర్తు. జనం కారు గుర్తు మీద ఓట్లు గుద్దిగుద్ది సంపుతరు నిన్ను ఏమనుకుంటున్నవో. కారు గుర్తు ఉండే ఎన్నికలు పెట్టాలంటే కాంగ్రెస్ పార్టీకి భయం పట్టుకుంది. ఎన్నికలంటేనే రేవంత్‌రెడ్డి గడగడ వణుకుతున్నడు' అని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు.

# రాబోయే స్థానిక ఎన్నికల్లోనూ సత్తా చాటుతాం

**కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే జీవోలు పారదర్శకం**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజనరీ నేత**

**టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్**



**నిజామాబాద్, డిసెంబర్ 24:** రాష్ట్రంలో అత్యధిక కాంగ్రెస్ సర్పంచులు నిజామాబాద్ జిల్లాలోనే గెలుపొందారని.. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సత్తా చాటుతామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే జీవోలు పారదర్శకంగా ఉంటాయన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క జీవోను కూడా బహిర్గతం చేయలేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక విజన్ ఉన్న నాయకుడని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. గ్లోబల్ సమ్మిట్‌లో రూ. 1.70 లక్షల కోట్లు విలువైన పెట్టుబడులకు ఒప్పందం కుదరడం ఇందుకు ఉదాహరణ అని అన్నారు. ప్రజా ప్రభుత్వం పాలనలో పదేళ్ల విధ్వంసం నుంచి వికాసం దిశగా ముందుకు వెళ్తున్నామని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై అనవసరంగా విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కేసీఆర్ నోరు జారి మాట్లాడితే తమ ప్రతాపం చూపిస్తామని మందలించారు. ఆయనలా దిగజారి తాము మాట్లాడమని చెప్పుకొచ్చారు. ప్రజలే కేసీఆర్ అండ్ కోకు బుద్ధి చెబుతారని వార్నింగ్ ఇచ్చారు. ప్రజలకు మంచి చేస్తున్న తమ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు విషం కక్కుతున్నారని ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వంలో ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఒక్క రూపాయి కూడా తాము దుర్వినియోగం చేయట్లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని వ్యాఖ్యానించారు. రైతులకు అవసరమైన విద్యుత్తు అందించేందుకు సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. రైతులు సాగు చేసిన పంటలకు అవసరమైన నీరు అందించాలంటే విద్యుత్తు ఎంతో అవసరమని వివరించారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ప్రజలు ఆశీర్వదించారని పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక ఫామ్‌హౌస్‌లో కూర్చున్న కేసీఆర్ బయటకు వచ్చి విమర్శిస్తున్నారని ఫైర్ అయ్యారు. అసెంబ్లీకి రాని ప్రతిపక్ష నేత నేడు మాయమాటలు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చే దమ్ముందా అని సవాల్ విసిరారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా తాము సత్తా చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. అన్నదాతల సంక్షేమం కోసం రైతు రుణమాఫీ, రైతు భరోసా, బీమా పథకం అమలు చేస్తున్నామని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు.

# పంచాయతీలకు వెంటనే నిధులు ఇవ్వాలి

**లేకుంటే రాష్ట్ర ప్రభుత్వ మెడలు వంచుతాం**

**కేంద్ర మంత్రి బండి సంజయ్**



**కరీంనగర్,డిసెంబర్24:** గ్రామ పంచాయతీలకు నెలరోజుల్లోగా నిధులు విడుదల చేయాలని.. లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచుతామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హెచ్చరించారు. రెండేళ్లుగా రాష్ట్రంలోని పంచాయతీలకు నిధులు ఇవ్వలేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. బుధవారం కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. పంచాయితీలకు ఇచ్చిన నిధులన్నీ కేంద్రానివే అని స్పష్టం చేశారు. పంచాయతీలకు ఇచ్చిన నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్ రాకముందే.. నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన సూచించారు. ఇటీవల తెలంగాణలో మూడు విడతలుగా గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక గ్రామ పంచాయతీలను గెలుచుకుంది. గ్రామ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు.. మంగళవారం బాధ్యతలు చేపట్టారు. అయితే ఈ పంచాయతీలకు వెంటనే నిధులు విడుదల చేయాలంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్.. రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదీకాక.. రాష్ట్రవ్యాప్తంగా ఎంపీపీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించేందుకు సర్కార్ కసరత్తు చేస్తుంది. వీటిని సంక్రాంతి పండగ వెళ్లిన తర్వాత చేపట్టాలని భావిస్తుంది. ఒకవేళ ఈ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడితే.. ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. ఇది నిధుల విడుదలకు అడ్డంకిగా మారుతోంది. ఈ నేపథ్యంలో సాధ్యమైనంత త్వరగా పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# ఇన్సూరెన్స్ డబ్బుల కోసం భర్త హత్య

**వీరన్న హత్య కేసులో అసలుగుట్టు రట్టు**




**మహబూబాబాద్,డిసెంబర్24:** జిల్లాలో కేసముద్రం మండలం బోడమంచ్యా తండాలో వీరన్న అనే వ్యక్తి దారుణ హత్యలో అసలు దోషి భార్యే అని తేలింది. ఆమె హత్య చేసినట్లు గుర్తించారు. వీరన్న హత్యకు గురవడం తీవ్ర కలకలం సృష్టించింది. ఈ హత్యలో అసలు నిజాలు వెలుగులోకి వచ్చాయి. ప్రియుడితో కలిసి భార్య విజయే భర్తను హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. భర్తను హత్య చేసి ఆపై ప్రమాదంగా చిత్రీకరించేందుకు యత్నించారు. అయితే మృతుడి పేరుపై ముందే రూ. 10 లక్షలు ఇన్సూరెన్స్ చేయించారు భార్య విజయ, ఆమె ప్రియుడు ఆర్ఎంపి డాక్టర్ భరత్. ఈ కారణంగానే భర్తను దారుణంగా హత్య చేసినట్లు విచారణలో పోలీసులు తేల్చారు. మరోవైపు వీరన్న హత్యతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మృతుడి బంధువులు గ్రామంలో ఆందోళనకు దిగారు. వీరన్న హత్యకు కారకుడైన ఆర్ఎంపీ వైద్యుడు భరత్‌కు చెందిన రేకుల షెడ్డును ధ్వంసం చేశారు. అంతేకాకుండా ఓ బైక్‌ను కూడా మృతుడి బంధువులు దహనం చేశారు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు గ్రామంలోకి చేరుకుని వారికి నచ్చజెప్పేందుకు ప్రయత్నిస్తున్న పరిస్థితి. తమకు న్యాయం కావాలంటూ వీరన్న బంధువులు డిమాండ్ చేస్తున్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో చిరుత సంచారం

**అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక**

**రాజన్న సిరిసిల్ల,డిసెంబర్24:** తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో చిరుతల సంచారం తీవ్ర కలకలం రేపుతోంది. ప్రధానంగా కామారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల్లోని కొన్ని గ్రామాల్లో తరచుగా చిరుత సంచరిస్తుండంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. చిరుత సంచిరిస్తున్న గ్రామాల్లో వ్యవసాయ క్షేత్రాల్లోకి వెళ్లాలన్నా, రాత్రుళ్లు ఇళ్లలో నుంచి బయటకు వెళ్లాలంటేనే స్థానిక ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. చిరుత ఎప్పుడు, ఎక్కడి నుంచి వస్తుందో తెలియక ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకున్న బిక్కుబిక్కుమంటూ ప్రజలు గడుపుతున్నారు. తాజాగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో చిరుత సంచారంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. జిల్లాలోని రుద్రంగి మండల కేంద్రంలోని శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయ పరిసర ప్రాంతాల్లో చిరుత సంచరిస్తున్నట్లు గ్రామస్తులు గుర్తించారు. రాత్రి ఓ బండపై ఉన్న చిరుతను అటువైపు వెళ్తున్న కొందరు సెల్‌ఫోన్‌లో చిత్రీకరించారు. గ్రామంలో చిరుత కనబడినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. రుద్రంగి, మర్రిమడ్ల, మనాల ప్రాంతంలో చిరుతలు ఉన్నట్లు ఫారెస్ట్ అధికారులు ధృవీకరించారు.



# మేడారం మహాజాతరకు ముమ్మరంగా ఏర్పాట్లు

**గద్దెలపై కొలువుదీరిన పగిడిద్దరాజు, గోవిందరాజులు**

**సంప్రదాయ గిరిజన పద్ధతిలో పూజల నిర్వహణ**

**కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క, అధికారులు**

**ములుగు,డిసెంబర్24:** మేడారం మహాజాతర కోసం ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో గద్దెలపై పగిడిద్దరాజు, గోవిందరాజులు కొలువుదీరారు. ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం గోవిందరాజును బుధవారం ఉదయం 6 గంటలకు, పగిడిద్దరాజును 9.45 గంటలకు పూజారులు ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, జాతర కార్యనిర్వహణాధికారి వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులను గద్దెల ప్రాంగణంలోకి రానివ్వకుండా భద్రత ఏర్పాట్లు చేపట్టారు. సమ్మక్క సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు పూజారులు కుటుంబాలతోపాటు హాజరై పూజా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. మేడారం జాతర వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జరుగనుంది. దీనికి తెలంగాణతోపాటు చుట్టుపక్కల ఉండే రాష్ట్రాలనుంచి కోటి మందికిపైగా భక్తులు తరలి వస్తారని అంచనా. ఈ సారిగా నూతనంగా నిర్మించిన గద్దెలపై సమ్మక్క, సారలమ్మతోపాటు పగిడిద్ద రాజు, గోవిందరాజులను కొలువుదీర్చుతున్నారు. జాతర ప్రాంగణాన్ని చారిత్రక కట్టడాల మాదిరిగా పటిష్ఠంగా ఉండేలా రాతితో పునర్నిర్మిస్తున్నారు. 46 పిల్లర్లతో 271 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ ప్రాకారం ఉండనుంది. దాని మధ్య 40 అడుగుల వెడల్పుతో మూడు, 30 అడుగుల వెడల్పుతో ఐదు స్వాగత తోరణాలు ఏర్పాటు చేస్తున్నారు. గద్దెల ప్రాంగణానికి ఎదుట 50 అడుగుల వెడల్పు ప్రధాన స్వాగత తోరణం ఉంటుంది. పగిడిద్దరాజు, గోవిందరాజు గద్దెలను సమ్మక్క-సారలమ్మ గద్దెలు ఉండే వరుసలోకి మార్చారు. ఈ ఏర్పాటు ద్వారా భక్తులంతా ఒక వరుసలో దర్శనానికి వెళ్లేందుకు వీలు కలుగనుంది. వృత్తాకారంలో ఉండే గద్దెల చుట్టూ 8 స్తంభాలు ఉంటాయి. వాటి మధ్యలో వెదురు బొంగులతో డెకరేషన్ చేస్తారు.

# గుజరాత్ నుంచి తీసుకు వచ్చి పిల్లల విక్రయం

**20మంది ముఠా సభ్యులను పట్టుకున్నాం**

**మాదాపూర్ డీసీపీ రితు రాజ్ వెల్లడి**


**హైదరాబాద్,డిసెంబర్24:** చిన్నారుల అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముఠాను మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు అరెస్టు చేశారు. వివరాలను మాదాపూర్ డీసీపీ రితు రాజ్ మీడియా సమావేశంలో వెల్లడించారు. గుజరాత్ నుంచి చిన్నారులను తీసుకొచ్చి హైదరాబాద్, మంచిర్యాలలో విక్రయించారు. దాదాపు 20 మంది ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్నాం. ముఠాలో సృష్టి ఫెర్టిలిటీ కేసుకు సంబంధించిన నిందితులు ఉన్నట్టు గుర్తించాం. సృష్టి కేసులో బెయిల్‌పై వచ్చి చిన్నారులను విక్రయిస్తున్నారు. ఒక్కో చిన్నారిని రూ. 4లక్షల నుంచి రూ. 5 లక్షలకు విక్రయిస్తున్నట్టు దర్యాప్తులో తేలిందని డీసీపీ తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పిల్లలను తెచ్చి అమ్ముతున్న ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. హైదరాబాద్‌లో దాదాపు 15 మంది పిల్లలను అమ్మిన ముఠాను సైబరాబాద్ ఎస్వోటీ పోలీసులు పట్టుకున్నారు. పక్కా ప్రణాళికతో శిశువులను విక్రయిస్తున్న 12 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరంతా నగరంలోని ఎనిమిది ఆస్పత్రులకు ఏజెంట్లుగా పనిచేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ ముఠా నుంచి ఇద్దరు బాలలను ఎస్వోటీ పోలీసులు కాపాడారు. అంతే కాకుండా ఒక్కొక్క శిశువు అమ్మకం వెనకాల 15 లక్షల రూపాయల లావాదేవీలు జరిగినట్లు పోలీసుల విచారణలో బయటపడింది.

# ఏఐ సాయంతో హైటెక్ కాపీయంగ్

**ఎట్టకేలకు పట్టుబడ్డ ఇద్దరు యువకులు**

**ఆలస్యంగా వెలుగుచూసిన ఘటన**

**హైదరాబాద్,డిసెంబర్24:** ఎఐ సాయంతో నకలు కొట్టబోయి దొరికిన ఓ యువకుడి వ్యవహారం ఆలస్యంగా వెలుగుచూసింది. గతంలో నేరుగా చిట్టీలతో కాపీ కొట్టేవారు. ఇప్పుడు ఎఐ వచ్చింది. ఈ ఎఐ టెక్నాలజీని వాడి పరీక్షల్లో కాపీ కొట్టేద్దామనుకున్న ఇద్దరు యువకులను అధికారులు గుర్తించారు. ఈ ఘటన గత ఆదివారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో జరిగింది. గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నాన్-టీచింగ్ విభాగంలో జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ ఉద్యోగ నియామకాల కోసం ఇటీవల నోటిఫికేషన్ విడుదలయ్యింది. ఈ మేరకు ఈ నెల 21వ తేదీన ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు యూనివర్సిటీ క్యాంపస్‌లో రాత పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు హర్యానాకి చెందిన అనిల్ (30) హాజరయ్యాడు. పరీక్ష రాస్తున్న సమయంలో అతని చెవిలో ఉన్న బ్లూటూత్ డివైస్ నుంచి పదేపదే బీప్ సౌండ్ రావడంతో ఇన్విజిలేటర్ కు అనుమానం వచ్చి వెంటనే ఆ యువకుడిని తనిఖీ చేశారు. ఆ సోదాలో అనిల్ షర్ట్‌కు అమర్చిన స్కానర్ డివైస్ బయటపడింది. అనిల్ క్వశ్చన్ పేపర్‌ను ఆ స్కానర్ ద్వారా స్కాన్ చేసి, బాత్‌రూంకు వెళ్లి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో సమాధానాలు తెలుసుకుని, చెవిలో ఉన్న బ్లూటూత్ ద్వారా వాటిని వింటూ జవాబులు రాస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ ఘటనతో అప్రమత్తమైన యూనివర్సిటీ అధికారులు పరీక్ష హాలులోని ఇతర అభ్యర్థులను కూడా నిశితంగా పరిశీలించారు. సోదాలు చేశారు. ఈ క్రమంలోనే హర్యానాకు చెందిన మరో యువకుడు సతీష్ కూడా ఇదే తరహాలో హైటెక్ పద్ధతిలో కాపీ చేస్తున్నట్లు గుర్తించారు. దీంతో ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్న వర్సిటీ అధికారులు, వారిని గచ్చిబౌలి పోలీసులకు అప్పగించారు. హెచ్‌సీయూ రిజిస్ట్రార్ దేవేష్ నిగమ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులను అరెస్టు చేసిన పోలీసులు? అనంతరం రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటనతో ఉద్యోగ పరీక్షల్లో హైటెక్ కాపీయింగ్ ముప్పు మరోసారి వెలుగుచూసింది. ఆధునిక సాంకేతికతను అక్రమ మార్గాల్లో వినియోగిస్తూ పరీక్షల విశ్వసనీయతను దెబ్బతీస్తున్న ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని విద్యా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.



సంపాదకీయం

# ఆరావళి కోసం ఉద్యమించాలి

ఇప్పటికే ప్రకృతి విధ్వంసం యధేచ్ఛగా సాగుతోంది. దేశంలో ప్రకృతిని రక్షించాలన్న బాధ్యత ప్రభుత్వాలకు లేకుండా పోయింది. యధారాజా తథా ప్రజా అన్నట్లుగా ప్రజలు కూడా ఈ విధ్వంసంలో పాలుపంచుకుంటున్నారు. గ్రామాల్లో చెరువులు, కుంటలు, చిన్నచిన్న గుట్టలు మాయం అవుతున్నాయి. ఇసుకను తోడేస్తున్నారు. అడవులను ధ్వంసం చేస్తున్నారు. దీని ప్రభావంతో వాతావరణ మార్పులు తీవ్రంగా చోటుచేసుకుంటున్నాయి. దీనికతోడు విపరీతమైన ప్లాస్టిక్ ఎక్కడ పడితే అక్కడ గుట్టలుగా పేరుకుపోతోంది.చెరువులు, నదులు, సముద్రాలు కలుషితం అవుతున్నా ప్రభుత్వాల్లో చీమకుట్టినట్లుగా కూడా లేదు. దీంతో పర్యావరణంతో పాటు ప్రజల ఆరోగ్యం దెబ్బతింటున్నా కఠిన చర్యలు తీసుకోవడం లేదు. దీనికితోడు ప్రకృతి విధ్వంసం ఆపాల్సిన ప్రభుత్వాలు చోద్యం చూడడమే గాకుండా ప్రృకృతిని విధ్వంసం చేస్తున్నాయి. ఆంధ్రాలో సముద్రతీరంలో ఉన్న మడ అడువులను ధ్వసం చేశార. అలాగే రుషికొండను ధ్వంసం చేసి జగన్ విలాసవంతమైన భవనాలు కట్టుకున్నాడు. కొల్లేరు సరస్సు పూర్తిగా ధ్వంసం అయ్యింది. హైదరాబాద్ లో హుస్సేన్ సాగర్ కాలుష్య కాసారంగా మారింది. ఇవన్నీ కొన్ని మాత్రమే. ఎందరో ఆందోళనలు చేసినా, చిప్కో లాంటి ఉద్యమాలు వచ్చినా కదలిక రాకపోవడం దారుణం కాక మరోటి కాదు. కేరళ విలయం చూసిన తరవాత కూడా ప్రభుత్వాలు కళ్లు తెరవడం లేదు. ఉత్తరాఖండ్ విలయం చూసినా కొండలను విధ్వంసం చేయడం ఆపడం లేదు. తాజాగా ప్రకృతి నిర్మించిన రక్షణ కవచం ఆరావళి పర్వత శ్రేణులను కూడా విధ్వంసం చేసే కార్యక్రమం మొదలు కావడం ఈ దేశం చేసుకున్న దౌర్భాగ్యం తప్ప మరోటి కాదు. అటవీ, జల, ఖనిజ ఇతర సహజ వనరులను అందిస్తూ.. నాలుగు రాష్ట్రాల సామాజిక, ఆర్థిక ప్రగతికి దోహద పడుతున్న ఆరావళిలోని 90 శాతం ప్రాంతాలకు మైనింగ్, రియల్ ఎస్టేట్ ముప్పు పొంచి వుంది. దేశ రాజధాని ఢిల్లీతోపాటు హర్యానా, రాజస్థాన్, గుజరాత్ వరకూ దాదాపు 700 కిలోమీటర్ల మేర విస్తరించివున్న ఈ పర్వత శ్రేణి థార్ ఎడారి నుంచి వచ్చే ఇసుక, ధూళిని అడ్డుకోవడంలో కీలకమైనవని ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా నివేదిక స్పష్టం చేస్తోంది. యూరోపియన్ దేశాల్లో ప్రకృతిని రక్షించేందుకు పాటుపడుతుంటే, మనం మాత్రం విధ్వంస రచన చేస్తున్నాం. మైనింగ్, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు దోచిపెట్టేందుకు కేంద్రం రంగం సిద్ధం చేస్తున్నట్లుగా వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి.. వందల కోట్ల సంవత్సరాల క్రితం ఆవిర్భవించిన ప్రపంచంలోనే అతి పురాతన మడత పర్వత శ్రేణుల్లో ఒకటైన ఆరావళిని విధ్వంసం చేసుకోవ డమంటే మనదేశాన్ని మనం నాశనం చేసుకోవడమే. కూర్చున్న కొమ్మను నరుక్కోవడమే అవుతుంది. ఇక్కడ ఖనిజాల కోసం పర్వత శ్రేణులను ధ్వంసం చేసే యత్నాలు అడ్డుకోవాల్సిందే. ఇక్కడ తవ్వకాలకు ఆమోదం తెలపడం అంటే పర్యావరణానికి, జీవ కారుణ్యానికే కాదు.. మానవ మనుగడకే ప్రమాదకరంగా భావించాలి. సామాజిక మాధ్యమ వేదికల్లో ఉత్తరాదిన ప్రారంభమైన 'సేవ్ ఆరావళి క్యాంపెయిన్' రోజురోజు కూ దేశవ్యాప్తంగా విస్తరిస్తోంది. ఉత్తర భారతానికి పచ్చని పరుపులా ఉన్న ఆరావళిని కాపాడాలన్న హ్యాష్ ట్యాగ్‌లతో విద్యావంతులు, మేధావులు, పర్యావరణ వేత్తలు, నిపుణులు ముక్తకంఠంతో నినదిస్తున్నారు. అక్రమ మైనింగ్‌ను ఎలా చట్టబద్ధం చేస్తారని కేంద్రాన్ని నిలదీస్తున్నారు. పీపుల్ ఫర్ ఆరావళీస్' సంస్థ ఇచ్చిన నివేదిక ప్రకారం అనూహ్యంగా పెరిగిన పట్టణీకరణ, ఖనిజాన్వేషణలతో అడవుల్లో ముమ్మరంగా సాగుతున్న తవ్వకాలు, నివాస ప్రాంతాల విస్తరణ వల్ల హర్యానా, రాజస్థాన్‌లోని ఛార్ఖీ దాద్రి, భివాని జిల్లాల్లో పర్వతాలు ధ్వంసమై జీవవైవిధ్యం నాశనమైంది. ఒక్క రాజస్థాన్‌లోనే దాదాపు 25శాతం కొండలు హరించుకు పోయాయని 2018లోనే సుప్రీంకోర్టు నియమించిన కేంద్ర సాధికార సంఘం తేల్చిచెప్పింది. 25 వేలకుపైగా ఎకరాల్లో కొండలు కనుమరుగయ్యాయి. 2011-17 మధ్యలో ఆరావళి శ్రేణుల నుంచి 9.80 లక్షల టన్నుల ఖనిజ వనరులను అక్రమంగా తరలించారనేది కాగ్ నివేదిక తెలిపింది. మైనింగ్, రియల్ ఎస్టేట్ అక్రమాలపై నాలుగు వేలకుపైగా కేసులు న్యాయస్థానాల్లో మూలుగున్నాయి. హర్యానాలోని ఫరీదాబాద్ పరిసర ప్రాంతాల్లో ఖనిజ తవ్వకాలను 2002లోనూ, నాలుగు రాష్టాల్లో్ర తవ్వకాలను 2009లోనూ నిషేధిస్తూ సుప్రీంకోర్టు తీర్పులిచ్చినా అమలు చేసే బాధ్యతల నుంచి ప్రభుత్వాలు తప్పుకున్నాయి. పర్వతాల స్వరూపం మార్చకూడదన్న సుప్రీంకోర్టు తాజా ఆదేశాలు చుట్టూ మైనింగ్ జరుగుతుంటే ఎలా అమలవు తాయన్న ఆలోచన చేయడం లేదు. ఢిల్లీ నుంచి థార్ వరకూ ఎడారిగా మారుతుందని, భూగర్భ జలాలు అడుగంటతాయని, వాయు కాలుష్యంతో ఢిల్లీసహా ఆయా రాష్ట్రాల నుంచి వలస పోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందంటున్న పర్యావరణవేత్తల హెచ్చరికలు పాలకుల చెవికెక్కడం లేదు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5న 'ఆరావళి గ్రీన్‌వాల్ ప్రాజెక్టు'ను ప్రారంభించిన ప్రధాని ఢిల్లీ నుంచి గుజరాత్ వరకూ అడవులు పెంచడమే లక్ష్యమన్నారు. వేలాది ఏళ్ళుగా పర్యావరణానికి పెట్టని కోటగా ఉన్న ఆరావళిని కాపాడుకోవడం, భవిష్యత్ తరాలకు భద్రంగా అప్పగించడం, 'సేవ్ ఆరావళి'కి మద్దతు పలకడం మనందరి బాధ్యత. మన రాష్ట్రంలోనూ లేటరైట్, బాక్సైట్ తదితర విలువైన ఖనిజాలను తవ్వి కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు అత్యుత్సాహం చూపే పర్యావరణ వినాశక చర్యలకు అడ్డుకట్ట పడాలి. పర్యావరణ విధ్వంసం చేసే ఎలాంటి చర్యలనైనా ప్రజలు ప్రతిఘటించాలి. మనకెందుకులే అనుకుంటే రేపటి మనతరం అంతం కావడం ఖాయం.

# మరో మైలురాయిని అందుకున్న ఇస్రో

- బాహుబలి రాకెట్ ప్రయోగం విజయవంతం
- అమెరికా పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టామన్న ఇస్రో చైర్మన్



**తిరుపతి,డిసెంబర్ 24:** భారత అంతరిక్ష పరిశోధాన సంస్థ ఇస్రో మరో మైలురాయిని చేరింది. శ్రీహరి కోటలో బాహుబలి రాకెట్ ప్రయోగం విజయవంతం అయ్యింది. అమెరికాకు చెందిన భారీ కమ్యూనికేషన్ శాటిలైట్ బ్లూ బర్డ్ బ్లాక్-2ను ఈ రాకెట్ విజయవంతంగా నింగిలోకి తీసుకెళ్లింది. తొలిసారిగా ఇంతటి భారీ ఉపగ్రహాన్ని ఇస్రో నింగిలోకి పంపింది. కేవలం 15 నిమిషాల్లోనే బ్లూబర్డ్ ప్రయోగం విజయవంతమైంది. అమెరికాకు చెందిన ఏఎస్‌టీ స్పేస్ మొబైల్ సంస్థతో కలిసి ఇస్రో ఈ ప్రయోగం నిర్వహించింది. ప్రపంచంలో ఎక్కడి నుంచైనా 4.జి, 5జి సేవలను బ్లూ బార్డ్ బ్లాక్-2 అందించనుంది. ఎల్‌వీఎం 3 రాకెట్ సిరీస్‌లో ఇది 9వ ప్రయోగం. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ నారాయణన్ మాట్లాడుతూ.. బాహుబలి ప్రయోగం విజయవంతమైందన్నారు. ఎల్‌వీఎంప్రయోగాల్లో సంపూర్ణ విజయాలు సాధిస్తున్నామని తెలిపారు. అతి తక్కువ సమయంలో రాకెట్ రూపొందించి విజయవంతం చేశామన్నారు. అమెరికన్ కస్టమర్ కోసం ప్రయోగం చేపట్టామని చెప్పారు. ప్రపంచంలో అత్యుత్తమ ప్రయోగాల్లో ఇది ఒకటన్నారు. 34 దేశాలకు ఇస్రో సేవలందిస్తోందని అన్నారు. గగన్‌యాన్ కోసం ఈ ప్రయోగం మరింత ఆత్మవిశ్వాసం కలిగిస్తోందని తెలిపారు. ఇస్రోపై అమెరికా పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టామని ఇస్రో చైర్మన్ తెలిపారు. ఈ ప్రయోగం ఇస్రోకి చారిత్రాత్మకమైన విజయమన్నారు. వాణిజ్య ప్రయోగాలలో మరోసారి సత్తా చాటామని తెలిపారు. అత్యంత కీలకమైన ఈ ప్రయోగం 52 రోజుల్లోనే సిద్ధం చేసి ప్రయోగం చేపట్టామని చెప్పారు. మన శాస్త్రవేత్తల సమిష్టి విజయం.. ఎల్‌వీఎం 3 - ఎం 6 రాకెట్ ప్రయోగం అని చెప్పుకొచ్చారు. ఈ ప్రయోగ విజయం తమకు అత్యంత ధైర్యాన్ని కల్పించిందన్నారు. ఎల్‌వీఎం ప్రయోగాలలో ఈ ప్రయోగం మూడవ వాణిజ్య ప్రయోగమని వెల్లడించారు. ఎల్‌వీఎం రాకెట్లనే చంద్రయాన్ 4, 5కు ఉపయోగిస్తున్నామన్నారు. భవిష్యత్తులో మానవ రహిత ప్రయోగాలని చేపట్టబోతున్నామని ప్రకటించారు. వాణిజ్య ప్రయోగ ఒప్పందాలు పూర్తయిన వెంటనే వరస వాణిజ్య ప్రయోగాలని చేపడుతున్నామన్నారు. భవిష్యత్తులో నావిగేషన్ ప్రయోగాలు, అంతరిక్షంలో స్పేస్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తున్నామని ఇస్రో చైర్మన్ నారాయణన్ పేర్కొన్నారు.

# ఇస్రో ప్రయోగంతో బలమైన పునాదులు

**అంతరిక్షంలో ప్రపంచ సహకారంతో ముందుడుగు**

**ఇస్రోకు ప్రధాని మోడీ అభినందనలు**



**న్యూఢిల్లీ/అమరావతి, డిసెంబర్ 24:** శ్రీహరికోటలోని సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ నుంచి బుధవారం ప్రయోగించిన బాహుబి రాకెట్ ఎల్‌వీఎం3- ఎం6 ప్రయోగం విజయవంతమైంది. అమెరికాకు చెందిన అధునాతన కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూ బర్డ్ బ్లాక్ 2 ను ఇస్రో విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశ పెట్టింది. ఈ ప్రయోగం విజయవంతం కావడంపై దేశంలోని పలువురు ప్రముఖులు స్పందించారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రాబబు నాయుడు, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తమ ఎక్స్ ఖాతాల వేదికగా వేర్వేరుగా స్పందించారు. ప్రధాని మోదీ స్పందిస్తూ.. భారతదేశ యువత శక్తితో.. మన అంతరిక్ష రంగం మరింత అభివృద్ధి చెందుతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇది ప్రభావ వంతంగా మారుతోందని ఆయన ఆకాంక్షించారు. ఎల్‌వీఎమ్ 3 నమ్మకమైన హెవీ లిఫ్ట్ పనితీరును కనబరుస్తుందన్నారు. గగన్‌యాన్ వంటి భవిష్యత్ మిషన్ల కోసం బలమైన పునాదులు వేస్తున్నామని తెలిపారు. అలాగే వాణిజ్య ప్రయోగ సేవలను సైతం విస్తరిస్తున్నామని పేర్కొన్నారు. ప్రపంచ భాగస్వామ్యంతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. ఇది భవిష్యత్తు తరాల సామర్థ్యంతోపాటు స్వావలంబను మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. శ్రీహరికోట నుంచి ఎల్‌వీ-ఎమ్3- ఎమ్6ను బుధవారం ఇస్రో విజయవంతంగా ప్రయోగించింది. ఈ సందర్భంగా ఇస్రో బృందానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. యూఎస్ కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూబర్డ్ బ్లాక్ 2 మోసుకెళ్లి.. అందుకు నిర్దేశిరచిన కక్ష్యలో ఈ ఉపగ్రహం ఉంచిందన్నారు. భారత్ నేలపై నుంచి ఇప్పటి వరకు అత్యంత బరువైన ఉపగ్రహాన్ని ప్రయోగించ లేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తాజాగా ఈ ఉపగ్రహాన్ని ప్రయోగించడం ద్వారా మన దేశ వాణిజ్య అంతరిక్ష సామర్థ్యం, ప్రపంచ ప్రయోగ భాగస్వామిగా దాని స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. ఈ అద్భుతమైన మిషన్ విజయానికి దోహదపడిన శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు ఇలా ప్రతి ఒక్కరికీ సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. బాహుబలి రాకెట్ అని పిలువబడే ఎల్‌వీఎమ్3 - ఎమ్ రాకెట్‌ను శ్రీహరికోట నుంచి ఈ రోజు విజయవంతంగా ప్రయోగించినందుకు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)లోని శాస్త్రవేత్తలు, సిబ్బందికి రాష్ట్ర ఐటీ విద్య శాఖ మంత్రి లోకేశ్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. భారతదేశ వాణిజ్య ప్రయోగ సామర్థ్యాలను ప్రపంచం ఎదుట ప్రదర్శించడానికి ఇది ఒక ముఖ్యమైన అడుగుగా ఆయన అభివర్ణించారు. రానున్న రోజుల్లో ఇస్రో మరిన్ని విజయాలు సాధించుకోవాలని కోరుకుంటున్నట్లు మంత్రి లోకేశ్ ఆకాంక్షించారు.

# హెచ్-1 వీసా ఫీజుపై కోర్టులో సవాల్

**దావాను తిరస్కరించిన ఫెడరల్ జడ్జ్**

**వాషింగ్టన్,డిసెంబర్24:** హెచ్-1బి వీసాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన లక్ష డాలర్ల భారీ ఫీజును సవాలు చేస్తూ యుఎస్ చాంబర్ ఆఫ్ కామర్స్ వేసిన దావాను ఫెడరల్ జడ్జి మంగళవారం తిరస్కరించారు. ఇది వలసల నియంత్రణపై అధ్యక్షుని విస్తృత అధికారాల పరిధి కిందకు వస్తుందని అన్నారు. ఈ రుసుము సమాఖ్య వలస చట్టానికి విరుద్ధంగా ఉందని, దీంతో పలు కంపెనీలు, ఆస్పత్రులు, ఇతర యజమానులు ఉద్యోగాలను, ప్రజలకు అందించే సేవలను తగ్గించుకోవాల్సి వస్తుందన్న యుఎస్ చాంబర్ ఆఫ్ కామర్స్ వాదనలను వాషింగ్టన్ డిసిలోని యుఎస్ డిస్టిక్ట్ర జడ్జి బెరిల్ హోవెల్ తోసిపుచ్చారు. విధాన నిర్ణయం చట్టబద్ధతను అంచనా వేయడం మాత్రమే కోర్టు పరిధిలో ఉందని, దాని అర్హతను నిర్ణయించడం కాదని జడ్జిహోవెల్ పేర్కొన్నారు. విధాన నిర్ణయం నిర్దేశించిన ప్రకటనలో వ్యక్తీకరించబడిన చర్యలు చట్టం పరిమితులకు లోబడి ఉన్నంతవరకు వాటిని సమర్థించాల అని అన్నారు. హెచ్-1బి వీసాలతో అమెరికా కార్మికులును స్థానభ్రంశం చేస్తుందనే తన వాదనకు ట్రంప్ తగిన మద్దతు ఇచ్చారని జస్టిస్ హోవెల్ పేర్కొన్నారు. హెచ్-1బి వీసాల కోసం వేలాది మంది అమెరికన్లను తొలగించిన కంపెనీలను కూడా ఉదహరించారని అన్నారు. స్టిస్ హోవెల్‌ను అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా నియమించారు. చిన్న మరియు మధ్యతరహా వ్యాపారాలు ఈ రుసుమును భరించలేవని చాంబర్ ఆఫ్ ఎగ్జిక్యూటివ్ ఉపాధ్యక్షుడు, చీఫ్ కౌన్సిల్ డారిల్ జోసెఫర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కోర్టు నిర్ణయంతో తాము నిరాశ చెందామని అన్నారు.

# నార్త్‌కరోలినాలో కూలిన జెట్

**ఏడుగురు దుర్మరణం**

**న్యూయార్క్,డిసెంబర్24:** అమెరికాలోని నార్త్ కరోలినా రాష్ట్రంలో ఒక వ్యాపార జెట్ కూలిపోయి, విమానంలో ఉన్న ఏడుగురు మరణించారు. నాస్కర్ బృందాలు మరియు ఫార్చ్యూన్ 500 కంపెనీలు ఉపయోగించే నార్త్ కరోలినాలోని ప్రాంతీయ విమానాశ్రయంలో ఈ ప్రమాదం జరిగింది. రిటైర్డ్ నాస్కర్ డ్రైవర్ గ్రెగ్ బిఫిల్, అతని కుటుంబంతో సహా విమానంలో ఏడుగురు వ్యక్తులు ఉన్నారని అధికారులు తెలిపారు.

# శిలాజ ఇంధనాల వాడకం కూడా కాలుష్యానికి కారణం

**నేను మూడ్రోజుల్లోనే ఇన్‌ఫెక్షన్ బారిన పడ్డా - కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి**



**న్యూఢిల్లీ,డిసెంబర్24:** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రతపై కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరిఆందోళన వ్యక్తం చేశారు. ఇందుకు తన శాఖ కూడా ఒక కారణమనే విషయాన్ని అంగీకరిస్తున్నానని అన్నారు. బుధవారంనాడు ఢిల్లీలో మాజీ కేంద్ర సమాచార కమిషనర్ ఉదయ్ మాహూర్‌కర్ రాసిన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, భారతదేశం ఏటా రూ.22 లక్షల కోట్ల విలువైన శిలాజ ఇంధానాలను దిగుమతి చేసుకుంటోందని, ఇది కాలుష్యానికి ఒక కీలక కారణమవు తోందని అన్నారు. 'నేను ఇక్కడ రెండ్రోజులుగా ఉంటున్నాను. దీంతో ఇన్‌పెక్షన్ బారినపడ్డాను. ఢిల్లీ తీవ్ర కాలుష్యం గుప్పిట్లో ఉంది. నేను రవాణా శాఖ మంత్రిగా ఉన్నాను. రవాణా వల్లే 40 శాతం కాలుష్యం వస్తోంది. పెద్దఎత్తున శిలాజ ఇంధనం వాడకమే ఇందుకు కారణమవుతోంది. మనం ప్రత్యామ్నాయ పరిష్కారాలను అభివృద్ధి చేస్తున్నప్పటికీ వాటిని అందిపుచ్చుకునేందుకు ప్రజలు వెనకాడుతున్నారు' అని గడ్కరి అన్నారు. బయో ఇంధనాల వాడకం ద్వారా స్వయం సమృద్ధి భారత్ దిశగా మనం ముందుకు వెళ్లలేమా అని గడ్కరి ప్రశ్నించారు. తాను 100 శాతం ఇథనాల్‌తో కారును వాడుతున్నానని, ఇది 60 శాతం ఎలక్ట్రిసిటీని జనరేట్ చేస్తోందని, పొల్యూషన్ అనేదే లేదని చెప్పారు. గతంలోనూ నితిన్ గడ్కరి ఢిల్లీలో గాలి నాణ్యత రోజురోజుకూ పడిపోతుండటంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ ఎప్పుడు వచ్చినా రెండు మూడు రోజులే ఉంటానని, ఎప్పుడెప్పుడు వెళ్లిపోదామా అని అనుకుంటానని చెప్పారు. నేను ఇక్కడ మూడు రోజులుగా ఉంటున్నాను. ఈ కాలుష్యం వల్ల నాకు అలర్జీ వచ్చింది. నేను రవాణా శాఖ మంత్రిగా ఉన్నాను. రవాణా వల్లే 40 శాతం కాలుష్యం వస్తోంది. శిలాజ ఇంధనాల వాడకాన్ని గణనీయంగా తగ్గించాల్సిన అవసరం ఉంది. శిలాజ ఇంధనాలు పరిమితంగా ఉన్నాయి. కానీ కాలుష్యం మాత్రం పెరిగిపోతోంది. మనం వాటి వాడకాన్ని తగ్గించలేమా..? కాలుష్యాన్ని తగ్గించే ఎలక్ట్రిక్ వాహనాలు, హైడ్రోజన్ ఆధారిత వాహనాలకు ప్రోత్సాహం లభించాలని గడ్కరీ వ్యాఖ్యలు చేశారు. భారతదేశం శిలాజ ఇంధనాలపై ఏటా దాదాపు రూ.22 లక్షల కోట్లు ఖర్చు చేస్తోంది.కేంద్ర మంత్రి ఇథనాల్ వాడకాన్ని ప్రోత్సహిస్తోన్న సంగతి తెలిసిందే. ప్రముఖ కార్ల తయారీ సంస్థ టయోటా తయారుచేసిన తొలి ప్లెక్స్‌ఫ్యూయల్ కారును ఇప్పటికే నితిన్ గడ్కరీ ఆవిష్కరించారు. పెట్రోల్, ఇథనాల్‌ను కలిపి వినియోగించడాన్నే ప్లెక్స్‌ఫ్యూయల్ అని పిలుస్తారు. ఇది కాలుష్యాన్ని, శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గిస్తుందని మంత్రి పేర్కొన్నారు. దిల్లీ లో గాలి నాణ్యత రోజురోజుకూ పడిపోతోంది. మంగళవారం అతి తీవ్రస్థాయికి దిగజారింది. బుధవారం ఉదయం కాస్త మెరుగుపడింది. ఇదిలాఉంటే.. గతంలోనూ ఆయన దిల్లీ కాలుష్యం గురించి మాట్లాడారు. 'నేను రెండు లేదా మూడు రోజులు మాత్రమే దిల్లీలో ఉంటాను. ఇక్కడికి వచ్చినప్పుడు ఎప్పుడెప్పుడు వెళ్లిపోదామా అని ఆలోచిస్తుంటా. నేను ముందే రిటర్న్ టికెట్లను బుక్ చేసుకుంటా' అని వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.

# 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

మాట్లాడుతూ.. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే అత్యంత ప్రాధాన్యతాంశమని స్పష్టం చేశారు. నైపుణ్యం పోర్టల్ ద్వారా ఉద్యోగాల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలని సూచించారు. జీరో పావర్టీ మిషన్‌లో భాగంగా రాష్ట్రంలోని 30 లక్షల పేద కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా కలిగే ప్రయోజనాన్ని అంచనా వేయాలని, ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యమన్నారు. నీటి భద్రతను కీలక మిషన్‌గా పరిగణించి, నీటి వనరుల సమర్థ వినియోగంపై దృష్టి పెట్టాలని సీఎం చంద్రబాబు తెలిపారు. నీటి ఆడిట్ నిర్వహించాలని, వివాదాలకు తావులేకుండా చూడాలని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలు సస్యశ్యామలంగా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని పేర్కొన్నారు. రైతుల ఆత్మహత్యల నివారణకు పటిష్టమైన కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. 'మేడ్ ఇన్ ఆంధ్ర' బ్రాండ్‌ను ప్రపంచవ్యాప్తంగా ప్రోత్సహించాలని, అరకు కాఫీ తరహాలో రాష్ట్ర ఉత్పత్తులకు నాణ్యతతో కూడిన గుర్తింపు తీసుకురావాలని సీఎం సూచించారు. రవాణా వ్యయాన్ని తగ్గించేందుకు లాజిస్టిక్స్ మాస్టర్ ప్లాన్, స్వచ్ఛాంధ్ర కోసం సర్క్యులర్ ఎకానమీ, సాంకేతికత



వినియోగంతో పౌర సేవలను సులభతరం చేయడం వంటి అంశాలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పేదలకు నాణ్యమైన వైద్యంలో రాజీలేదు

**పీపీపీ విధానం దేశవ్యాప్తంగా అమలువుతోంది**

**విమర్శలను సమర్థంగా తిప్పి కొట్టాల్సిందే**

**అధికారులతో సమీక్షలో సీఎం చంద్రబాబు స్పష్టీకరణ**

**అమరావతి :** పేదలకు నాణ్యమైన వైద్యంలో రాజీలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్య శాఖపై సమీక్ష నిర్వహించిన సీఎం.. పీపీపీ విధానంపై ముందుకేనని తేల్చి చెప్పారు. తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని సూచించారు. కేంద్రం మార్గదర్శకాల మేరకు వీజీఎఫ్‌కు నిర్ణయం తీసుకున్నామన్నారు. వీజీఎఫ్ కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 30 శాతం చొప్పున ఆర్థిక మద్దతు ఉంటుందని తెలిపారు. టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ కాలేజీల వ్యవహారం కూటమి సర్కార్, వైసీపీ మధ్య తీవ్రమైన యుద్దానికే తెరలేపింది.. పీపీపీ మోడ్‌ను వ్యతిరేకిస్తూ వైసీపీ పెద్ద ఎత్తున ఆందోళన, నిరసన కార్యక్రమాలు నిర్వహించి.. చివరకు కోటికి పైగా సంతకాలను గవర్నర్‌కు అందజేసిన విషయం విదితమే కాగా.. ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా నిర్మించనున్న మెడికల్ కాలేజీల టెండర్ల ప్రక్రియపై సీఎం నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో వైద్య విద్య, వైద్య మౌలిక సదుపాయాల కల్పన విషయంలో వెనక్కి తగ్గేదే లేదని ఆయన స్పష్టం చేశారు. అమరావతిలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. టెండర్ల ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అంతేకాదు, బిడ్డర్స్ తో నేరుగా సంప్రదింపులు జరపాలన్న సూచన కూడా చేశారు. ఆదోని మెడికల్ కాలేజీ విషయంలో ముందుకొచ్చిన సంస్థతో ఒప్పందం ఖరారు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. కాలేజీ నిర్మాణం త్వరగా ప్రారంభమయ్యేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా పీపీపీ విధానం విజయవంతంగా అమలులో ఉందని గుర్తుచేసిన చంద్రబాబు.. ఏపీలో కూడా మెడికల్ కాలేజీలను అదే విధానంలో నిర్మించి, ప్రజలకు భారంలేకుండా మెరుగైన వైద్య విద్య అందిస్తామని తెలిపారు. మెడికల్ కాలేజీల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధిలో కీలకం. ఇందులో రాజీ లేదు. ఆలస్యం లేకుండా ముందుకు వెళ్లాలి

అని తేల్చి చెప్పారు సీఎం చంద్రబాబు నాయుడు.. సీఎం వ్యాఖ్యలతో టెండర్ల ప్రక్రియ మరింత వేగం పుంజుకునే అవకాశం కనిపిస్తోంది. వైద్య రంగ విస్తరణలో ప్రభుత్వం దూకుడుగా ముందుకెళుండటంతో.. రాష్ట్రంలో వైద్య విద్యకు కొత్త ఊపు రానుంది అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆదోని మెడికల్ కాలేజ్ నిర్మాణానికి ముందుకొచ్చిన సంస్థతో ఒప్పందం చేసుకోవాలన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్, వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

# అధికారంలో ఉన్నప్పుడూ.. ఇప్పుడూ విమర్శలే



మొదటి పేజీ తరువాయి

జగన్ విమర్శించారు. వైసీపీ పాలనలో ఏపీ బ్రాండ్ దెబ్బతిందని, రాష్ట్రం నుంచి పరిశ్రమలు తరలిపోయాయని, పారిశ్రామికవేత్తలు పారిపోయారని, ఎలాంటి పారిశ్రామిక పురోగతి లేదంటూ కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అయితే, ఈ ఆరోపణలు నిజమైతే రాష్ట్రంలోని తయారీ, పారిశ్రామిక రంగాల పనితీరు అత్యంత దారుణంగా ఉండేదని జగన్ వ్యాఖ్యానిం చారు. కానీ వాస్తవ గణాంకాలు మాత్రం పూర్తి భిన్నమైన పరిస్థితిని స్పష్టంగా చూపిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. భారత రిజర్వ్ బ్యాంక్ ఈ నెల విడుదల చేసిన అధికారిక గణాంకాల ప్రకారం, 2019–2024 కాలంలో ఉత్పత్తి రంగంలో ఆంధ్రప్రదేశ్ దక్షిణ భారతదేశంలో ప్రథమ స్థానంలో, యావత్ దేశంలో 5వ స్థానంలో నిలిచిందని జగన్ గుర్తుచేశారు. అదే విధంగా, పారిశ్రామిక రంగం మొత్తం పురోగతిలో కూడా ఆంధప్రదేశ్ దక్షిణ భారతంలో నెం.1గా, దేశవ్యాప్తంగా 8వ స్థానంలో నిలిచిందని తెలిపారు. ఇలాంటి గణాంకాలు ఉన్నప్పటికీ బ్రాండ్ ఏపీ నాశనమైందని ఎలా చెబుతారని ప్రశ్నించిన జగన్, ఇది సమర్థవంతమైన పాలన ఫలితమా? లేక కావాలనే చేసిన దుష్ప్రచారమా? అని నిలదీశారు. చివరగా, నిజాలు ఎప్పటికైనా బయటకు వస్తాయని పేర్కొంటూ 'సత్యమేవ జయతే' అంటూ తన వ్యాఖ్యలను ముగించారు.

**జగన్‌కు జ్వరం..కార్యక్రమాలు రద్దు**

**పులివెందుల :** వైసిపి అధినేత వైఎస్.జగన్ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. జ్వరంతో బాధపడుతున్న కారణంగా డాక్టర్ల సూచన మేరకు బుధవారం)కార్యక్రమాలను రద్దు చేసుకున్నారు. ఈ మేరకు వైసిపి ఎక్స్ వేదికగా ఈ ప్రకటనను విడుదల చేసింది. పులివెందుల పర్యటనలో భాగంగా వైఎస్ జగన్ ఇడుపులపాయలో ప్రార్థనల్లో పాల్గొనాల్సి ఉంది. అలాగే, మధ్యాహ్నం పులివెందుల క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండాల్సి ఉండగా, అనారోగ్యం కారణంగా ఈ కార్యక్రమాలు రద్దయ్యాయి. క్రిస్మస్ సందర్భంగా గురువారం పులివెందుల సీఎస్ఐ చర్చి క్రిస్టమస్ వేడుకల్లో వైఎస్ జగన్ పాల్గొనే అవకాశం ఉంది.

# జగన్ హయాంలో తిరుమల భ్రష్టు

**కల్తీ నెయ్యి వ్యవహారాలు బయటపడుతున్నాయి : మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి**

**అమరావతి :** జగన్ ప్రభుత్వ హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీలో అనేక అవినీతి కార్యక్రమాలు జరిగాయని.. అన్ని ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. బుధవారం అమరావతిలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. స్వామి వారి లడ్డు ప్రసాదం తయారీలో వినియోగించిన కల్తీ నెయ్యి వ్యవహారంలో సైతం సంచలన విషయాలు బయటకు



వస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చే భక్తులనే కాకుండా.. దేశవిదేశాల నుంచి వచ్చే భక్తులను కూడా అనేక ఇబ్బందులకు గురిచేశారని విమర్శించారు. అంతేకాదు.. తిరుమల వచ్చే భక్తులకు సౌకర్యాల కల్పించే విషయంలో కూడా గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిం దంటూ మండిపడ్డారు. టీటీడీ చైర్మన్‌గా వైవీ సుబ్బారెడ్డి ఉన్న సమయంలో అనేక అక్రమాలు జరిగాయని ఆరోపించారు. నేడు ఆయన నేడు బయటకు వచ్చి ఎటువంటి అక్రమాలు జరగలేదని చెప్తున్నాడంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత ప్రభుత్వ పాలనలో అన్నప్రసాదంలో కానీ, వసతి విషయంలో కానీ అక్రమాలన్నీటిని బయటకు తీస్తున్నామని మంత్రి జనార్దన్ రెడ్డి వివరించారు. డిసెంబర్ 30వ తేదీన వైకుంఠ ఏకాదశి అని.. ఆ రోజు 90 శాతానికి పైగా సామన్య భక్తులకు సౌకర్యాలు కల్పించాలనే ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. అలాగే, లడ్డు ప్రసాదం తయారీకి వినియోగిస్తున్న నెయ్యిని కూడా అన్ని పరీక్షలు నిర్వహించి తరువాతే లడ్డు తయారీకి ఉపయోగిస్తున్నామని వివరించారు. ఇవన్నీ చూసి ఓర్వలేక.. పత్రికల ద్వారా తిరుమలపై అసత్య ప్రచారాలు చేయిస్తున్నారంటూ వైసీపీ నాయకులపై మండిపడ్డారు. దేవుడి మీద నమ్మకం లేని భూమన కరుణాకర్ రెడ్డికి టీటీడీ పదవిని కట్టబెట్టడమే గత ప్రభుత్వ తప్పు అని ప్రజలందరూ అనుకుంటున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ పాలన పట్ల ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని.. ఇది చూసి వైసీపీ నాయకులు ఓర్వలేకపోతున్నారన్నారు. ఇటీవల విశాఖపట్నం వేదికగా నిర్వహించిన సీఐఐ భాగస్వామ్య సదస్సు ద్వారా రాష్ట్రానికి కోట్లాది రూపాయల పెట్టుబడులుగా వచ్చాయన్నారు. దీంతో దేశం మొత్తం ఆంధ్రరాష్ట్ర పురోగతి చూస్తుందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.

# వైకాపా విమర్శలతో ఒరిగేదేమీ లేదు: పార్థసారథి

**అమరావతి :** వైకాపా తనచుగా చేస్తున్న విమర్శలతో ఎపికి నష్టమే తప్ప లాభం లేదని సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఐదేళ్ల విధ్వంసం నుంచి ఇప్పుడిప్పుడే రాష్ట్రం గాడిలో పడుతోందన్నారు. అసలు పునాదే లేని పరిస్థితుల్లో వైకాపా ఐదేళ్ల విధ్వంసం నుంచి అమరావతిని అభివృద్ధి చేస్తుంటే.. మీరు ఇలా మాట్లాడటం తగదని పేర్కొన్నారు. ఇకపోతే తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌కు భాష, యాస, ప్రాసపై పట్టుందని ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం తగదని పార్థసారథి అన్నారు. రాష్ట్రం, పెట్టుబడులపై కేసీఆర్ మాట్లాడిన తీరు బాధాకరమని పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలన్నదే సీఎం చంద్రబాబు ధ్యేయమని, ఈ విషయాన్ని ఆయన పలుమార్లు చెప్పారని గుర్తు చేశారు. 'ఆంధప్రదేశ్‌కు వస్తున్న పెట్టుబడులపై మీకు ఏమైనా అనుమానాలు ఉంటే, మేం వాటిని పారదర్శకతతో చూపిస్తాం. ఆ పెట్టుబడిదారులు తెలంగాణలో కూడా పెట్టారు.. అది తెలుసుకోండి. హైదరాబాద్ నగరానికి బలమైన పునాది ఉంది. దానిని మీరు అభివృద్ధి చేసి ఉండొచ్చన్నారు.

# మాట నిలబెట్టుకున్న పవన్ కల్యాణ్

మొదటి పేజీ తరువాయి

రూ.50 వేల నగదు, వికలాంగుడైన ఆమె మనవడికి లక్ష రూపాయలను డిప్యూటీ సీఎం అందజేశారు. అంతే కాకుండా పవన్ కళ్యాణ్ తన ఎమ్మెల్యే జీతం నుంచి రూ.5 వేలు ప్రతినెల పెన్షన్ రూపంలో వృద్ధురాలికి ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న ఇండ్ల నాగేశ్వరమ్మ కుమారుడు కోసం రూ.3 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్‌ను అందజేశారు. భవిష్యత్తులో



అండగా ఉంటామని వృద్ధురాలికి హామీ ఇచ్చారు. ఎప్పుడు ఎలాంటి సహాయం కావాలన్నా పార్టీ ఆఫీస్‌కు రావాలని ఇండ్ల నాగేశ్వరమ్మకు పవన్ కళ్యాణ్ చెప్పారు. పవన్ రాకతో నాగేశ్వరమ్మ సంతోషం వ్యక్తం చేసింది. గత వైసీపీ హయాంలో రోడ్డు విస్తరణ పేరుతో ఇప్పటంలో జనసేన కార్యకర్తల ఇళ్లను కూల్చివేసిన విషయం తెలిసిందే. జనసేన ఆవిర్భావ సభకు భూములు ఇచ్చారనే కక్షతోనే ఇళ్లను కూల్చేశారనే ఆరోపణలు ఉన్నాయి. విషయం తెలిసిన వెంటనే అప్పట్లో గ్రామంలో పర్యటించిన పవన్.. బాధితులకు అండగా నిలిచారు. ఈ క్రమంలో వృద్ధురాలు ఇండ్ల నాగేశ్వరమ్మ కూడా పవన్‌ను కలిశారు. ఎన్నికల్లో గెలిచాక తమ గ్రామానికి రావాలని పవన్‌ను వృద్ధురాలు కోరారు. ఆమెకు ఇచ్చిన మాట ప్రకారం బుధవారం పవన్ ఇప్పటం గ్రామంలో పర్యటించి వృద్ధురాలిని పరామర్శించడంతో పాటు ఆమెకు ఆర్థిక సాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు

# హాస్పిటాలిటీ ఇండస్ట్రీకి రుషికొండ ప్యాలెస్

**అన్ని విధాలుగా ఆలోచన చేస్తున్నాం**

**ప్యాలెస్ వినియోగంపై ఉపసంఘం చర్చ**

**అమరావతి :** విశాఖ రుషికొండ ప్యాలస్‌పై మంత్రి వర్గ ఉపసంఘం సమావేశం జరిగిందని... హాస్పిటాలిటీ ఇండస్ట్రీకి ప్యాలెస్‌ను ఇచ్చే అంశంపై పరిశీలించినట్లు ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. కానీ కొంతమంది హోటల్ కోసం అదనపు స్థలం కావాలని అడిగారని చెప్పారు. రుషికొండ కింద ఉన్న 9 ఎకరాలు స్థలంలో ఏడు ఎకరాలు సీఆర్‌జెడ్ నిబంధనలోకి వస్తాయని.. ఆ 7 ఎకరాల్లో ఎలాంటి నిర్మాణం చేయకూడదన్నారు. తమకు ఇదో సవాల్‌గా మారిందన్నారు. ఎల్లుండి మరోసారి సమావేశం అవనున్నట్లు చెప్పారు. రుషికొండ నిర్మాణాలపై మళ్ళీ నిర్మాణాలు చేసే అవకాశం ఉందని.. పైన రెండు ఫ్లోర్లు వేసుకునే అవకాశం ఉందన్నారు. రుషికొండ



చివరి రెండు బ్లాక్‌లు ప్రజలకు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణకు, టూరిస్ట్ అవసరాల కోసం ఉంచుతామని చెప్పారు. తాజ్ గ్రూప్, లీలా హోటల్ గ్రూప్, అట్మాస్పియర్ కోర్ వంటి గ్రూప్ హోటల్స్ ముందుకు వచ్చాయని మంత్రి పయ్యవుల కేశవ్ పేర్కొన్నారు. రుషికొండపై ఇప్పుడు తలబద్దలు కొట్టుకోడానికి ఆనాటి ప్రభుత్వమే కారణమని ఏపీ టూరిజం శాఖా మంత్రి కందుల దుర్గేష్ విమర్శించారు. ఆదాయం వచ్చే భవనాలు కూల్చి ప్యాలెస్ కట్టారని మండిపడ్డారు. మరోసారి రుషికొండ వినియోగంపై చర్చ జరుగుతుందన్నారు. అనేక ప్రపోజల్స్ వస్తున్నాయని.. వయబుల్ ప్రాజెక్ట్ ఏంటి అనే అంశంపై దృష్టి పెట్టామని తెలిపారు. సముద్రం ఆటు పోట్ల వల్ల రుషికొండ కింద 9 ఎకరాల్లో 2 ఎకరాలు మాత్రమే అందుబాటులోకి వస్తాయన్నారు. ఏడు ఎకరాలు సీఆర్‌జెడ్ నిబంధనల పరిధిలోకి ఉంటాయని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఈగా.. రుషికొండ ప్యాలెస్‌ను ఎలా వినియోగించాలన్న అంశంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ 3వ భేటీ బుధవారం జరిగింది. సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్, పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, టూరిజం ఎండీ, ఏపీ టీఏ సీఈఓ ఆమ్రపాలి కాట, పర్యాటక శాఖ అధికారులు పాల్గొనగా... మంత్రి మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి వర్చువల్‌గా పాల్గొన్నారు.

# వాజ్‌పేయ్ ఆశయాలకు అనుగుణంగా మోడీ పాలన

**నేటి తరానికి వాజ్‌పేయ్ విలువలు ఆదర్శం**

**నేడు వాజ్‌పేయ్ విగ్రహావిష్కరణ : బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్**

**విజయవాడ :** అటల్ మోదీ సుపరిపాలన యాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి జిల్లాలో వాజ్‌పేయి విగ్రహాలను చూసి ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. నేటి తరానికి వాజ్‌పేయి విలువలు ఆదర్శమని అన్నారు. వాజ్‌పేయి ఆశయాలకు అనుగుణంగా మోదీ అద్భుతమైన పాలన సాగిస్తూ దేశాన్ని ముందుకు తీసుకువెళుతున్నారని తెలిపారు. 2047 నాటికి వికసిత భారత్, వికసిత్ ఏపీ కోసం అందరం కలిసి పని చేస్తామని స్పష్టం చేశారు. సుపరిపాలన యాత్రలకు, సభలకు సహకారం అందించిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈనెల 25న జరిగే వాజ్ పేయి భారీ విగ్రహం ఆవిష్కరణ సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పిలుపునిచ్చారు. వాజ్‌పేయి గొప్పతనం తెలుసుకుని అందరూ ఆశ్చర్యవ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ సుపరిపాలన యాత్ర గురించి సీఎం చంద్రబాబుకు చెప్పిన వెంటనే ఆనందం వెలిబుచ్చారని తెలిపారు. ఈ యాత్రకు కూటమిపరంగా , ప్రభుత్వపరంగా సహకారం అందించారని చెప్పారు. ఈ యాత్రలు, సభల్లో కూటమి పార్టీల నేతలను భాగస్వామ్యం చేశారన్నారు. అటల్, చంద్రబాబులకు మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నాయని తెలిపారు. సైబరాబాద్, శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లకు నాడు వాజ్‌పేయి సహకారం అందించారని గుర్తుచేశారు. సుపరిపాలన యాత్రలో బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారన్నారు. వాజ్‌పేయి ఈ దేశానికి చేసిన సేవకు, త్యాగాలను గురించి అందరూ ముక్త కంఠంతో కీర్తిస్తున్నారని తెలిపారు. ఈనెల 25న వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా అమరావతిలో స్మృతి వనం, విగ్రహాన్ని ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, పలువురు కేంద్ర మంత్రులు పాల్గొంటారని తెలిపారు. ధర్మవరం నుంచి అమరావతి వరకు తమ యాత్రకు ప్రజలు నుంచి విశేష ఆదరణ లభించిందన్నారు. జాతీయ రహదారుల నిర్మాణం, గ్రామాలకు రోడ్లు, ఐటీ, టెలికం, పొలిటికల్ కనెక్టివిటీలకు ఆద్యులు వాజ్‌పేయి అని కొనియాడారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తా అనే తేడా లేకుండా ప్రజలు నుంచి వస్తున్న స్పందన అపూర్వమన్నారు. నేటి యువతరం, భవిష్యత్తుతరాలు వాజ్‌పేయి గొప్పతనం తెలుసుకోవాలని సూచించారు. తాము ఏర్పాటు చేసిన విగ్రహాలు, యాత్ర ద్వారా వాజ్‌పేయి నుంచి చాలా మంది స్ఫూర్తి పొందుతున్నారన్నారు.

## జాఫర్ పహిల్వాన్, అతని కుమారుల ఇళ్లల్లో పోలీసుల సోదాలు... కత్తులు స్వాధీనం



- రౌడీ షీటర్ జాఫర్ పహిల్వన్, అతని కుమారుల ఇళ్లల్లో సోదాలు నిర్వహించినా పోలీసులు...
- కత్తులు, అక్రమ ఆస్తులకు సంబంధించిన పత్రాలు స్వాధీనం...
- కత్తులను స్వాధీనం చేసుకున్న పోలీసులు...
- జాఫర్ పహిల్వన్ తో పాటు మరో ఇద్దరి పై కేసు నమోదు...

## పి హెచ్ సి నీ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**జగదేవపూర్ డిసెంబర్24( సమయం న్యూస్).:** జగదేవ్ పూర్ మండలంలోనీ తీగుల్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె హైమావతి క్షేత్రస్థాయిలో సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న మేజర్, మైనర్ రిపేర్లను పరిశీలించారు. వాటర్ కనెక్షన్, టాయిలెట్స్ లో ట్యాప్ లీకేజీలు చెక్ చేసుకోవాలని రిపేర్లు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణిత కాల వ్యవధిలో పూర్తి అయ్యేలా పని చేయించుకోవాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. పిఎచ్ సి లోపల ఎల్లపుడు శుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. అటెండెన్స్ రిజిస్టర్ ఓపి రిజిస్టర్ వెరిఫై చేశారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించాలని మెడికల్ ఆఫీసర్ మరియు సిబ్బందిని ఆదేశించారు. ప్రాంగణం బయట చెత్త చెదారం పిచ్చి మొక్కలు తొలగించాలని గ్రామపంచాయతీ అధికారులను ఆదేశించారు.

## గజ్వేల్ మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్ కి జన్మదిన శుభాకాంక్షలు

**- రాష్ట్రపతి అవార్డు గ్రహీత డాక్టర్ దేశబోయిని నర్సింలు.**



**సమయం న్యూస్ గజ్వేల్ డిసెంబర్ 24 :** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్రపతి అవార్డు గ్రహీత డాక్టర్ దేశబోయిని నర్సింలు సుభాష్ చంద్రబోస్ ని కలిసి వారికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నర్సింలు మాట్లాడుతూ, సుభాష్ చంద్రబోస్ కౌన్సిలర్‌గా ఉన్న సమయంలో ప్రజలకు అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పాటుపడే సుభాష్ చంద్రబోస్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, అభిమానులు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## టెక్నాలజీతో పోలీసింగ్‌కు బలం, మెగా రివార్డు మేళాలో జిల్లా సిబ్బందికి పురస్కారాలు.



**నారాయణపేట, డిసెంబర్,24(సమయం న్యూస్) :** పోలీస్ శాఖలో టెక్నాలజీ వినియోగాన్ని మరింత బలోపేతం చేస్తూ, సమర్థవంతమైన సేవలందిస్తున్న సిబ్బందిని ప్రోత్సహించాలనే లక్ష్యంతో హైదరాబాద్ లకిడికాపూల్‌లోని డీజీపీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మెగా రివార్డు మేళా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీజీపీ (టెక్నికల్ సర్వీసెస్) వివి. శ్రీనివాస రావు ఐపీఎస్ చేతులమీదుగా నారాయణపేట జిల్లా పోలీస్ విభాగానికి చెందిన టెక్నికల్ సిబ్బందికి రివార్డులు అందజేయడం జరిగింది. నారాయణపేట జిల్లాలో ఐటీ సెల్ కోఆర్డినేటర్‌గా పనిచేస్తూ సీసీటీఎన్ఎస్, ఆన్‌లైన్ డేటా అప్డేషన్లలో విశేష ప్రతిభ కనబరిచిన ఐటీ కోర్ టీమ్ కోఆర్డినేటర్ ఎం. శ్రీనివాసులు, సభ్యులు ఎం. మహేష్, అలాగే టెక్ టీమ్ సభ్యులు నీలయ్య గౌడ్ మాగనూర్ పోలీస్ స్టేషన్, వినయ్ కుమార్, ధన్వాడ పోలీస్ స్టేషన్ లకు చెందిన కానిస్టేబుల్ లను ఈ సందర్భంగా ప్రత్యేక రివార్డులు అందజేశారు. సీసీటీఎన్ఎస్ ఆన్‌లైన్ వ్యవస్థలో డేటా ఖచ్చితత్వం, వేగవంతమైన అప్డేషన్, సాంకేతిక సమస్యల పరిష్కారంలో వీరి పనితీరు అత్యంత ప్రశంసనీయం కావడంతో ఈ గుర్తింపు లభించిందని అధికారులు పేర్కొన్నారు. డిజిటల్ పోలీసింగ్ దిశగా నారాయణపేట జిల్లా పోలీస్ విభాగం చూపిస్తున్న కృషి ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలుస్తోందని, టెక్నాలజీని సమర్థంగా వినియోగించినప్పుడు ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని ఈ రివార్డులు స్పష్టంగా చాటిచెబుతున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ రివార్డు పొందిన సిబ్బందిని హృదయపూర్వకంగా అభినందిస్తూ, ఇలాంటి కృషి నిరంతరం కొనసాగించాలని ఆకాంక్షించారు. అలాగే ఇలాంటి గుర్తింపులు సిబ్బందిలో ఉత్సాహాన్ని పెంచడమే కాకుండా, పోలీస్ శాఖ ఆధునీకరణకు మరింత ఊతమిస్తాయని తెలిపారు

# సూపర్ సింగర్ గ్రాండ్ ఫినాలేలో 15 మంది పోటీదారులు

- జనవరి 4 న ఏఎస్‌టీ సూపర్ సింగర్ పోటీ గ్రాండ్ ఫినాలే
- రెండో ఆడిషన్‌లో ఉత్సాహంగా పాల్గొన్న పోటీదారులు




**హైదరాబాద్ డిసెంబర్24( సమయం న్యూస్).:** అగర్వాల్ సమాజ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏఎస్‌టీ సూపర్ సింగర్ పోటీ గ్రాండ్ ఫినాలే 2026 జనవరి 4న జరగనుంది. ఈ గ్రాండ్ ఫినాలేలో మొత్తం 15 మంది పోటీదారులు పాల్గొననున్నారు. బుధవారం నిర్వహించిన రెండో ఆడిషన్‌లో 45 సంవత్సరాలు, అంతకు పైబడిన వయస్సు గల మొత్తం 34 మంది మహిళలు, పురుషులు పాల్గొన్నారు. వీరిలో 18 నుంచి 45 సంవత్సరాల వారి నుంచి 5 మంది, 45 సంవత్సరాలకు పైబడిన వారి నుంచి 10 మందిని గ్రాండ్ ఫినాలేకు ఎంపిక చేశారు. 18 నుంచి 45 సంవత్సరాల వారిలో కనక పిట్టి, ప్రశాంత్ దేవ్ గుప్తా, రోహన్ అగర్వాల్, సందీప్ అగర్వాల్ వికాస్ అగర్వాల్ ఉన్నారు. 45 సంవత్సరాలకు పైబడిన వారిలో అమిత్ అగర్వాల్, అనూప్ అగర్వాల్, అశోక్ బన్సల్, దీపక్ అగర్వాల్, మాణిక్ లాల్ అగర్వాల్, నిధిష్ సింఘల్, శిఖా అగర్వాల్, ఉమేష్ అగర్వాల్, విశాల్ అగర్వాల్ విశ్వనాథ్ అగర్వాల్ ఎంపికయ్యారు. తెలంగాణ అగర్వాల్ సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా, ఉపాధ్యక్షుడు రూపేష్ అగర్వాల్, కార్యదర్శి వికాస్ కేశన్, ఖజానాదారు అంచల్ గుప్తా, సహ కార్యదర్శి డా. సీమా జైన్, నిర్వహణ కమిటీ చైర్మన్ డా. దిలీప్ పంసారి, వైస్ చైర్మన్ మహేంద్ర అగర్వాల్ తదితరులు మహారాజ్ శ్రీ అగ్రసేన్ జీకి పూజాలు చేసి రెండో ఆడిషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సమాజ పదాధికారులు కార్యక్రమంలో పాల్గొన్న

# వికారాబాద్ జిల్లాలో క్రైం రేటు 3 శాతం పెరిగింది

- మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా వెల్లడి




**వికారాబాద్, డిసెంబర్,24,(సమయం న్యూస్):** వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం నవంబర్ నెల వరకు నేరాల సంఖ్య 3 శాతం పెరిగిందని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ తెలిపారు. వికారాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో 2025 సంవత్సరానికి సంబంధించిన క్రైం రిపోర్ట్‌ను ఎస్పీ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూగత సంవత్సరం జిల్లా వ్యాప్తంగా 3691 కేసులు నమోదు కాగా, ఈ సంవత్సరం నవంబర్ నెల వరకు 3813 కేసులు నమోదు అయ్యాయని వెల్లడించారు. అయితే, ప్రాపర్టీ రికవరీ విషయంలో మంచి ఫలితాలు వచ్చాయని, గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 12 శాతం అధికంగా రికవరీ సాధించామని తెలిపారు. నేరాల నియంత్రణకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని, ముఖ్యంగా సైబర్ క్రైమ్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని ఎస్పీ పేర్కొన్నారు. సైబర్ నేరగాళ్లు తమ గుర్తింపు, వారు ఉన్న ప్రదేశాలను దాచేందుకు ఆధునిక సాంకేతిక పద్ధతులు వినియోగిస్తున్నారని అన్నారు. మహిళల రక్షణకు అవసరమైన అన్ని భద్రతా చర్యలు అమలులో ఉన్నాయని స్పష్టం చేశారు. అలాగే, రాబోయే న్యూ ఇయర్ వేడుకలను శాంతి

# కుకునూరు పల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ఆకుల భద్రప్ప



**సమయం న్యూస్ గజ్వేల్ డిసెంబర్ 24:** గజ్వేల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఎన్నుకోబడిన కుకునూరుపల్లి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్ష కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి గజ్వేల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కుకునూరు పల్లి మండలంలోని సర్పంచులు అందరీ ఆమోదంతో కుకునూరు పల్లి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షునిగా ఆకుల భద్రప్పను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది

కుకునూరు పల్లి మండలం సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు మల్లం కనకవ్వ ఐలయ్య, కన్యమైన సంపత్.

ప్రధాన కార్యదర్శి బూడిద రమేష్ గౌడ్. కార్యదర్శి దమ్మక్కపల్లి కరుణాకర్. క్యాషియర్ బురుగు మధుమోహన్.

కార్యదర్శి తూం శ్రీకాంత్. సలహాదారులు సోమీ రేణుక భగవంతు. ప్రచార కార్యదర్శి సున్నం సుదర్శన్. కార్యవర్గ సభ్యులుగా రెడ్డమైన రాధిక, బచ్చలి శ్రీలత మహిపాల్, పిట్ల మంజుల రాములు దబ్బట భాస్కర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది కుకునూరుపల్లి మండలం సర్పంచ్ల ఫోరం కార్యవర్గానికి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన గజ్వేల్ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి కుక్కునూరుపల్లి మండల సర్పంచులందరూ గ్రామాల అభివృద్ధిలో ముందు వరుసలో ఉండాలని గ్రామానికి ఆదర్శంగా ఉండి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తీర్చుతూ గ్రామాల అభివృద్ధిలో పోటీ పడుతూ అభివృద్ధి చేయాలని ఆదర్శ గ్రామాలుగా గ్రామాలను తయారు చేయాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, మాజీ ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కోలా, సద్గుణ రవి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు లక్ష్మణ్ రాజు, మాజీ సర్పంచ్ కనకయ్య, కోల శ్రీనివాస్, ఉప సర్పంచ్ నాగరాజు, ఉప సర్పంచ్లు నాయకులు అహ్మద్, గణేష్, స్వామి కర్ణాకర్, చరణ్ తదితరులున్నారు



## తాండూర్ మున్సిపాలిటీ సమస్యలపై మున్సిపల్ మేనేజర్ ను కలిసిన తెలంగాణ స్టేట్ మైనారిటీ హక్కుల పోరాట సమితి

**తాండూరు మున్సిపల్, డిసెంబర్,24(సమయం న్యూస్) :** తాండూర్ మున్సిపాలిటీలో నెలకొన్న పారిశుధ్య సమస్యలపై మున్సిపల్ కమిషనర్‌ను కలిసేందుకు తెలంగాణ స్టేట్ మైనారిటీ హక్కుల పోరాట సమితి (TSMHPS) తాండూర్ నియోజకవర్గం --తాండూర్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయానికి బుధవారం వెళ్లడం జరిగింది. కమిషనర్ వ్యక్తిగత సెలవుపై ఉండటంతో, మున్సిపల్ మేనేజర్ నరేందర్ రెడ్డికి రిప్రెజెంటేషన్ అందజేయడం జరిగింది. ఇటీవల సమితి సభ్యులు తాండూర్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డులో సమస్యలు ఉన్నాయని రిప్రెజెంటేషన్ లో వారుకోరారు. మున్సిపాలిటీ మేనేజర్ నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, ఈ విషయాలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలకు పరిష్కారం చేసేటట్లు చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు -- అబ్దుల్ వాహాబ్ తాండూర్ నియోజకవర్గ ఇంచార్జి -- సాధిక్‌నియోజకవర్గ అధ్యక్షులు -- సమియుద్దీన్‌నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ -- అంజాద్‌పట్టణ ఉపాధ్యక్షులు -- వాసే పట్టణ యూత్ ప్రెసిడెంట్ %--% గౌస్ అబ్రార్ తదితరులు పాల్గొన్నారు.



## పేద అనాధ యువతుల వివాహాలకు వితరణ

**ఖమ్మం , డిసెంబర్ 24 : ( సమయం న్యూస్ ) :** ఇరువురు పేద, అనాధ వివాహాల కు గాను ఆవామే హింద్ అండ్ వెలేరేచారిటబుల్ ఫౌండేషన్ , ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలోబుధవారం ఈ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఖమ్మం నగరం కు చెందిన పేద , అనాధ యువతి వివాహానికి గాను మంచం , పరుపులు మొత్తం సెట్ , 25 వేల రూపాయల వ్యయంతో కూడినదీనిని నేరుగా షాపు నుండి సంబంధిత వ్యక్తులకు అందజేశారు. అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం పట్టణం సమీపంలో గల పెనగడప గ్రామానికి చెందిన నిరుపేద యువతి వివాహానికి గాను సుమారు పదివేల రూపాయలు విలువగల డబుల్ డోర్ బీరువానుఅందజేశారు. ఈ సందరరేగా ట్రాన్స్పోర్ట్ ఖర్చులను కూడా ఈ రెండు సంస్థలు భరించి, లబ్ధిదారులకు వీటిని పంపిణీ చేశారు. అవామే హింద్ వెలేరే అండ్ చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్ హాఫిజ్ మొహమ్మద్ జవ్వాద్ అహ్మద్ చేతులు మీదుగా వీటిని అందజేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ట్రాన్స్పోర్ట్ తో కలిపి వీటి విలువ 38 వేలకు చేరుతుందని , ఈ సంవత్సరం ( 2025 ) లోఆవామే సంస్థ ఆధ్వర్యంలో 8 వివాహాలకు వితరణ , ఐదుగురు పేద పేషెంట్లకు ఆర్థిక సహాయం , పేద విద్యార్థులచదువులకు కూడా విచారణ కార్యక్రమాన్ని నిర్వహించమన్నారు. పెద్దలు, దాతలు ఈ విషయంలో తమ దాతృత్వ గుణాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు.

# ఆటో యూనియన్ ఆధ్వర్యంలో క్రిస్టమస్ వేడుకలు

**● పాల్గొన్న కళ్యాణ్ కార్ నర్సింగ రావు**



**సమయం న్యూస్ గజ్వేల్ డిసెంబర్ 24 :** గజ్వేల్ పట్టణంలోని లోకల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి వారితో క్రిస్మస్ పండగ యొక్క సంబరాలు కళ్యాణ్ కార్ నర్సింగ్ రావు జరుపుకోవడం జరిగింది అన్ని మతాలను మాజీ సీఎం కేసీఆర్ సమాన దృష్టితో రంజాన్ క్రిస్మస్ బతుకమ్మ పండుగలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున అధికారికంగా నిర్వహించడమే కాకుండా పేద ప్రజలకు ప్రభుత్వం నుండి కానుకలను అందించినటువంటి ఏకైక నాయకుడు మనసుల మధ్య మతం కన్నా మానవత్వం గొప్పదని నిరూపించిన అటువంటి మహనీయుడు యేసు ప్రభువు సూపించిన మార్గంలో రాష్ట్రాన్ని సుభిక్షంగా పాలన అందించినటువంటి మహనీయుడు దీనులను రక్షించడానికి జన్మించినటువంటి ఆ యేసు దీవెనలు అందరిపై ఉండాలని తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా సుఖశాంతులతో ఉండాలని మరొకసారి ఆ దేవుని ప్రార్థిస్తున్నా దీనికి నుపాస్టర్లుగా బి ఎస్ రూబేను బి జేమ్స్ ఆటో యూనియన్ అధ్యక్షులు ఎండి కరీం గౌరవ అధ్యక్షులు ఎస్కే ఫరీద్ ఉపాధ్యక్షులు పి ఆంజనేయులు ప్రధాన కార్యదర్శి ఎండి సూరజ్ ప్రసార కార్యదర్శి కే సందీప్ ఆర్గనైజ్ సెక్రెటరీ కళ్యాణ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

# గ్రామాల అభివృద్ధే మా లక్ష్యం

**- సర్పంచులే గ్రామాల అసలైన శక్తి**

**- పోచారం శ్రీనివాస్ రెడ్డి**





**బాన్సువాడ, డిసెంబర్ 24 (సమయం న్యూస్):** గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, ఆ లక్ష్యాన్ని భూమి మీద నిజం చేసే శక్తి సర్పంచులు, వార్డు సభ్యుల చేతుల్లోనే ఉందని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. గ్రామాల్ని బలంగా నిర్మిస్తేనే రాష్ట్రం బలంగా నిలబడుతుందని ఆయన అన్నారు. బుధవారం బాన్సువాడ పట్టణ శివారులోని ఒక ఫంక్షన్ హాలులో నిర్వహించిన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ –


"గ్రామ పంచాయతీలు అనేవి కేవలం పరిపాలనా యూనిట్లు కావు%ొ% అవే ప్రజాస్వామ్యానికి పునాదులు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొనే ప్రతి సమస్యకు మొదటి తలుపు సర్పంచులదే. ప్రజల అవసరాలను గుర్తించి, వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే బాధ్యత మీదే" అని అన్నారు. నియోజకవర్గంలోని 137 గ్రామ పంచాయతీలకు గాను పోచారం బలపరిచిన అభ్యర్థుల్లో 111 మంది సర్పంచులుగా, ఉప సర్పంచులుగా గెలుపొందడం ప్రజల విశ్వాసానికి నిదర్శనమని తెలిపారు. "ప్రజలు మిమ్మల్ని గెలిపించారు అంటే అది ఒక గౌరవం మాత్రమే కాదు ఒక పెద్ద బాధ్యత. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే మీ అసలైన విజయం" అని హితవు పలికారు. తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, విద్యుత్, పారిశుద్ధ్యం, పాఠశాలలు, అంగన్‌వాడీలు, ఆరోగ్య కేంద్రాలు వంటి మౌలిక వసతులే గ్రామాల అభివృద్ధికి ప్రాణమని ఆయన పేర్కొన్నారు. "ప్రతి రూపాయి గ్రామానికి ఉపయోగపడేలా ఖర్చవ్వాలి. అవినీతి లేకుండా, పారదర్శకంగా పాలన జరగాలి. గ్రామస్తుల సమస్యలు మీ సమస్యలుగా తీసుకుని పని చేస్తే మీ పాలన చరిత్రగా మిగులుతుంది" అని చెప్పారు. సర్పంచులు, వార్డు సభ్యులు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని, ఫిర్యాదులు, సూచనలను ఓపికతో వినాలని ఆయన సూచించారు. "గ్రామంలో గొడవలు కాదు గౌరవం పెరగాలి. రాజకీయాలు కాదు ప్రజాసేవ కనిపించాలి. అప్పుడే నిజమైన నాయకత్వం అవుతుంది" అని అన్నారు.

ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, నాయకులు పోచారం సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొని సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల భవిష్యత్తు సర్పంచుల చేతుల్లోనే ఉందని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా పలువురు నాయకులు కోరారు.

# ట్రెక్కింగ్ ద్వారా యువతలో ఆరోగ్యం, క్రమశిక్షణతో పాటు ప్రకృతి పట్ల బాధ్యత పెరుగుతుంది

**● జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**





**పాల్వంచ డిసెంబర్24( సమయం న్యూస్) :** ట్రెక్కింగ్ చేయడం ద్వారా యువతలో శారీరక ఆరోగ్యం, క్రమశిక్షణతో పాటు ప్రకృతి పట్ల బాధ్యతాభావం పెరుగుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. జిల్లాలో "ఏరు ఫెస్టివల్" కార్యక్రమంలో భాగంగా బుధవారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాస నగర్‌లో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం గుట్టపై ట్రెక్కింగ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్‌తో పాటు ట్రైనీ కలెక్టర్ సౌరబ్ స్వయంగా పాల్గొని గుట్టపై కొంత దూరం వరకు ట్రెక్కింగ్ చేశారు. ట్రెక్కింగ్ సమయంలో పరిసర ప్రాంతాల్లోని అటవీ సంపద, సహజ ప్రకృతి అందాలను పరిశీలిస్తూ యువతతో కలిసి ఉత్సాహంగా కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. అనంతరం గుట్టపై ఉన్న హిల్ వ్యూ పాయింట్‌ను సందర్శించి అక్కడి నుంచి పాల్వంచ పట్టణాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలోని సహజ దృశ్యాలు, పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతపై అధికారులు యువతతో చర్చించారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనం చేసుకుని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ పరిసరాల పరిశుభ్రత, భక్తులకు అందుతున్న సౌకర్యాలపై ఆలయ బాధ్యులతో వివరాలు తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పాల్వంచ ప్రాంతంలో ఇలాంటి ప్రకృతి సౌందర్యంతో కూడిన పర్యాటక ప్రాంతాలు ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండటం గర్వకారణమని తెలిపారు. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ప్రకృతికి దగ్గరగా ఉల్లాసంగా గడపడానికి ఇది అత్యంత అనుకూలమైన ప్రదేశమని అన్నారు. యువత, విద్యార్థులు ఇలాంటి ట్రెక్కింగ్ కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా శారీరక దృఢత్వం పెరగడమే కాకుండా ప్రకృతి సంరక్షణపై అవగాహన పెరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రకృతి ఆధారిత పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు "ఏరు ఫెస్టివల్" ద్వారా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల పర్యాటక అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి యం. పరంధామ రెడ్డి, తహసీల్దార్లు దుర్గాప్రసాద్, భగవాన్ రెడ్డి, ఆలయ బాధ్యులు కొత్త వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, TNGO ప్రతినిధి చైతన్య భార్గవ్, అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ మహిధర్, కోచ్‌లు నాగేంద్ర, కల్యాణ్ (ఆర్చరీ), నబీ (రైఫిల్ షూటింగ్), రమేశ్ (టైక్వాండో), వివిధ క్రీడాకారులు, ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల పాల్వంచ ప్రిన్సిపల్ అనురాధ, PD శ్వేత, విద్యార్థులు, NCC, NSS వాలంటీర్లు, ఆలయ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## డిజిటల్ సేవల్లో ప్రతిభ: వికారాబాద్ జిల్లా ఐటీ సెల్ మరియు ఈ-కాప్స్ అధికారులను అభినందించిన ఎస్పీ స్నేహ మెహ్రా ఐపీఎస్.



**వికారాబాద్, డిసెంబర్,24(సమయం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర టెక్నికల్ సర్వీసెస్ అడిషనల్ డీజీపీ వి.వి. శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్న అధికారులను వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో CCTNS (వెర్షన్ 1 % 2) సాఫ్ట్‌వేర్ వినియోగాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ, డిజిటల్ సేవలను మరింత చేరువ చేయడంలో విశేష ప్రతిభ కనబరిచినందుకు వీరికి ఈ రాష్ట్ర స్థాయి గుర్తింపు లభించింది. ప్రశంసా పత్రాలు అందుకున్న వారిలో జిల్లా ఐటీ హెడ్ కానిస్టేబుల్ ఎం. కేశవులు,పిసి శివ శంకర్, పరిగి పోలీస్ స్టేషన్ ఈ–కాప్స్ కానిస్టేబుల్ బక్క రెడ్డి, మరియు యాలాల పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ సందీప్ ఉన్నారు. ఈ సందరరేగా ఎస్పీ మాట్లాడుతూ.. సాంకేతికతను అందిపుచ్చుకుని, అంకితభావంతో విధి నిర్వహణ చేయడం గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ జిల్లా పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని అధికారులను ఈ సందరరేగా కోరారు.

## బొల్లారం యువత చూపు బీఆర్ఎస్ పార్టీ వైపు

**- మాజీ మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో కోలన్ బాల్ రెడ్డి నాయకత్వంలో చేరికలు**



**జిన్నారం, డిసెంబర్ 24(సమయం న్యూస్) :** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలోని బొల్లారం ప్రాంతానికి చెందిన యువ నాయకుడు చిన్నా తన సహోదర బృందంతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ చేరికలు మాజీ మంత్రివర్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు నివాసంలో, బుధవారం ఆయన సమక్షంలో జరిగాయి. జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి నాయకత్వంలో పటాన్ చేరు నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలోఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందరరేగా నూతనంగా పార్టీలో చేరిన వారిని హరీష్ రావుఅభినందిస్తూ, పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మునిసిపల్ మాజీ కౌన్సిలర్ టి. సాయికిరణ్ రెడ్డి , ఖాజీపల్లి మాజీ సర్పంచ్ ఆకుల నవీన్, మాజీ ఎంపీటీసీ రత్నం, ఆకుల భార్గవ్ పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీశైలం , ఖాసీం , ముఖ్య నాయకులు సంపత్ రెడ్డి, మైలారం శ్రీనివాస్, సమీర్, సురేష్, అశోక్, ముత్తు, ఎల్లప్ప, గిరి ఘని, శివ, శంకర్‌తో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు, ఉపసర్పంచ్ లకు,వార్డ్ మెంబర్లకు సన్మానించిన మాజీ ఎమ్మెల్యే



**దౌల్తాబాద్, మండలం, డిసెంబర్,24(సమయం న్యూస్) :** నూతనంగా ఎన్నికైన సర్పంచులకు , వార్డు మెంబర్లకు మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలం లోని గోకపాసలాబాద్ గ్రామంలో సర్పంచ్ మరియు ఉపసర్పంచ్,వార్డ్ మెంబర్స్ కు సన్మానించడం జరిగింది. అలాగే దౌల్తాబాద్ మరియు మద్దూరు, కోస్గి , కొడంగల్ వివిధ మండలాల నుంచి 100 మందికి పైగా కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కాండవలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మాట్లాడుతూనూతనంగా ఎన్నికైన సర్పంచులు ,ఉపసర్పంచులకు వార్డ్ మెంబర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి గ్రామపంచాయతీకి కోటి రూపాయలు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పి.జి.టి సస్పెన్షన్

**కరీంనగర్ డిసెంబర్24( సమయం న్యూస్).:** మానకొండూరు సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల పిజిటిగా విధులు నిర్వహిస్తున్న గోలి జగన్నాథంను విధుల నుండి సస్పెన్షన్ చేస్తూ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఉత్తర్వులు జారీ చేశారు. ఇదే పాఠశాలలో ఇన్చార్జి ప్రిన్సిపల్ గా విధులు నిర్వహించిన జగన్నాథంపై పలు ఆరోపణల నేపథ్యంలో ఆయన్ను ఇన్చార్జి ప్రిన్సిపల్ విధులు నుండి తొలగించారు. ఆరోపణలపై విచారణ అనంతరం ఉపాధ్యాయులిపై వేధింపులకు పాల్పడినందున సస్పెన్స్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## నేను ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ నే గెలుస్తుంది

**- దానం అహంకార పూరిత వాక్యాలు.**

**హైదరాబాద్ డిసెంబర్24( సమయం న్యూస్) :** దానం మరో సారి అహంకార పూరితంగా చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయం గా దూమరం రేపుతున్నాయి. ఓ ప్రభుత్వ కార్యక్రమం లో పాల్గొన్న ఆయనను కొందరు మీడియా ప్రతినిధులు మీరు ప్రస్తుతం ఏ పార్టీలో ఉన్నారు అని ప్రశ్నిస్తే నేరుగా సమాధానం చెప్పకుండా తాను ఏ పార్టీ లో ఉంటే ఆ పార్టీ గెలుస్తుంది అంటూ దానం అహంకారపూరిత వ్యాఖ్యలు చేశారు. ఎవరు ఏ పార్టీలో ఉన్నారో నాకు తెలియదు కానీ నేను మాత్రం కాంగ్రెస్ లోనే ఉన్నాను అన్నారు. తిరకాసు మాటలు వద్దంటూ బిఆర్ఎస్ పార్టీకి కొరకాసు పెట్టిన దానం ను బి. అర్. ఎస్ పార్టీ శ్రేణులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

## చేప పిల్లలతో మత్స్యకారులకు జీవనాధారం



**రాయపోల్,డిసెంబర్ 24:** మత్స్యకారుల ఆర్థిక బలోపేతమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు గ్రామీణ స్థాయిలో ఫలితాలు ఇస్తున్నాయని,మత్స్యశాఖ సహకార సంఘాలకు అన్ని విధాలా మద్దతు ఇస్తూ,ఉపాధి అవకాశాలు పెంచే దిశగా ప్రభుత్వం ముందుకెళ్తోందని రాయపోల్ ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. బుధవారం రాయ-పోల్ మండలంలోని అనాజీపూర్ గ్రామంలో మత్స్యశాఖ ఫీల్డ్ ఆఫీసర్ గౌతమి,సర్పంచ్ సోమనీ నిర్మలఇస్తారీ తో కలిసి చెరువులో చేప పిల్లలను విడిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చేపల పెంపకం ద్వారా మత్స్యకారులకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని, వారి జీవన ప్రమాణం మెరుగుపడుతుందని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పూర్తిగా వినియోగించుకోవాలని మత్స్యకారులకు సూచించారు. అధికారుల వివరాల ప్రకారం,అనాజీపూర్ పెద్ద చెరువులో లక్షా 36 వేల చేప పిల్లలను,తిమ్మక్కపల్లి చెరువులో 57 వేల చేప పిల్లలను వదిలారు. మండలంలోని అన్ని చెరువుల్లో యుద్ధ ప్రాతిపదికన చేప పిల్లల పంపిణీ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సహకార సంఘం అధ్యక్షులు నీల స్వామి, ఉపసర్పంచ్ వేణు, సంఘం ప్రతినిధులు జోడు కరుణాకర్,మంగిడిపల్లి వెంకటి, రమేష్, కనకయ్య, పంచాయతీ కార్యదర్శి పూర్ణచందర్, మత్స్యశాఖ సహాయకులు వంశీతో, మత్స్యకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## న్యూట్రిషన్ రైస్ మిల్లును తనిఖీ చేసిన కలెక్టర్



**నిజామాబాద్, డిసెంబర్ 24( సమయం న్యూస్). :** జిల్లా కేంద్రానికి సమీపంలో ఖానాపూర్ శివారులో కొనసాగుతున్న కేసీపీ న్యూట్రిషన్ రైస్ మిల్ ను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోషకాలతో కూడిన ఫోర్టిఫైడ్ కెర్నెల్ రైస్ ను ఉత్పత్తి చేస్తున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం ప్రతీ నెల రేషన్ దుకాణాల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ప్రతీ నెల అందిస్తున్న సన్న బియ్యంలో పోషకాల కోసం ఈ పోర్టిఫైడ్ రైస్ ను మిళితం చేసి రేషన్ బియ్యం పంపిణీ చేస్తారు. ఈ నేపథ్యంలో పోర్టిఫైడ్ రైస్ ను నిబంధనలకు అనుగుణంగా పూర్తి నాణ్యతతో తయారు చేస్తున్నారా లేదా అని కలెక్టర్ నిశిత పరిశీలన జరిపారు. దీని తయారీ విధానాన్ని గమనించి, మిల్లు నిర్వాహకుడు కాపర్తి శ్రవణ్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజల ఆరోగ్యాలతో ముడిపడి ఉన్నందున తగిన పరిమాణంలో పోషకాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట సివిల్ సప్లైస్ డీఎం శ్రీకాంత్ రెడ్డి ఉన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**డిసెంబర్ 24,( సమయం న్యూస్).:** ప్రభుత్వ విద్యా సంస్థలలో అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తుందని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ పోషక విలువలు కలిగిన మెనూ అమలు చేస్తుందని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడంతో పాటు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. విద్యార్థులు చేసిన అల్లికలు, కళాకృతులను పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో అందిస్తున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలని, ఏకాగ్రతతో చదివి ఉన్నత ఫలితాలు సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులు క్రియాశీలక పాత్ర పోషించాలి

- విధులు, బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలి
- అలసత్వ వైఖరిని ప్రదర్శిస్తే చర్యలు తప్పవు
- సమీక్షా సమావేశంలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి
- లాంగ్ స్టాండింగ్ లో ఉన్న వారికి స్థానచలనం కల్పించాలని అధికారులకు ఆదేశం
- పాల్గొన్న కలెక్టర్, సబ్ కలెక్టర్



**నిజామాబాద్, డిసెంబర్ 24( సమయం న్యూస్).** పల్లెల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులు క్రియాశీలక పాత్ర పోషించాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి సూచించారు. బోధన్ పట్టణంలోని లయన్స్ భవన్ లో బుధవారం బోధన్ నియోజకవర్గ స్థాయి పంచాయతీ కార్యదర్శుల పనితీరు, విధులు, బాధ్యతల నిర్వహణపై సమీక్షా సమావేశం జరిగింది. ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేయగా, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, సబ్ కలెక్టర్ వికాస్ మహతో తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, పల్లెల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా పల్లెల ప్రగతి కోసం పంచాయతీ కార్యదర్శులు అంకిత భావంతో కృషి చేయాలని అన్నారు. అలసత్వ వైఖరిని ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, గ్రామ పంచాయతీకి సరిపడా నిధులు సమకూర్చుకున్నప్పుడే ప్రజలకు ఉపయుక్తంగా ఉండేలా మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. సుదీర్ఘ కాలం నుంచి పన్నులు చెల్లించని వారికి నోటీసులు జారీ చేసి, నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్చి నెలాఖరు నాటికి అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో నూటికి నూరు శాతం పన్ను వసూళ్లు జరగాలని అన్నారు. పన్ను వసూళ్లలో వెనుకబడి ఉన్న గ్రామ పంచాయతీల కార్యదర్శులకు నోటీసులు జారీ చేసి వివరణ కోరాలని డీ.పీ.ఓ ను ఆదేశించారు. సుదీర్ఘ కాలం నుంచి ఒకేచోట విధులు నిర్వర్తిస్తున్న వారికి స్థాన చలనాలు కల్పిస్తూ, పారదర్శకంగా బదిలీలు చేపట్టాలని సూచించారు. పనితీరు సక్రమంగా లేని వారిని ఎంతమాత్రం ఉపేక్షించకూడదని అన్నారు. స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతంగా, బాధ్యతాయుతంగా సేవలు అందించాలని సూచించారు. ప్రతి పల్లెలో స్పష్టమైన మార్పు కనిపించేలా కార్యదర్శులు పని చేయాలన్నారు. ప్రజలకు కనీస మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. ముఖ్యంగా వీధి దీపాలు, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, మురుగు కాల్వలు క్రమం తప్పకుండా శుభ్రం చేయించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామాల్లో పరిశుభ్రతతో కూడిన ఆహ్లాదకర వాతావరణం నెలకొనేలా పచ్చదనాన్ని పెంపొందించాలని, ప్రజల ఆరోగ్యాల పరిరక్షణకు పాటుపడాలని హితవు పలికారు. క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తూ, అందరితో సమన్వయాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చొరవ చూపాలని, పల్లెల సమగ్ర అభివృద్ధికి నిర్దిష్ట ప్రణాళికలు రూపొందించుకుని తదనుగుణంగా కార్యాచరణతో ముందుకెళ్లాలని మార్గనిర్దేశం చేశారు. సకాలంలో అనుమతులు మంజూరు చేస్తూ, ఆదాయ వనరుల పెంపుపై దృష్టి సారించాలని సూచించారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, సమీక్షా సమావేశానికి గైర్హాజర్ అయిన కార్యదర్శుల గురించి వాకబు చేశారు. ముందస్తు అనుమతి తీసుకోకుండా సమీక్షకు హాజరు కాని వారిపై చర్యలు తీసుకోవాలని డీపీఓ ను ఆదేశించారు. ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు వంద శాతం పన్ను వసూళ్లు జరగాలని స్పష్టం చేశారు. పన్ను వసూళ్ల వివరాలను వెంటదివెంట ఆన్లైన్లో పొందుపర్చాలని అన్నారు. పన్ను వసూళ్ల ప్రగతిని తాను స్వయంగా సమీక్షిస్తానని, నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. సమీక్షా సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, బోధన్ డీఎల్పీఓ నాగరాజు, ఆయా మండలాల ఎంపీడీఓలు, ఎంపీఓలు, పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు పై సమీక్ష

### - రైతుల ఖాతాలో బోనస్ డబ్బులు జమ



**మహబూబ్ నగర్ డిసెంబర్24( సమయం న్యూస్) :** ఖరీఫ్ 2025-26 సీజన్లో కొనసాగుతున్న వరి కొనుగోళ్లపై సంబంధిత లైన్ డిపార్ట్మెంట్లు (ప్రొక్యూరింగ్ ఏజెన్సీలు)తో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయం వి.సి కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించి సమీక్షించారు. సమావేశంలో మిల్లుల్లో వరి అన్లోడింగ్ స్థితి, ఎంఎస్పీ చెల్లింపులు, ట్యాబ్ ఎంట్రీలు, PCSAP నమోదు, బోనస్ చెల్లింపుల వివరాలు మరియు రబీ 2024-25కు సంబంధించిన CMR డెలివరీలను సమీక్షించారు. రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా ట్యాబ్ ఎంట్రీలను తక్షణమే వేగవంతం చేయాలని, కొనుగోళ్లు మరియు ఆన్లైన్ ఎంట్రీల మధ్య ఉన్న గ్యాప్ను మూడు (3) రోజుల్లో తగ్గించాలని ప్రొక్యూరింగ్ ఏజెన్సీలకు ఆదేశించారు. ప్రస్తుతం కొనుగోలు చివరి దశలో ఉన్నందున, ఎటువంటి ప్రతికూల ఫిర్యాదులు రాకుండా అన్ని సంబంధిత శాఖలు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే PCSAP పోర్టల్లో అవసరమైన పత్రాలను వెంటనే అప్లోడ్ చేయాలని ఆదేశించారు. FCIగోదాముల్లో తగినంత స్థలం అందుబాటులో ఉన్నందున, పెండింగ్లో ఉన్న CMRను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని మిల్లర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం వరకు మొత్తం 1,21,577 మెట్రిక్ టన్నులు వరి 23,451 మంది రైతుల నుండి కొనుగోలు చేయబడింది. దీనికి సంబంధించిన మొత్తం విలువ సుమారు రూ. 290 కోట్లు కాగా, 20,288 మంది రైతులకు రూ. 251 కోట్లు ఎంఎస్పీగా చెల్లించబడింది. మిగిలిన రూ. 40 కోట్లు కూడా సమీప రోజుల్లో మిగతా రైతులకు విడుదల చేయనున్నారు. అలాగే, మొత్తం రూ. 32 కోట్ల బోనస్లోగా 7,971 మంది రైతులకు రూ. 21.95 కోట్లు ఇప్పటికే చెల్లించబడగా, మిగిలిన 4,068 మంది రైతులకు రూ. 10.15 కోట్లు బోనస్ను త్వరలోనే విడుదల చేయనున్నారని చెప్పడం జరిగింది. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, DMCS, DCSO, DRDO, DCO, DAO, DMO, DTs and మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు హాజరువడం జరిగింది.

# మీ డబ్బు - మీ హక్కుపై కలెక్టరేట్ లో అవగాహన కార్యక్రమం



**అదిలాబాద్ డిసెంబర్24( సమయం న్యూస్) :** బ్యాంకుల్లో ఖాతాలు తెరిచి, వివిధ కారణాల వల్ల పది సంవత్సరాలుగా లావాదేవీలు జరగని ఖాతాల్లోని సొమ్మును ఖాతాదారులు లేదా వారి వారసులకు అందించే దిశగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టిందని ఎమ్మెల్యే పాయల శంకర్ తెలిపారు. బుధవారం ఆదిలాబాద్ కలెక్టర్ సమావేశ మందిరంలో "మీ డబ్బు - మీ హక్కు" అనే అంశంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆర్బీఐ సూచనల మేరకు లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆధ్వర్యంలో అన్క్లెయిమ్డ్ డిపాజిట్స్ పై చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వివిధ బ్యాంకుల్లో సుమారు రూ.29 కోట్ల విలువైన డిపాజిట్లు పెండింగ్లో ఉన్నాయని వివరించారు. ఈ సందర్భంగా కొందరు ఖాతాదారులు/వారసులు క్లెయిమ్ చేయగా, బ్యాంకుల వారీగా నగదును ఎమ్మెల్యే పాయల శంకర్, అదనపు కలెక్టర్ శ్యామల దేవి చేతుల మీదుగా అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, గతంలో ఖాతాలు తెరిచి పది సంవత్సరాల పాటు ఎలాంటి లావాదేవీలు లేని ఖాతాలను బ్యాంక్ అధికారులు గుర్తించారన్నారు. ప్రజల సొమ్ము ప్రజలకే చేరేలా ఆర్బీఐ 'ఉద్గామ్' (%ఖణ+ూవీ%) యాప్ ద్వారా సులభమైన విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. సరైన అవగాహన లేక నామినీలు తెలియక ఖాతాల్లో డబ్బు అలాగే ఉండిపోయిందని చెప్పారు. ఉద్గామ్ యాప్ ద్వారా వివరాలు తెలుసుకుని, సంబంధిత బ్యాంకులను సంప్రదించి అవసరమైన పత్రాలు సమర్పిస్తే నగదును పొందవచ్చని సూచించారు. ఈ విషయంపై బ్యాంక్ సిబ్బంది, అధికారులు, మహిళా సంఘాలు విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. అదనపు కలెక్టర్ శ్యామల దేవి మాట్లాడుతూ, ఫైనాన్షియల్ రంగంలో క్లెయిమ్ చేయని ఆస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు ఆర్బీఐ మార్గదర్శకాల మేరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పది సంవత్సరాలుగా లావాదేవీలు లేని ఖాతాలను గుర్తించి, అందులోని డబ్బును ఖాతాదారుల వారసులకు అందించేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించేందుకు డీఆర్డీఓ, ఎస్హెచ్జీ గ్రూపుల ద్వారా కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. గత నెల రోజులుగా లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, ప్రజలు ఉద్గామ్ యాప్ ద్వారా అన్క్లెయిమ్డ్ డిపాజిట్ల వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, లీడ్ బ్యాంక్ మేనేజర్ ఉత్పాల్ కుమార్ దాస్, ఆర్బీఐ రాష్ట్ర అధికారి దామోదర్, ఎస్బీఐ చీఫ్ మేనేజర్ చంద్రశేఖర్, డీఆర్డీఓ, జడ్పీ సీఈఓ రవీందర్ రాథోడ్, డీఎంహెచ్ నరేందర్ రాథోడ్, వివిధ బ్యాంకుల మేనేజర్లు, సిబ్బంది, ఖాతాదారులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# సజ్జాపూర్ ఘటనపై ఎస్సీ, ఎస్టీ కమిషన్ విచారణ



**సంగారెడ్డి, డిసెంబర్ 24( సమయం న్యూస్).** కోహిర్ మండలం సజ్జాపూర్ గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న ఎస్సీ కుటుంబంపై దాడి ఘటనపై తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిషన్ సభ్యులు రాంబాబు బుధవారం గ్రామాన్ని సందర్శించి సంఘటనపై సమగ్ర విచారణ చేపట్టారు.సజ్జాపూర్ గ్రామానికి చెందిన బేగరి రాములు ఇంటి షెడ్డు కూల్చివేసిన ఘటనపై బాధిత కుటుంబాన్ని కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనను పూర్తిగా అగ్రవర్ణాల దాడిగానే భావిస్తున్నామని కమిషన్ చైర్మన్ పేర్కొన్నారు.బాధితులకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ ఘటనపై ఇప్పటికే ఆరుగురిపై కేసులు నమోదు అయ్యాయని పోలీసు అధికారులు తమకు తెలిపారని అన్నారు.బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని, చట్టప్రకారం తప్పనిసరిగా శిక్ష పడేలా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను, జిల్లా యంత్రాంగాన్ని కమిషన్ ఆదేశించింది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గ్రామంలో శాంతి భద్రతలు కట్టుదిట్టం చేయాలనిఅధికారులకు ఆయన సూచించారు.ఈ ఘటనను ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని, సామాజిక సమానత్వాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని స్పష్టం చేశారు.గ్రామాలలో నివసించే ప్రతి ఒక్కరూ అన్నదమ్ముల్లా కలిసి మెలిసి, శాంతియుత వాతావరణంలో జీవించాలని కమిషన్ చైర్మన్ కోరారు.

ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, ఈనెల 30వ తేదీన సజ్జాపూర్ గ్రామంలో సివిల్ రైట్స్ డేను అధికారికంగానిర్వహించాలని జిల్లాయంత్రాంగాన్ని ఆదేశించారు. సివిల్ హక్కుల ప్రాముఖ్యతపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా సామాజిక సమానత్వం, న్యాయ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం పెరగాలని తెలిపారు.అంతకుముందు కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు రాంబాబు, కోహిర్ మండల కేంద్రంలోని సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న బాలుర, బాలికల వసతి గృహాలను ఆకస్మికంగా సందర్శించారు. వసతి గృహాల పరిసర ప్రాంతాలను పరిశీలించి, భద్రత దృష్ట్యా కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందుతున్నదీ లేదీ వివరంగా ఆరా తీశారు. మెనూ ప్రకారమే భోజనం అందిస్తున్నట్లు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. చదువుపై దృష్టి సారించి, పదో తరగతిలో జిల్లాకు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు ప్రోత్సాహం అందించారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మెరుగైన వసతి సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం జరగకూడదన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో అన్ని మౌలిక వసతులు సమకూర్చాలని అధికారులకు సూచించారు.అనంతరం కోహిర్ మండలంలోని శ్రీ సిద్ధి వినాయక ఆలయాన్ని కమిషన్ చైర్మన్, సభ్యులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు రాంబాబుకు అధికారిక లాంఛనాలతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ... సమాజంలో సమానత్వం, న్యాయం, సామరస్యాన్ని కాపాడటమే ఎస్సీ, ఎస్టీ కమిషన్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణకు కమిషన్ ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీసీఈఓ ,ఇంచార్జ్ డిపిఓ జానకిరెడ్డి,సహాయ సాంఘిక సంక్షేమ అధికారి శ్రీనివాస్, రెవెన్యూ శాఖ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, షెడ్యూల్ కులాల సంఘం నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలోని 12,706 గ్రామ పంచాయతీలకు ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి శుభవార్తను అందించారు.

ముఖ్యమంత్రి ప్రత్యేక నిధి నుంచి గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం స్పెషల్ డెవల ప్మెంట్ ఫండ్ కింద అదనంగా నిధులు అందిస్తామని ప్రకటించారు. మేజర్ గ్రామ పంచాయతీలకు 10 లక్షల చొప్పున, చిన్న గ్రామ పంచాయతీలకు 5 లక్షల రూపాయల చొప్పున స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్గా నిధులు ఇందజేస్తామని చెప్పారు.

✓ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులకు ఈ నిధులు అదనమని స్పష్టం చేశారు. నూతన సంవత్సరంలో ఈ ప్రత్యేక నిధులను అందజేస్తామని తెలిపారు.

✓ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా గ్రామ సర్పంచులకు ప్రజల్లో గౌరవం, మర్యాద పెంచుతుందని చెప్పారు. గ్రామ సభలు పెట్టుకుని అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, గ్రామాల్లో ప్రజలకు ఇచ్చిన మాటలను నిలబెట్టుకోవడానికి దీర్ఘ కాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.

✓ కొడంగల్ శాసనసభ నియోజకవర్గంలో కొత్తగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్ల కోసం కోస్గీ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. కొత్తగా ఎన్నికైన గ్రామ పంచాయతీ ప్రతినిధులను ముఖ్యమంత్రి గారు సత్కరించి అభినందనలు తెలియజేశారు.

✓ ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, కొత్తగా ఎన్నికైన గ్రామ పంచాయతీ ప్రజా ప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. "ప్రభుత్వం సర్పంచులకు అండగా నిలుస్తుంది. మార్చి 31 లోపు గ్రామ పంచాయతీలకు రావలసిన 3 వేల కోట్ల రూపాయలను తెప్పించే బాధ్యత తీసుకుంటా. గ్రామ సభలు పెట్టుకుని కార్యాచరణ రూపొందించుకుని అభివృద్ధి సాధించుకోవాలి.

✓ ఎన్నికలు ముగిసాయి. పార్టీలు పంథాలు ఎన్నికల సమయంలోనే. ప్రతి పౌరుడు మన కుటుంబ సభ్యుడే. ఎవరి పట్ల వివక్ష చూపరాదు. చెబితే వినలేదనో, ఎన్నికల్లో పోటీ చేశారనో ప్రత్యర్థులు గెలిచారనో కారణంగా వివక్ష చూపించరాదు. చిన్న చిన్న అభిప్రాయబేధాలు ఉంటే పక్కన పెట్టాలి.

✓ రాష్ట్రంలో పడావు పెట్టిన ప్రాజెక్టులను ఒక్కొక్కటిగా ప్రారంభిస్తున్నాం. అనుమతులు సాధిస్తున్నాం. గత ప్రభుత్వంలో చేసిన 8 లక్షల కోట్ల అప్పులున్నాయి. ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కరిస్తున్నాం. బీమా, నెట్టెంపాడు, కోయిల్సాగర్, ఎస్ఎల్బీసీ, పాలమూరు - రంగారెడ్డి, మక్తల్ - నారాయణపేట ప్రాజెక్టులేవీ గత పదేళ్లలో పూర్తి చేయలేదు. చుక్క నీరివ్వలేదు. వాటన్నింటినీ చేపడుతాం.

✓ చదువు ఒక్కటే నిరుపేదల జీవితాలను మార్చగలదు. అందుకే వచ్చే విద్యా సంవత్సరం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ బడుల్లో ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం అందించే కార్యక్రమం చేపట్టబోతున్నాం. పేదలకు నాణ్యమైన విద్య, ఉన్నత ప్రమాణాలు కల్పించినప్పుడే మంచి ఫలితాలు సాధిస్తారు.

✓ప్రజలు ఆశీర్వదించి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్నాం. గతంలో ఎప్పుడూ లేని విధంగా రాష్ట్రంలో అర్హులైన వారందరికీ కొత్తగా రేషన్ కార్డులు ఇచ్చాం. ఇంకా ఎవరికైనా రాకపోతే సర్పంచులు ఇళ్లిళ్లు తిరిగి తేల్చితే ఇంకా రేషన్ కార్డులు రానివారికి ఇప్పించే బాధ్యత ప్రభుత్వానిది.

✓ అర్హులైన ప్రతి పేద వాడికి సన్నబియ్యం అందాలి. రాష్ట్రంలో 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం. ఇంకా ఎవరికైనా రాకపోతే అందరికీ ఇచ్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా 200 యూనిట్లలోపు వాడుకున్న వారికి ఉచిత విద్యుత్ అందకపోతే ఆ కుటుంబాల పేర్లను కూడా రాసుకోండి.

✓ రాష్ట్రంలో 69 లక్షల మంది రైతులకు రైతు భరోసా అందించాం. ఇంకా ఎవరికైనా ఆ జాబితాలో పేర్లు రాకపోతే వారి పేర్లను కూడా నమోదు చేయండి. ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. ఎవరైనా ఎక్కడైనా ప్రయాణం చేసినప్పుడు డబ్బు అడిగితే చెప్పండి.

✓ తెలంగాణ ఆడబిడ్డలు కోటిమందికి కోటి ఇందిరమ్మ చీరలను సారెగా అందించాలని నిర్ణయించాం. రాష్ట్రంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడబిడ్డకు చీర అందాలి. ఎవరికైనా అందకపోతే సర్పంచులు స్వయంగా వారి పేర్లను నమోదు చేయాలి. ప్రతి ఇంటికీ చీర చేయాల్సిందే.

✓ ప్రతి తండాకు, గ్రామానికి రోడ్లు, బడి, గుడి, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే కాకుండా పిల్లల భవిష్యత్తు కోసం నాణ్యమైన చదువులు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడానికి కొడంగల్ను ఒక పెద్ద పారిశ్రామికవాడగా అభివృద్ధి చేసుకుంటున్నాం. కొడంగల్ను దేశానికి ఒక మాడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం.

✓ జూనియర్, డిగ్రీ, అగ్రికల్చర్, మెడికల్ కాలేజీలతో పాటు సైనిక్ స్కూల్ ను ఏర్పాటు చేస్తున్నాం. మొత్తంగా 250 ఎకరాల్లో కొడంగల్ను ఎడ్యుకేషన్ హబ్గా తీర్చిదిద్దబోతున్నాం. కక్ష సాధింపు రాజకీయాలు చేయం. కష్టాన్ని నమ్ముకున్నాం.

✓ కొడంగల్ శాసనసభ నియోజకవర్గంలో 180 గ్రామ పంచాయతీల్లో ప్రజల తీర్పును గౌరవించి ఎన్నికైన గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లను ప్రత్యక్షంగా కలవాలని, అభినందించాలని, వారు తిరిగి గ్రామాలకు వెళ్లి ప్రజల విశ్వాసాన్ని, నమ్మకాన్ని నిలబెట్టుకుని ప్రజా సేవ చేయాలని ఈ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నాం.

✓ తెలంగాణ రాష్ట్రానికి కొడంగల్ను ఆదర్శవంతమైన నియోజకవర్గంగా నిలబెట్టినందుకు అందరికీ మనస్ఫూర్తిగా అభినందనలు. కొడంగల్ ప్రజలు నిండుమనసుతో ఆశీర్వదించి గుండెల్లో పెట్టుకుని భుజాలపై మోసినందునే ఈరోజు ముఖ్యమంత్రిని కాగలిగాను." అని అన్నారు.

✓ ఈ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి వాకిటి శ్రీహరి గారితో పాటు జిల్లా ప్రజాప్రతినిధులు, కొత్తగా ఎన్నికైన నియోజకవర్గంలోని గ్రామ సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డుమెంబర్లతో పాటు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతన్నలకి అండగా..జిల్లా యంత్రాంగం

- వేగవంతం గా కొనుగోళ్లు .. నిరంతర పర్యవేక్షణ, తనిఖీ లు
- గత ఖరీఫ్ రికార్డ్ బ్రేక్ ..జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్
- ధాన్యం కొనుగోళ్లు ప్రక్రియ అంటే ఒక సవాల్, సమస్యలతో కూడుకున్న ప్రక్రియ...
- కానీ...జనగాం జిల్లా లో ఈ ప్రక్రియ చాలా సాఫీగా, సజావుగా, వేగవంతం గా సాగుతుంది..



**జనగాం డిసెంబర్24( సమయం న్యూస్) :**ఎందుకంటె... అధికారుల నిరంతర పర్యవేక్షణ, ఆధునిక సౌకర్యాల వినియోగం, వెను వెంటనే సమస్య ల పరిష్కారం,తేమ శాతం పరిశీలన, ఏరోజు వచ్చిన దాన్యాన్ని అదే రోజు తూకం వేయించడం, ట్యాబ్ ఎంట్రీ చేపించి... డబ్బులు వెంటనే జమ చేయడం వంటివి చేయడమే ఇందుకు ఉదాహరణ...ఏ సీజన్ కు ఆ సీజన్ లో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పక్కా కార్యాచరణ వల్ల జిల్లా లో ఇప్పటి వరకు జరిగిన కొనుగోళ్ళ వివరాలు....గత ఖరీఫ్ రికార్డ్ కంటే

ప్రస్తుత ఖరీఫ్ 2025-26 సీజన్లో ఇప్పటివరకు 37,101 మంది రైతుల నుంచి 14,73,608 క్వింటాళ్ళ వరి ధాన్యం కొనుగోలు చేసి మొత్తం 329.74 కోట్ల రూపాయలను నేరుగా రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు

ఇది...గత ఖరీఫ్ 2024-25 సీజన్ కంటే ఎక్కువ అని. ..గత ఖరీఫ్ 2024-25 సీజన్లో మొత్తం 9,10,431 క్వింటాళ్ళ వరి ధాన్యం కొనుగోలు చేసి మొత్తం 211.21 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు.అలాగే ఈ ఖరీఫ్ 2025-26 సీజన్లో సన్న ధాన్యం అమ్మిన రైతులకు బోనస్ రూపేణా ఇప్పటికే 12.01 కోట్లు వారి అకౌంట్లలో జమ అయిందన్నారు. జిల్లాలో ప్రోక్యుర్మేంట్ మొదలైనప్పటినుంచి నేటివరకు కొనుగోలు కేంద్రాలలో కొన్న ప్యాడి వెనువెంటనే ట్యాగ్ చేసిన మిల్లులకు పంపించి, సంబంధిత కొనుగోలు వివరాలు ఏరోజుకారోజు ఆన్లైన్ లో నమోదు చేయడం ద్వారా ఏ జిల్లాలో లేనివిధంగా రైతులకు వేగంగా డబ్బు చెల్లించడంతో రాష్ట్ర స్థాయిలో జనగామ జిల్లా ప్రథమ స్థానంలో ఉందన్నారుకలెక్టర్ ఆదేశాల మేరకు.. నిరంతరం గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులు పర్యవేక్షణ చేస్తూ... ప్రతీ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా, సాఫీగా సాగేలా అధికారులు కృషి చేస్తున్నారు.

# మెదక్ జిల్లాలో చర్చిలలో ఫీస్ట్ సెలబ్రేషన్స్‌కు రూ.34 లక్షలు మంజూరు కలెక్టర్

- జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో నిధులు మంజూరు
- చేసిన ప్రభుత్వం మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ డిసెంబర్24( సమయం న్యూస్( సమయం న్యూస్).:** క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మెదక్ జిల్లాలోని ఆయా చర్చిలలో ఫీస్ట్ సెలబ్రేషన్స్ నిర్వహించుకోవడానికి రూ.34 లక్షలు మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ పండగను పురస్కరించుకొని మెదక్ జిల్లాలోని మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాల్లోని చర్చిలకు సెలబ్రేషన్ నిర్వహించుకోవడానికి ఒక్కో నియోజకవర్గానికి రూ.2 లక్షల చొప్పున రెండు నియోజకవర్గాలకు కలిపి రూ.4 లక్షలు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. అలాగే మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాల్లోని వంద చర్చిలకు ఒక్కో చర్చికి రూ.30 వేల చొప్పున రూ. 30 లక్షలు మంజూరు చేసినట్లు ఆ నిధులను ఆయా చర్చిలకు అందచేసినట్లు కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ప్రభుత్వం అందచేసిన నిధులతో చర్చిలలో ఫీస్ట్ సెలబ్రేషన్స్ నిర్వహించుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ కోరారు.

# కొత్త సంవత్సరం వేడుకలకు మద్యం అమ్మకాలపై ప్రత్యేక ఆదేశాలు

**హైదరాబాద్ డిసెంబర్24( సమయం న్యూస్).:** కొత్త సంవత్సరం వేడుకల సందర్భంగా మద్యం అమ్మకాలపై ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ సి. హరికిరణ్ ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు.డిసెంబరు 31న బార్లు, క్లబ్‌లు, ఈవెంట్ పర్మిషన్ తీసుకున్న నిర్వాహకులు, అలాగే పర్యాటక ప్రాంతాల్లో రాత్రి 1 గంట వరకు మద్యం సేవించేందుకు అనుమతి ఇచ్చారు.అదేవిధంగా ఏ-4 మద్యం దుకాణాలు రాత్రి 12 గంటల వరకు మద్యం అమ్మకాలు నిర్వహించుకోవచ్చని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.శాంతిభద్రతలకు భంగం కలిగితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ శాఖ స్పష్టం చేసింది..

# భారతమాల జాతీయ రహదారి భూసేకరణపై కలెక్టర్ సమీక్ష

**మహబూబ్ నగర్ డిసెంబర్24( సమయం న్యూస్).:** భారతమాల జాతీయ రహదారి భూసేకరణ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నసాగర్, తడికొండ, హస్నాపూర్ గ్రామాలకు చెందిన రైతులతో ఆమె నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.సమావేశానికి హాజరైన పలువురు రైతులు జాతీయ రహదారి కోసం భూములు కోల్పోతే తమ జీవనోపాధి దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల రహదారి అలైన్‌మెంట్‌ను మార్చాలని కలెక్టర్‌ను కోరారు.రైతుల విజ్ఞప్తులకు స్పందించిన కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ భారతమాల జాతీయ రహదారి ప్రాజెక్టు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో చేపట్టిన. ప్రాజెక్టు అని,రైతుల విజ్ఞప్తులను నేషన హైవే అథారిటీ అధికారులకు పంపించనున్నట్లు తెలిపారు. అక్కడ నుండి వచ్చిన ఆదేశాల మేరకు నడచుకుంటామని తెలిపారు భూసర్వేను సజావుగా నిర్వహించేందుకు అధికారులకు సహకరించాలని రైతులను ఆమె కోరారు.అలాగే భూసేకరణకు సంబంధించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులకు తగిన పరిహారం అందిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. భూసేకరణ ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ, రైతుల సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరిస్తామని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, సంబంధిత శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి పరిధిలో పర్యటించిన జలమండలి ఎండీ

- కొత్త రిజర్వాయరు ఎస్టీపీ నిర్మాణ స్థల పరిశీలన
- అధికారులతో సమీక్షించిన ఎండీ అశోక్ రెడ్డి

**హైదరాబాద్ డిసెంబర్24(సమయం న్యూస్).:** జలమండలి ఎండీ అశోక్ రెడ్డి బుధవారం టీఎన్ జీఓ కాలనీ పరిధిలో చేపట్టే కొత్త రిజర్వాయరు, ఎస్టీపీలతో పాటు అభివృద్ధి పనులను పర్యటించి అధికారులతో సమీక్షించారు. మొదటగా టీఎన్ జీ ఓ కాలనీలోగల అందుబాటులో ఉన్న భూమిలో కొత్త రిజర్వాయరు నిర్మాణంపై అధికారులతో సమీక్షించారు. అలాగే నియో పోలీస్ వద్ద ప్రస్తుతం ఉన్న పైపులను ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఓఆర్ ఆర్ వరకు విస్తరించిన ప్రస్తుత పైపు లైను ల అనుసంధానంపై సాధ్యాసాధ్యాలను చర్చించారు.టీఎన్ జీఓ కాలనీ పరిధిలో రానున్న రెండు సంవత్సరాలలో.. కాలనీలో నిర్మించే రిజర్వాయర్ల ద్వారా పంపింగ్ అవసరం లేకుండానే ఆ ప్రాంతాల్లో నీటి సరఫరా చేయవచ్చని అంచనాకు వచ్చారు.అలాగే, రానున్న వేసవిలో గచ్చిబౌలి ప్రాంతాల్లో ట్రాఫిక్ కారణంగా ట్యాంకర్ డెలివరీ ఆలస్యం అవడం.. సమస్యని అధిగమించడానికి కొత్త అదనపు ఫిల్లింగ్ స్టేషన్ లను ఏర్పాటుచేసి.. 24 గంటలు ట్యాంకర్ సరఫరా చేసుకోవాలని అధికారులు సూచించారు.అనంతరం రంగారెడ్డి కాలనీ, సెక్రటేరియట్ కాలనీ, టీఎన్ జీఓ కాలనీ, సమీప ప్రాంతాల నుంచి ఉత్పన్నం అయ్యే మురుగును శుద్ధి చేయడానికి నూతన ఎస్టీపీ నిర్మాణం అవసరం అని భావించారు. అందులో భాగంగా రంగారెడ్డి కాలనీ, ట్రీ పార్క్ ప్రాంతంలో ఎస్టీపీ నిర్మాణానికి ప్రభుత్వం కేటాయించిన స్థలంలో శుద్ధిచేసి, రక్షణ చర్యగా.. జలమండలి సైన్ బోర్డు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జీఎం కృష్ణ, డీ జీ ఎం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 30న జాబ్ మేళా నిర్వహణ

- జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్

**పెద్దపల్లి ,డిసెంబర్ -24( సమయం న్యూస్).:** జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు అపోలో ఫార్మసీ సంస్థ, హైదరాబాద్ లో ఉద్యోగాలు కల్పించుటకు డిసెంబర్ 30న మంగళవారం రోజున రూమ్ నెంబర్ 233 నూతన కలెక్టర్ భవన సముదాయంలో గల జిల్లా ఉపాధి కార్యాలయం లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.అపోలో ఫార్మసీ సంస్థ, హైదరాబాద్ లో ఫార్మసిస్ట్, ట్రైనీ ఫార్మసిస్ట్, ఫార్మసీ అసిస్టెంట్ , రిటైల్ ట్రైన్ మొత్తం 100 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఫార్మసిస్ట్, ట్రైనీ ఫార్మసిస్ట్ పోస్టులకు బీ ఫార్మసీ ,ఎం ఫార్మసీ లేదా ఫార్మసీ డిప్లమా చేసినవారు, ఫార్మసీ అసిస్టెంట్, రిటైల్ ట్రైన్ అసోసియేట్ పోస్టులకు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 18-35 లోపు ఉండాలని, తెలిపారు. ఆసక్తి ఉన్నవారు డిసెంబర్ 30న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో Room No. 233 నూతన కలెక్టర్ భవన సముదాయంలో, పెద్దకాల్వల పెద్దపల్లి మొదటి అంతస్థులో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8985336947, 8121262441 ఫోన్ నెంబర్ లో నందు సంప్రదించాలని జిల్లా ఉపాధికల్పనాధికారి ఎం.రాజశేఖర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## డి ఆర్ సి సి నిర్వాహకులు పొడి చెత్తను స్వీకరించాలి

- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్
- 57,59 డివిజన్ లలో శానిటేషన్ తనిఖీలు.





**వరంగల్ డిసెంబర్24( సమయం న్యూస్).:** డి ఆర్ సి సి నిర్వాహకులు పొడి చెత్తను స్వీకరించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. శానిటేషన్ తనిఖీల్లో భాగం గా కమిషనర్ బుధవారం హన్మకొండ పరిధి లోని 57, 59 డివిజన్ లలో ప్రత్యక్షం గా శానిటేషన్ తీరును పరిశీలించి సమర్ధవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ 57వ డివిజన్ లో రెగ్యులర్ సానిటేషన్ పరిశీలనలు జరిపారు అనంతరం 59 వ డివిజన్ లో పర్యటించి ఇట్టి డివిజన్ కు సంబంధించిన స్వచ్ఛ ఆటో లన్ని భవాని నగర్ వాటర్ ట్యాంక్ వద్ద కు తీసుకువచ్చి తడి పొడి చెత్తను వేరు చేయాలని ప్రతి గృహం నుడి తడి పొడి చెత్త ను వేరుగా సేకరించాలని డి ఆర్ సి సి కేంద్రం ఇక్కడే ఉన్నందున పొడి చెత్తను డి ఆర్ సి సి నిర్వాహకులు స్వీకరించాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి సానిటరీ సూపర్ వైజర్ నరేందర్ సానిటరీ ఇన్స్పెక్టర్ ఇస్రమ్ శ్రీను ఆస్కి ప్రతినిధి రాజ్ మోహన్ వావ్ ప్రతినిధి పవన్ తదితరులు పాల్గొన్నారు

## కార్యాలయ పని వేళల్లో మద్యం సేవించి అసభ్యంగా ప్రవర్తించిన చివ్వేంల పి హెచ్ సి సి హెచ్ ఓ ఏ. వెంకటేశ్వర్లు సస్పెండ్

**- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.**

**సూర్యాపేట డిసెంబర్24( సమయం న్యూస్).:** కార్యాలయ పని వేళల్లో మద్యం సేవించడమే కాకుండా, మహిళ ఆరోగ్య కార్యకర్త ,మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించినందుకు గాను, సూర్యపేట జిల్లా, చివ్వేంల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఏ. వెంకటేశ్వర్లను తక్షణమే విధులనుండి సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పి. వెంకటరమణను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పి.వెంకట రమణ చివ్వేంల సిహెచ్ఓ వెంకటేశ్వర్లును తక్షణమే విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు బుధవారం తెలిపారు. చివ్వేంల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో సిహెచ్ ఒ గా విధులు నిర్వహిస్తున్న ఏ. వెంకటేశ్వర్లు బుధవారం ఇదే మండలం గుంపుల తిరుమలగిరి ఆరోగ్య ఉప కేంద్రంలో కార్యాలయ విధుల సమయంలో మద్యం సేవించి మహిళా ఆరోగ్య కార్యకర్తతో పాటు, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించినందున జిల్లా కలెక్టర్ అనుమతితో విధుల నుండి సస్పెండ్ చేసినట్లు తెలిపారు .ఈ సంఘటనపై శాఖా పరమైన విచారణ నిర్వహించి తదుపరి చర్యలు తీసుకొనున్నట్లు ఆయన వెల్లడించారు.

## కేజీబీవీ మొగుళ్లపల్లిలో వీర్ బాల్ దివాస్ వ్యాసరచన పోటీలు





**మొగుళ్ళ పల్లి డిసెంబర్24( సమయం న్యూస్).:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మొగుళ్లపల్లి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ (కేజీబీవీ) హై స్కూల్లో లివీర్ బాల్ దివాస్ 26 డిసెంబర్ ని పురస్కరించుకొనిలి ప్రత్యేకంగా వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మ గారి ఆదేశాల మేరకు, జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి మల్లీశ్వరి సూచనలతో ఈ కార్యక్రమం జరిగింది. కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ చైతన్య వీర్ బాల్ దివాస్ యొక్క చారిత్రక ప్రాధాన్యతను విద్యార్థినిలకు తెలియజేయడం, బాలికలలో ధైర్యం, దేశభక్తి, త్యాగ భావనలను పెంపొందించడమే లక్ష్యంగా ఈ పోటీలు నిర్వహించడం జరిగింది అని తెలిపారు. మహిళ సాధికారత కో ఆర్డినటర్ క్రిష్ణ మాట్లాడుతూపోటీల్లో విద్యార్థినిలు ఉత్సాహంగా పాల్గొనాలని, దేశసేవ, విద్య విలువ, మహిళా సాధికారత, భేటీ బచావో భేటీ పడావో వంటి వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమం విద్యార్థినీలలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో కీలకంగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకురాలు శ్రీమతి జమున, మహిళా సాధికారత సిబ్బంది సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బయోగ్యాస్ ప్లాంట్లకు వెంటనే మరమ్మతులు పూర్తి చేయండి

- నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి
- బాల సముద్రం, ప్రధాన కార్యాలయం లో గల బయోగ్యాస్ ప్లాంట్ల పరిశీలన...
- హార్టికల్చర్ అధికారులతో సమావేశం నిర్వహణ.....



**వరంగల్ డిసెంబర్24( సమయం న్యూస్) :** బయోగ్యాస్ ప్లాంట్ లకు వెంటనే మరమ్మతులు చేపట్టి పూర్తి చేయాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం లో బయో గ్యాస్ ప్లాంట్ తో పాటు బాల సముద్రం లో బల్దియా నిర్వహిస్తున్న బయోగ్యాస్ ప్లాంట్ లను మేయర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి సమర్థవంతం గా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ బయో గ్యాస్ ప్లాంట్ లు పని చేయడం లేదని వెంటనే సమస్యను గుర్తించి రెండు ప్లాంట్ లకు మరమత్తులు పూర్తి చేసి వినియోగం లోకి తీసుకురావాలని అన్నారు. అంతకుముందు మేయర్ ఛాంబర్ లో హార్టికల్టర్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో మేయర్ పాల్గొని అధికారులకు తగు సూచనలు చేస్తూ మీడియన్ లలో హై టెన్షన్ కేబుల్స్ ఉ ఒడే ప్రాంతం లో ఏపుగా పెరిగే మొక్కలను నాటకుండా చూడాలని సెంట్రల్ మీడియన్ ల నిర్వహణ పక్కా గా ఉ ఒడాలని, హరిత హారం ను దృష్టిలో ఉంచుకొని ఇప్పటి నుండే ప్రణాళిక బద్ధం గా మొక్కల పెంపకం చేపట్టాలని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి సి హెచ్ ఓ రమేష్ హెచ్ ఓ లక్ష్మారెడ్డి ఈ ఈ లు మహేందర్ సానిటరీ సూపర్ వైజర్ భాస్కర్ గోల్కొండ శ్రీను ఏ ఈ సంతోష్ కుమార్ తో పాటు హార్టికల్టర్ అసిస్టెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుడు కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు రసీదు తీసుకోవాలి.

- అదనపు కలెక్టర్ డి.వేణు
- వస్తువుల కొనుగోలు సమయంలో వస్తువు ధర, నాణ్యతను పరిశీలించాలి
- జాతీయ వినియోగదారుల దినోత్సవం వేడుకలలో పాల్గొన్న అదనపు కలెక్టర్

**పెద్దపల్లి, డిసెంబర్ -24( సమయం న్యూస్).:** వినియోగ దారుడు కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు రసీదు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. బుధవారం జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ డి.వేణు జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, వినియోగదారులు కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు తప్పకుండా రసీదు తీసుకోవాలని సూచించారు. మార్కెట్లో ఎటువంటి వస్తువు కొన్న అప్రమత్తంగా ఉండాలని, తమకు ఎదురైన సమస్యలను కన్స్యూమర్ ఫోరం దృష్టికి తీసుకు వెళ్లాలని అదనపు కలెక్టర్ తెలిపారు. మనం చెల్లించిన మొత్తానికి నాణ్యమైన వస్తువులను పొందడం వినియోగ దారుల హక్కు అని, వినియోగదారులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉంటే నష్ట పోకుండా ముందు జాగ్రత్త పడవచ్చునని తెలిపారు. వినియోగదారులు కొనుగోలు చేసే ప్రతి వస్తువు యొక్క నాణ్యతను పరిశీలిం చాలని, ప్రకటనలకు ఆకర్షితులై మోసపోకూడదని, తప్పనిసరిగా సరి అయిన బిల్లు తీసుకోవాలని, జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. మనం జాగ్రత్తగా లేకుంటేనే అవతలి వ్యక్తి మోసం చేయడానికి ఎక్కువగా అవకాశం ఉన్నదని, కొంటున్న ప్రతి వస్తువుపై ముందుగానే అవగాహన కలిగి, నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్న వాటిని ఎంపిక చేసుకోవాలని, జాగ్రత్తలు పాటించి మోసపోయిన సందర్భంలో అట్టి వస్తువు, సేవలపై వినియోగదారుల రక్షణ చట్టం ప్రకారం పరిష్కారం పొందవచ్చని సూచించారు. ఏదైనా వస్తువు కొనుగోలు చేసినప్పుడు నాణ్యత లేదనో, ధర ఎక్కువగా తీసుకున్నారనో, ముగింపు తేదీ గడిచిందనో, తూకంలో తేడా ఉందని నిర్ధారణకు వచ్చినప్పుడు జిల్లా కేంద్రంలో ఉ ఒడే వినియోగదారుల ఫోరంలో నేరుగా ఫిర్యాదు చేయాలన్నారు. ఈ సంవత్సరం ఏర్పాటుచేసిన డిజిటల్ న్యాయవ్యవస్థ ద్వారా సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతున్నాయని, వినియో గదారుల న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారుఈ సమావేశంలో జాతీయ వినియోగదారుల ఫోరం అధ్యక్షులు కే ప్రకాష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేతన సోనీ, పౌర సరఫరాల శాఖ అధికారి కే. శ్రీనాథ్ , స్టేట్ లీగల్ సెల్ అధ్యక్షులు వరలక్ష్మి, ఫుడ్ ఇన్స్పెక్టర్ అరవింద్, వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## వీకెండ్ డెస్టినేషన్ గా ఉమ్మడి వరంగల్, మహబూబాబాద్ జిల్లా.

**పర్యాటక బ్రోచర్ ఆవిష్కరించిన**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,**



**మహబూబాబాద్ డిసెంబర్24( సమయం న్యూస్).:** రాజధాని హైదరాబాద్ నుంచి రెండు, మూడు గంటల ప్రయాణంలోనే చారిత్రక కట్టడాలు, సాంస్కృతిక వైభవం, అభయారణ్యాలను ఆస్వాదించాలంటే ఉమ్మడి వరంగల్, మహబూబాబాద్ ను సందర్శించాల్సిందే. కాకతీయుల చరిత్రకు సజీవ సాక్ష్యాలుగా నిలిచిన, యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప, వేయి స్తంభాల ఆలయం, ఖిలా వరంగల్, భద్రకాళి ఆలయం, ఘనపురం కోటగుళ్లు, లక్నవరం సరస్సు , పాకాల సరస్సు,భోగత జలపాతం, మేడారం జాతర, ఏటూరునాగరం, తాడ్వాయి అభయారణ్యాలు, మహబూబాబాద్ జిల్లా పరిధి లోని బయ్యారం పెద్ద చెరువు, భీముని పాదం, కురవి, తలపూసపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి, ఇనుగుర్తి, దేవాలయం, ఏడు బావులు, అద్భుతమైన చెరువులు, అడ్వెంచర్ ,స్పిరిచువల్, పురాతనమైన దేవాలయాలు, హెరిటేజ్ వాటర్ బాడీస్, తదితర పర్యటక ప్రదేశాలు గుహలు దేశ, విదేశీ పర్యాటకులు ఇష్ట పడే ప్రాంతాలు చాలా ఉన్నాయి. సాహస క్రీడల ప్రాంతాలు, చరిత్రక లోకల్ ఫుడ్ వరంగల్ కు ప్రత్యేకంగా గుర్తింపు ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో వివిధ జిల్లాల్లోని పర్యాటక ప్రాంతాల పరిచయంలో భాగంగా 100 ప్రదేశాలను ‘వీకెండ్ డెస్టినేషన్లు’గా మార్చేందుకు పర్యాటక అభివృద్ధి సంస్థ సరికొత్త ప్రయత్నాన్ని ప్రారంభించింది. ఇప్పటికి అంతగా వెలుగులోకి రానివి ఈ జాబితాలో చేరుస్తోంది. ఆయా ప్రాంతాలకు హైదరాబాద్ తో పాటు జిల్లాల నుం పర్యాటకుల్ని పెంచాలన్నది ప్రధాన లక్ష్యం.

వీకెండ్ ట్రిప్ ప్లాన్స్....వీకెండ్ ట్రిప్ లపై ఆసక్తి ఉన్నవారు హైదరాబాద్లోనే సుమారు 10 లక్షల మంది ఉంటారని పర్యాటక సంస్థ అంచనా వేసింది. ప్రధానంగా ఐటీ ఉద్యోగులతోపాటు వర్సిటీల్లో విద్యార్థులు, పరిశ్రమల్లో పనిచేస్తున్న వారు తమ స్నేహితులు, కుటుంబాలతో ప్రయాణాలకు ఆసక్తి చూపిస్తున్నారని గుర్తించింది. ఈ ‘హైపర్ లోకల్ టూరిస్టు’లను దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్ నుంచి 50-200 కి.మీ. దూరంలో 100 వారాంతపు పర్యాటక ప్రదేశాల సమాచారాన్ని క్రౌడ్ సోర్సింగ్ ద్వారా సేకరిస్తోంది. ప్రధానంగా శని, ఆదివారాలు.. లేదా ఇతర సెలవు రోజుల్లో ఒకట్రెండు రోజులు సరదాగా వెళ్లివచ్చే ప్రదేశాలను ఈ జాబితాలో చేరుస్తోంది. ఆయా ప్రాంతాలకు రోడ్డు కనెక్టివిటీ, సమీపంలోని వసతి సదుపాయాలు.. అడ్వెంచర్, వాటర్ స్పోర్ట్స్, స్థానిక వంటకాలు వంటి పూర్తి సమాచారాన్ని పర్యాటక సంస్థ అధికారులు సేకరిస్తున్నారు.

100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ’ పోటీలకు ఆహ్వానం... రాష్ట్రంలోని అద్భుతమైన పర్యాటక ప్రాంతాలకు ప్రాచుర్యం కల్పించే విధంగా ‘100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ’ పేరుతో పోటీలను నిర్వహిస్తున్నట్లు టూరిజం డెవల ప్మెంట్ కార్పొరేషన్ ఎండీ వల్లూరు క్రాంతి వెల్లడించారు. తెలంగాణలోని పర్యాటక ప్రదేశం స్పష్టంగా కనిపించేలా 3 ఫొటోలు, 60 సెకెన్ల వీడియో, వంద పదాల్లో ప్రత్యేకతను వివరిస్తూ జనవరి 5లోగా ఎంట్రీలను పంపాలని సూచించారు. అందులో హైదరాబాద్ నుంచి కనెక్టివిటీ, వసతి తది తర వివరాలను తెలియజేయాలని సూచించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు వరుసగా రూ.50 వేలు, రూ.30 వేలు, రూ.20 వేలు ఇస్తామన్నారు. పది మందికి కన్సొలేషన్ బహుమతులు అంద జేస్తామన్నారు. సంక్రాంతి రోజున కైట్ ఫెస్టివల్లో బహుమతులను ప్రదానం చేస్తారు.

ఈ పోస్టర్ ఆవిష్కరణ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటకశాఖ అధికారి ఎం.శివాజీ, జిల్లా పౌర సంబంధాల అధికారి పి.రాజేంద్ర ప్రసాద్, టూరిజం ఇన్ఫర్మేషన్ అసిస్టెంట్ కే లోకేశ్వర్, లతో కలిసి పోస్టర్ ఆవిష్కరించారు.

## జిల్లా ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.

**భూపాల పల్లి డిసెంబర్24( సమయం న్యూస్) :** ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని జరుపుకునే క్రిస్మస్ పండుగ క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన పండుగని కలెక్టర్ పేర్కొన్నారు. ఏసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని, ప్రేమను పంచుకోవడం, సేవాభావంతో మానవత్వాన్ని కాపాడుకోవడం ఎలా అన్న విషయాలను క్రీస్తు బోధనలు తెలియచేస్తాయని తెలిపారు. జిల్లా ప్రజలంతా క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకోవాలని, పరస్పర సౌహార్దంతో, శాంతియుత వాతావరణంలో వేడుకలు నిర్వహించాలని సూచించారు. జిల్లా ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని, ప్రజలకు ఏసుక్రీస్తు దీవెనలు ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకాంక్షించారు.



# సెంచరీలతో దుమ్ముదులిపిన కోహ్లీ, రోహిత్ శర్మ



### ప్రారంభమైన విజయ్ హజారే ట్రోఫీ

### పరుగుల వరద పారించిన దిగ్గజాలు



భారత దేశవాళీ వన్డే టోర్నమెంట్ విజయ్ హజారే ట్రోఫీ బుధవారం ఘనంగా ప్రారంభమైంది. తొలి రోజే టీమ్ ఇండియా దిగ్గజాలు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ తమ బ్యాట్‌లతో మైదానంలో పరుగుల వరద పారించారు. ఒకవైపు విరాట్ కోహ్లీ అంతర్జాతీయ స్థాయి మైలురాయిని అధిగమించగా, మరోవైపు రోహిత్ శర్మ తన ట్రేడ్ మార్క్ ఇన్నింగ్స్‌తో అభిమానులను ఉ ర్రూతలూగించారు. ఢిల్లీ తరఫున బరిలోకి దిగిన విరాట్ కోహ్లీ ఆంధ్రప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేశారు. ఈ మ్యాచ్‌లో కేవలం ఒక్క పరుగు తీయడం ద్వారా విరాట్ లిస్ట్-ఎ క్రికెట్‌లో 16,000 పరుగుల చారిత్రక రికార్డు మైలురాయిని చేరుకున్నారు. సచిన్ టెండూల్కర్ తర్వాత ఈ ఘనత సాధించిన రెండో భారతీయ బ్యాట్స్‌మన్‌గా విరాట్ కోహ్లీ చరిత్ర సృష్టించారు. ప్రపంచవ్యాప్తంగా ఈ మైలురాయిని అందుకున్న 9వ ఆటగాడు కోహ్లీ కావడం విశేషం. 299 పరుగుల లక్ష్యఛేదనలో కోహ్లీ కేవలం 83 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశారు. 110 బంతుల్లో 131 పరుగులు చేసి వెనుదిరిగాడు కోహ్లీ. ఈ మ్యాచ్‌లో ఢిల్లీ టీమ్ 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. సిక్కింతో జరిగిన మ్యాచ్‌లో విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడారు. కేవలం 61 బంతుల్లోనే సెంచరీ మార్కును అందుకున్న రోహిత్, మొత్తంగా 94 బంతుల్లో 155 పరుగులు (18 ఫోర్లు, 9 సిక్సర్లు) సాధించి ఔట్ అయ్యారు. 237 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని రోహిత్ తన ఒంటిచేత్తో ఛేదించి ముంబైకి ఘనవిజయాన్ని అందించారు. జైపూర్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో రోహిత్‌ను చూడటానికి వేలాదిగా అభిమానులు తరలివచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఈ మైలురాయిని అందుకున్న 9వ ఆటగాడు కోహ్లీ కావడం విశేషం. 299 పరుగుల లక్ష్యఛేదనలో కోహ్లీ కేవలం 83 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశారు. 110 బంతుల్లో 131 పరుగులు చేసి వెనుదిరిగాడు కోహ్లీ. ఈ మ్యాచ్‌లో ఢిల్లీ టీమ్ 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. మరోవైపు విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా ముంబై జట్టు తరఫున ఆడుతున్న రోహిత్ శర్మ, సిక్కింతో జరిగిన మ్యాచ్‌లో విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడారు. కేవలం 61 బంతుల్లోనే సెంచరీ మార్కును అందుకున్న రోహిత్, మొత్తంగా 94 బంతుల్లో 155 పరుగులు (18 ఫోర్లు, 9 సిక్సర్లు) సాధించి ఔట్ అయ్యారు. 237 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని రోహిత్ తన ఒంటిచేత్తో ఛేదించి ముంబైకి ఘనవిజయాన్ని అందించారు. జైపూర్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో రోహిత్‌ను చూడటానికి వేలాదిగా అభిమానులు తరలివచ్చారు. దేశీయ 50 ఓవర్ల టోర్నమెంట్లు (విజయ్ హజారే వంటివి), అంతర్జాతీయ వన్డేలు రెండింటినీ కలిపి 'లిస్ట్-ఎ' క్రికెట్‌గా పరిగణిస్తారు. ఇందులో అత్యధిక పరుగుల రికార్డు ఇంగ్లాండ్ దిగ్గజం గ్రాహం గూచ్ (22,000 పైచిలుకు) పేరిట ఉంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇద్దరు కలిసి తమ జట్ల కోసం ఇరువురు సెంచరీలతో ఆకట్టుకున్నారు. ఈ ఇద్దరు దిగ్గజాలు ఫామ్‌లోకి రావడం భారత క్రికెట్ అభిమానులకు పెద్ద పండగ లాంటి వార్త.

**కోహ్లీ 16 వేల పరుగుల మైలురాయి**

భారతదేశ దేశీయ వన్డే టోర్నమెంట్ అయిన విజయ్ హజారే ట్రోఫీలో ఈసారి చాలా మంది సూపర్ స్టార్ ఆటగాళ్లు ఆడుతున్నారు. బుధవారం నుంచే ఈ దేశీయ టోర్నమెంట్ ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్‌లో దిగ్గజ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ ఢిల్లీ జట్టులో సభ్యుడు. ఇక హిట్ మ్యాన్‌గా పేరుగాంచిన రోహిత్ శర్మ ముంబై తరపున ఆడుతున్నాడు. విరాట్ కోహ్లీ ఢిల్లీ తరపున ఆడుతూ 83 బంతుల్లో సెంచరీ సాధించాడు. ఛేజ్ మాస్టర్ ఆంధ్రతో జరిగిన మ్యాచ్ లో 299 పరుగుల లక్ష్యాన్ని ఛేదిస్తూ 9 ఫోర్లు, 3 సిక్సర్ల సహాయంతో సెంచరీ పూర్తి చేశాడు. ఇక ముంబై తరపున సిక్కింతో జరిగిన మ్యాచ్ లో 237 పరుగుల లక్ష్యాన్ని ఛేదిస్తూ రోహిత్ శర్మ 71 బంతుల్లో సెంచరీ సాధించాడు. రోహిత్ కేవలం 94 బంతుల్లో 155 పరుగుల భారీ ఇన్నింగ్స్ ఆడాడు. హిట్ మ్యాన్ బ్యాట్ నుంచి 18 ఫోర్లు, 9 సిక్సర్లు వచ్చాయి. విరాట్ కోహ్లీ 101 బంతుల్లో 131 పరుగులతో నాటౌట్‌గా ఉన్నాడు. అతను 14 ఫోర్లు, 3 సిక్సర్లు కొట్టాడు. ఇంకా ఢిల్లీకి గెలవడానికి 25 పరుగులు కావాల్సిన టైంలో విరాట్ అవుట్ అయ్యాడు. అతని వికెట్‌ను సత్యనారాయణరాజు తీశాడు. ఆ జట్టులో ఆడుతున్న నితీష్ రాణా ఫిఫ్టీ కొట్టాడు. ఇక రోహిత్ శర్మ జట్టు మ్యాచ్ గెలిచింది. రోహిత్ 155 పరుగులు చేసి క్యాచ్ అవుట్ అయ్యాడు. రోహిత్ కేవలం 61 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. రోహిత్ శర్మ తన సెంచరీ ఇన్నింగ్స్‌లో 8 సిక్సర్లు, 9 ఫోర్లు కొట్టాడు. జైపూ-ర్‌లో జరుగుతున్న ముంబై వర్సెస్ సిక్కిం మ్యాచ్ ను చూడటానికి రోహిత్ శర్మ కోసం చాలా మంది ప్రేక్షకులు తరలివచ్చారు. ఢిల్లీ తరపున కేవలం ఒక పరుగు చేయడంతోనే విరాట్ కోహ్లీ లిస్ట్ ఏ క్రికెట్ లో 16 వేల పరుగులు పూర్తి చేసుకున్నాడు. ఈ మ్యాచ్ కు ముందు వరకు విరాట్ ఖాతాలో 342 లిస్ట్ ఏ మ్యాచ్ లలో 15999 పరుగులు ఉన్నాయి. విరాట్ ఇప్పుడు సచిన్ టెండూల్కర్ తర్వాత లిస్ట్ ఏ మ్యాచ్‌లలో 16 వేల పరుగుల మైలురాయిని అందుకున్న రెండో భారతీయుడిగా నిలిచాడు. ఇక ప్రపంచంలో ఈ ఘనత సాధించిన 9వ బ్యాట్స్ మెన్ గా నిలిచాడు. ఇంగ్లాండ్ మాజీ దిగ్గజం గ్రాహం గూచ్ లిస్ట్ ఏ క్రికెట్ లో అత్యధిక పరుగులు చేసిన రికార్డును కలిగి ఉన్నాడు. గూచ్ ఖాతాలో 22 వేలకు పైగా పరుగులు ఉన్నాయి. దేశీయ 50 ఓవర్ల మ్యాచ్ లు, వన్డే ఇంటర్నేషనల్ పరుగులు లిస్ట్ ఏ మ్యాచ్ లలో చేరుస్తారు.

## 36 బంతుల్లో సెంచరీ.. 54 బంతుల్లో 150..


### విజయ్ హజారే ట్రోఫీలో వైభవ్ సూర్యవంశీ బీభత్సం




బీహార్ సంచలనం 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ దేశవాళీ క్రికెట్‌లో మ-రోసారి చరిత్ర సృష్టించాడు. విజయ్ హజారే ట్రోఫీ 2025-26లో భాగంగా అరుణాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. ఈ క్రమంలో దక్షిణాఫ్రికా దిగ్గజం ఏబీ డివిలియర్స్ పేరిట ఉన్న వరల్డ్ రికార్డును కేవలం 10 బంతుల తేడాతో బద్దలు కొట్టాడు. రాంచీలోని జేఎస్‌సీఏ ఓవల్ మైదానంలో అరుణాచల్ ప్రదేశ్‌పై వైభవ్ సూర్యవంశీ విధ్వంసం సృష్టించాడు. కేవలం 84 బంతుల్లో 190 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. ఈ మెరుపు ఇన్నింగ్స్‌లో 16 ఫోర్లు, 15 భారీ సిక్సర్లు ఉన్నాయి. 226 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసిన వైభవ్, కేవలం 36 బంతుల్లోనే తన సెంచరీ పూర్తి చేశాడు. ఇది విజయ్ హజారే ట్రోఫీ చరిత్రలో రెండో వేగవంతమైన సెంచరీగా రికార్డులకు ఎక్కింది. కొద్దిలో డబుల్ సెంచరీ మిస్ అయినప్పటికీ, అతను సృష్టించిన ప్రభంజనం మాత్రం మామూలుగా లేదు. లిస్ట్-ఏ క్రికెట్‌లో అతివేగంగా 150 పరుగుల మార్కును అందుకున్న ఆటగాడిగా వైభవ్ సూర్యవంశీ ఇప్పుడు చరిత్ర సృష్టించాడు. గతంలో ఈ రికార్డు ఏబీ డివిలియర్స్ పేరిట ఉండేది. డివిలియర్స్ 2015 ప్రపంచకప్‌లో వెస్టిండీస్‌పై 64 బంతుల్లో 150 పరుగులు పూర్తి చేశాడు. అయితే, వైభవ్ కేవలం 54 బంతుల్లోనే 150 పరుగుల మైలురాయిని చేరుకుని, డివిలియర్స్ కంటే 10 బంతులు తక్కువ ఆడి ఈ వరల్డ్ రికార్డును తన సొంతం చేసుకున్నాడు. కేవలం 14 ఏళ్ల 272 రోజుల వయసులోనే లిస్ట్-ఏ క్రికెట్‌లో సెంచరీ సాధించిన అతి పిన్న వయస్కుడైన ఆటగాడిగా వైభవ్ ప్రపంచ రికార్డు సృష్టించాడు. ఇప్పటి వరకు ఏ ప్రొఫెషనల్ వన్డే టోర్నీలోనూ ఇంత చిన్న వయసులో ఎవరూ సెంచరీ చేయలేదు. ఇటీవలే ఐపీఎల్ వేలంలో రాజస్థాన్ రాయల్స్ జట్టు ఇతడిని భారీ ధరకు కొనుగోలు చేయగా, ఈ ఇన్నింగ్స్‌తో తానెందుకు స్పెషలో వైభవ్ మరోసారి నిరూపించుకున్నాడు. అండర్-19 ఆసియా కప్ ఓటమి బాధ నుంచి త్వరగానే కోలుకుని, సీనియర్ స్థాయిలో ఈ అద్భుత ప్రదర్శన చేయడం విశేషం.

## సూర్యకుమార్ వల్లే శుభ్‌మన్ గిల్‌పై వేటు

### మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప విమర్శ



టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కారణంగానే శుభ్‌మన్ గిల్‌పై వేటు పడిందని మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప అన్నాడు. ఇద్దరూ ఫామ్‌లో లేని ఆటగాళ్లను కొనసాగించడం జట్టుకు శ్రేయస్కారం కాదనే భారత సెలెక్టర్లు ఈ నిర్ణయం తీసుకున్నారని అభిప్రాయపడ్డాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 బరిలోకి దిగే భారత జట్టును ఇటీవల బీసీసీఐ ప్రకటించిన సంగతి తెలిసిందే. రెగ్యులర్ టీ20 టీమ్‌లో రెండు మార్పులు చేసిన సెలెక్టర్లు.. మిగతా జట్టును కొనసాగించారు. పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడిన వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను తప్పించి ఇషాన్ కిషన్‌ను బ్యాకప్ వికెట్ కీపర్ కమ్ ఓపెనర్‌గా ఎంపిక చేశారు. జితేశ్ శర్మను తప్పించి రింకూ సింగ్‌ను తీసుకున్నారు. అక్షర్ పటేల్‌కు తిరిగి వైస్ కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు. తాజాగా ఈ టీమ్ గురించి మాట్లాడిన రాబిన్ ఊతప్ప.. సూర్య వల్లే గిల్‌పై పక్కనపెట్టాల్సి వచ్చిందన్నాడు. 'ప్రపంచకప్ నేపథ్యంలో జట్టులో ఫామ్‌లో లేని ఒక్క ఆటగాడిని మాత్రమే కొనసాగించవచ్చు. అంతకంటే ఎక్కువ మందిని తీసుకుంటే జట్టుకు ఇబ్బందులు ఎదురవుతాయి. సూర్యకుమార్ యాదవ్ ఈ మధ్య అంతగా పరుగులు చేయడం లేదు. అందుకే శుభ్‌మన్ గిల్ జట్టులో చోటు దక్కలేదని నా అభిప్రాయం. సూర్య ఫామ్‌లో లేడని నేను చెప్పలేను. కానీ అతను పరుగులు చేయడం లేదు. శుభ్‌మన్ గిల్ మాత్రం ఫామ్‌లో లేడు. అతను పరుగులు చేయడానికి ఇబ్బంది పడుతున్నాడు. శుభ్‌మన్ గిల్ కాస్త గందరగోళంగా కనిపిస్తున్నాడు. సౌతాఫ్రికాతో సిరీస్‌లో లుంగి ఎంగిడి అద్భుతంగా బౌలింగ్ చేశాడు. అతను శుభ్‌మన్ గిల్‌ను తన బంతులతో ఇబ్బంది పెట్టాడు. టీ20 ప్రపంచకప్ జట్టును చూసి నేను షాకయ్యా. నిద్రలోంచి మేల్కొని నా ఫోన్ చూశాం. నేను చాలా ఆనందపడ్డా. వారు నిజంగా అద్భుతమైన జట్టును ఎంపిక చేశారు. అయితే వారు ముందుగా గిల్‌ను టీ20 జట్టుకు వైస్ కెప్టెన్‌గా ప్రకటించకుండా ఉండాల్సింది.'అని రాబిన్ ఊతప్ప అభిప్రాయపడ్డాడు.

## రిషబ్ పంత్‌కు అమిత్ మిశ్రా స్ట్రాంగ్ వార్నింగ్

టీమిండియా స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ ఆటతీరుపై మాజీ స్పిన్నర్ అమిత్ మిశ్రా సంచలన వ్యాఖ్యలు చేశారు. పంత్ తన బ్యాటింగ్ శైలిని మార్చుకోకపోతే జట్టులో చోటు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. 2018లో అరంగేట్రం చేసిన పంత్, టెస్టుల్లో అద్భుతమైన రికార్డులు కలిగి ఉన్నప్పటికీ, నిలకడలేమి అతనికి శాపంగా మారిందని మిశ్రా అభిప్రాయపడ్డారు. ఒకప్పుడు పంత్ అంటే కుర్రాడు, తప్పులు చేస్తాడులే అని సరిపెట్టుకునే వాళ్లమని, కానీ ఇప్పుడు అతనికి 28 ఏళ్లు వచ్చాయని మిశ్రా గుర్తు చేశారు. "రిషబ్ 2018 నుంచి జట్టులో ఉన్నాడు. ఇప్పుడు అతన్ని యంగ్ ప్లేయర్ అని అనలేము. కెరీర్‌లో ఒక స్థాయికి వచ్చాక పరిస్థితులకు తగ్గట్టుగా ఆటను మార్చుకోవడం చాలా అవసరం. కానీ పంత్ మాత్రం పదే పదే ఒకే రకమైన పొరపాట్లు చేస్తూ వికెట్ పారేసుకుంటున్నాడు" అని ఒక పాడ్‌కాస్ట్‌లో మిశ్రా విమర్శించారు. అంతర్జాతీయ క్రికెట్‌లో ప్రత్యర్థి జట్లు ఆటగాళ్ల బలహీనతలను లోతుగా విశ్లేషిస్తాయని మిశ్రా హెచ్చరించారు. "నువ్వు ఏ బంతిని అటాక్ చేస్తావు, ఏ బంతిని ఆడలేవు అనేది ప్రత్యర్థులు గమనిస్తున్నారు. ప్రతిసారీ నేను ఇలాగే ఆడతాను.. ఇదే నా స్టైల్ అంటే కుదరదు. అలా మొండిగా ఉంటే మరో నాలుగు ఐదు మ్యాచ్‌లు ఆడిస్తారేమో కానీ, ఆ తర్వాత జట్టు నుంచి తప్పిస్తారు. వికెట్, పరిస్థితులకు తగ్గట్టుగా గేర్ మార్చడమే గొప్ప ఆటగాడి లక్షణం" అని పంత్‌కు సూచించారు. ఇటీవల దక్షిణాఫ్రికాతో జరిగిన హోమ్ టెస్ట్ సిరీస్‌లో భారత్ 0-2తో వైట్‌వాష్‌కు గురైంది. ఈ సిరీస్‌లో పంత్ బ్యాటర్‌గా కేవలం 49 పరుగులు మాత్రమే చేసి నిరాశపరిచాడు. శుభ్‌మన్ గిల్ గాయపడటంతో కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టినప్పటికీ, అటు బ్యాటింగ్‌లోనూ, ఇటు నాయకత్వంలోనూ పంత్ ఆశించిన మేర రాణించలేదు. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ.. టర్నింగ్ ట్రాక్‌లు లేదా బౌన్స్ ఉండే పిచ్‌లపై ఒకే రకమైన షాట్లు ఆడటం వల్ల ప్రయోజనం ఉండదని మిశ్రా స్పష్టం చేశారు. రిషబ్ పంత్ టెస్టుల్లో 8 సెంచరీలు బాది భారత వికెట్ కీపర్లలో టాప్ రికార్డు సృష్టించాడు. అయితే వైట్ బాల్ క్రికెట్ లో అతని ప్రదర్శన అంతంతమాత్రంగానే ఉంది. ప్రస్తుతం టెస్ట్ జట్టులో వైస్ కెప్టెన్‌గా ఉన్నప్పటికీ, తన షాట్ సెలక్షన్‌ను మెరుగుపరుచుకోకపోతే త్వరలోనే అతడిపై బోర్డు కఠిన నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని అమిత్ మిశ్రా విశ్లేషించారు.

## నా ఫేవరేట్ హీరోయిన్ కాజల్

### టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి





టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్, తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డి తన ఫేవరేట్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ అని తెలిపాడు. తాజాగా పాన్ ఇండియా మూవీ ఛాంపియన్ ప్రమోషన్ కార్యక్రమంలో పాల్గొన్న నితీష్ కుమార్ రెడ్డి.. ఈ విషయాన్ని వెల్లడించాడు. ఛాంపియన్ హీరో రోషన్‌తో నితీష్ కుమార్ రెడ్డి సరదాగా చిట్ చాట్ చేశాడు. ఈ మూవీకి సంబంధించిన విషయాలతో పాటు వ్యక్తిగత ఇష్టాల గురించి మాట్లాడుకున్నారు. క్రిస్మస్ సందర్భంగా ఛాంపియన్ రిలీజ్ అవుతుందని రోషన్ చెప్పగా.. తప్పకుండా చూస్తానని నితీష్ తెలిపాడు. ఈ ఇద్దరు స్నేహితుల్లా చాలా సరదాగా చిట్ చాట్ చేశారు. రోషన్ అనస్వర రాజన్ జంటగా ప్రదీప్ అద్వైతం రూపొందించిన పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా 'ఛాంపియన్'. జీ స్టూడియోస్ సమర్పణలో స్వప్న సినిమాస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ కాన్సెప్ట్ ఫిల్మ్స్ సంస్థలు నిర్మించాయి. ఇప్పటికీ ఈ మూవీ టీజర్, ట్రైలర్, సాంగ్స్‌కు ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ లభించింది. విజయ్ హజారే ట్రోఫీలో ఆంధ్ర జట్టుకు కెప్టెన్‌గా నితీష్ కుమార్ రెడ్డి వ్యవహరిస్తున్నాడు. బెంగళూరు వేదికగా ఢిల్లీతో ఆంధ్ర టీమ్ తొలి మ్యాచ్ ఆడుతుంది. ఢిల్లీ తరపున కోహ్లీతో పాటు రిషభ్ పంత్ బరిలోకి దిగాడు.

# షూటింగ్ విరామంలో ఫ్యామిలీతో మహేశ్‌బాబు



సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా, కుటుంబానికి సమయం కేటాయించడంలో ఎప్పుడూ ముందుంటారన్న విషయం మరోసారి రుజువైంది. ఈ మంగళవారం మహేష్ తన కుటుంబ సభ్యులతో కలిసి సరదాగా గడిపారు. దీనికి సంబంధించిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. షూటింగ్ హడావిడి లేకుండా పూర్తిగా రిలాక్స్ మూడ్‌లో కనిపిస్తున్న మహేష్ లుక్ అభిమానులను ఆకట్టుకుంటోంది. వైరల్ అవుతున్న ఫోటోల్లో మహేష్ బాబు చాలా సింపుల్ అయినప్పటికీ స్టైలిష్‌గా కనిపించారు. వైట్ షర్ట్, జీన్స్, తలపై క్యాప్‌తో క్యాజువల్ లుక్‌లో ఉన్న మహేష్ ముఖంలో చిరునవ్వు స్పష్టంగా కనిపిస్తోంది. కుటుంబంతో కలిసి గడిపే ఈ క్షణాలు ఆయనకు ఎంత రిలీఫ్ ఇస్తాయో ఆ ఫోటోలు చూస్తేనే అర్థమవుతోంది. ఎలాంటి ఆర్భాటాలు లేకుండా, పూర్తిగా సాదాసీదాగా ఈ ఫ్యామిలీ గ్యాదరింగ్ జరిగింది. ఈ ఫ్యామిలీ రీయూనియన్‌లో మహేష్ సతీమణి నమ్రతా శిరోద్కర్, సోదరీమణులు మంజుల ఘట్టమనేని, పద్మావతి ఘట్టమనేని సందడి చేశారు. అలాగే మంజుల భర్త సంజయ్ స్వరూప్, మేనల్లుళ్లు అశోక్ గల్లా, భారతి ఘట్టమనేని కూడా ఈ గ్యాదరింగ్‌లో పాల్గొన్నారు. అందరూ కలిసి దిగిన ఫోటోలు అభిమానులకు కన్నుల పండుగలా మారాయి. అయితే ఈ ఫుల్ హౌస్ సెలబ్రేషన్‌లో ఇద్దరు ముఖ్యమైన వ్యక్తులు మాత్రం కనిపించలేదు. వారే మహేష్ బాబు పిల్లలు గౌతమ్, సితార. గౌతమ్ ప్రస్తుతం ఉన్నత చదువుల కోసం అమెరికాలో ఉండటంతో ఈ గ్యాదరింగ్‌కు రాలేకపోయాడని సమాచారం. అలాగే సితార కూడా తన వ్యక్తిగత పనుల్లో బిజీగా ఉండటంతో ఈ ఫ్యామిలీ మీట్‌కు దూరంగా ఉన్నట్లు తెలుస్తోంది. వీరిద్దరూ ఉంటే ఈ వేడుక మరింత ప్రత్యేకంగా ఉండేదని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు.

# అనుమానాలపై క్లారిటీ ఇచ్చిన కియారా



ప్రముఖ బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తోంది. ఈమధ్య పండంటి బిడ్డకు జన్మనిచ్చిన ఈమె ఇప్పుడిప్పుడే బయటకు వస్తూ.. పలు మీడియా ఇంటర్వ్యూలలో పాల్గొంటూ.. పలు విషయాలను అభిమానులతో పంచుకుంటోంది. ఈ క్రమంలోనే గత కొన్ని రోజులుగా ఈమె ప్రెగ్నెన్సీపై వస్తున్న వార్తలకు.. పెరిగిపోతున్న అనుమానాలకు తాజాగా స్పందించి క్లారిటీ ఇచ్చింది కియారా అద్వానీ. ఈ ఏడాది తెలుగులో రామ్ చరణ్ హీరోగా నటించిన గేమ్ చేంజర్ సినిమాలో నటించింది. ఈ సినిమా డిజాస్టర్ గా నిలిచింది. ఇక బాలీవుడ్లో హృతిక్ రోషన్ హీరోగా నటించిన వార్ 2 సినిమాలో హీరోయిన్ గా నటించింది. ఈ సినిమా కూడా పెద్దగా విజయాన్ని అందించలేదు.. ఇక ఇందులో టాలీవుడ్ స్టార్ హీరో ఎన్టీఆర్ కూడా కీలకపాత్ర పోషించిన విషయం తెలిసిందే. ఇకపోతే ఈ సినిమాలో ఈమె బికినీ ధరించింది. అదే సమయంలో ప్రెగ్నెంట్ కూడా.. దీంతో ఈమె బికినీ సన్నివేశాల కోసం ఏఐ ఉపయోగించారంటూ కొంతమంది కామెంట్లు చేశారు. దీనిపై కూడా ఆమె స్పందించింది. అసలు విషయంలోకి వెళ్తే తాజాగా ఒక మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కియారా అద్వానీ మాట్లాడుతూ.. “నేను ఎప్పుడు గర్భం దాల్చాను? ఎలా షూటింగ్స్ మేనేజ్ చేశాను? అని చాలామంది అనుమానపడ్డారు. అయితే నేను గర్భం దాల్చిన ఏడో నెల వరకు కూడా షూటింగ్స్ లో పాల్గొన్నాను. అయితే నేను గర్భం దాల్చానన్న విషయం కేవలం దర్శకుడు, నిర్మాతకు మాత్రమే తెలుసు. అంతలా జాగ్రత్తలు తీసుకొని నటించాను. ముఖ్యంగా షాట్ ముగిసిన ప్రతిసారి కారవాన్ లోకి వెళ్లి నా బిడ్డతో మాట్లాడేదాన్ని. కేవలం నటిస్తున్నాను.. భయపడకు అంటూ నా కడుపులో ఉన్న బిడ్డకు భరోసా ఇచ్చేదాన్ని.. అటు గర్భం దాల్చినపుడు ఏడు నెలల వరకు షూటింగ్స్ లో పాల్గొన్నాను. అలా పాల్గొన్న ప్రతిసారి చిత్ర బృందం నాకు ఎంతో సహాయపడింది” అంటూ తెలిపింది. అలాగే వార్ 2లో బికినీ సన్నివేశంపై వస్తున్న వార్తల గురించి మాట్లాడుతూ.. “దీనిని చాలామంది ఏఐ అనుకున్నారు. కానీ బికినీ ఫిజిక్ కోసం కఠోరమైన క్రమశిక్షణ కూడా పాటించాను..”అంటూ తెలిపింది. మొత్తానికైతే ఇన్ని రోజులు తన గర్భం గురించి వస్తున్న వార్తలకు క్లారిటీ ఇచ్చింది కియారా అద్వానీ



# ఆఖరికి సావే సచ్చిపోయింది

## మైసా ఫస్ట్ గ్లింప్స్ విడుదల

నాయికా ప్రధానమైన కథలకు కేరాఫ్‌గా మారిపోతున్నారు రష్మిక. 'ది గర్ల్‌ఫ్రెండ్' తర్వాత ఆమె ప్రధాన పాత్రధారిగా తెరకెక్కుతున్న మరో చిత్రం 'మైసా'. రవీంద్ర పుల్లె దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. తాజాగా ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేశారు . బ్యాక్‌గ్రౌండ్‌లో డైలాగులతో రష్మిక పాత్రను పరిచయం చేశారు. 'నా బిడ్డ ఊపిరి మోయలేక అగ్గే బూడిదైంది. నా బిడ్డను సంపలేక.. ఆఖరికి సావే సచ్చిపోయింది' అనే డైలాగులు ఆసక్తి కలిగిస్తున్నాయి. ప్రతీకారం తీర్చుకునే 'మైసా' పాత్రలో రష్మిక నటిస్తున్నట్లు గ్లింప్స్ ఆధారంగా తెలుస్తోంది. 'ది గర్ల్ ఫ్రెండ్' చిత్రంలో అమాయకమైన యువతిగా ఆకట్టుకున్న నేషనల్ క్రష్ రష్మిక మందన్న, ఇప్పుడు తన నెక్స్ట్ మూవీ 'మైసా' కోసం వెరైటీ అవతారంలో ప్రేక్షకుల ముందుకు వచ్చింది.తాజాగా విడుదలైన యాక్షన్ గ్లింప్స్ సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. ఈ గ్లింప్స్‌లో రష్మిక కనిపించిన విధానం ఆమె కెరీర్‌లోనే తొలిసారి అని చెప్పాలి. ఒళ్లంతా రక్తం, తెగిపోయిన చేతి బేడీలు, చేతిలో గన్, కళ్లలో రగిలే కోపం? ఒక గిరిజన తిరుగుబాటు యువతిగా ఆమె ప్రెజెన్స్ ప్రేక్షకులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇప్పటివరకు రొమాంటిక్, ఫీల్ గుడ్, కమర్షియల్ పాత్రలతో అభిమానులను మెప్పించిన రష్మిక, ఈసారి పూర్తిగా రెబల్ యాక్షన్ మోడ్‌లోకి మారిపోయింది. గ్లింప్స్‌లో వినిపించే వాయిస్ ఓవర్ పాత్రలోని గాంభీర్యాన్ని మరింత పెంచగా, సంగీత దర్శకుడు జేక్స్ బిజోయ్ అందించిన పవర్‌ఫుల్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ యాక్షన్ సీక్వెన్స్‌లకు ప్రాణం పోసింది. ప్రతి ఫ్రేమ్‌లో ఇంటెన్సిటీ కనిపిస్తూ, 'మైసా' ఓ సాధారణ యాక్షన్ సినిమా కాదని ఈ గ్లింప్స్ స్పష్టంగా చెబుతోంది. 'మైసా' అంటే ‘అమ్మ‘ అని అర్థం. గోండు గిరిజన తెగల నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ సినిమా, అన్యాయానికి ఎదురు నిలిచే ఓ సహజ నాయకురాలి కథగా ఉండనున్నట్లు తెలుస్తోంది. స్వేచ్ఛ, పోరాటం, భావోద్వేగాల మేళవింపుతో ఈ చిత్రాన్ని ఓ పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామాగా మలుస్తున్నారు. రష్మికతో పాటు, 'పుష్ప 2'లో విలన్ పాత్రతో మెప్పించిన తారక్ పొన్నప్ప కీలక పాత్రలో నటిస్తున్నారు. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా, పలు భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా విడుదలైన యాక్షన్ గ్లింప్స్‌తోనే 'మైసా'పై అంచనాలు భారీగా పెరిగాయి. రష్మిక కెరీర్‌లోనే అత్యంత ఫెరోషియస్, ఇంటెన్స్ పాత్రగా ఇది నిలవనుందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# నేటివిటీకి దగ్గరగా దండోరా కథ

## నేడు విడుదల కానున్న చిత్రం



శివాజీ, నవదీప్, బిందు మాధవి, రాహుల్ రామకృష్ణ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'దండోరా' మురళీకాంత్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా 25న గురువారం ప్రేక్షకుల ముందుకురానుంది. తాజాగా ఈ మూవీ సెన్సార్ పూర్తి చేసుకుంది. 2.16 గంటల నిడివితో 'దండోరా' ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనికి యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసిన సెన్సార్ బోర్డు చిత్ర బృందానికి 15 మార్పులు సూచించింది. ఇందులో వాడిన కొన్ని అసభ్య పదాలను కచ్చితంగా తొలగించాలని ఆదేశించింది. అలాగే సినిమా ప్రారంభంలో వాయిస్ ఓవర్‌తో ఇందులోని పాత్రలు కల్పితమని పేర్కొంటూ గమనిక ఇవ్వాలని సూచించింది. కొన్ని సన్నివేశాలను బ్లర్ చేయాలని ఆదేశించింది. విడుదల నేపథ్యంలో తాజాగా దర్శకుడు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. మలయాళంలో ఎక్కువ కాన్సెప్ట్ బేస్డ్ సినిమాలొస్తుంటాయి. అలా మన దగ్గర ఎందుకు రావనే ఆలోచనల్లో నుంచి ఈ కథ రాసుకున్నట్లు తెలిపారు. ‘అందరూ టీజర్, పాటలు చూసి దీన్ని 'బలగం'తో పోలుస్తున్నారు. నిజానికి దానికి, దీనికి ఏ పోలిక లేదు. వ్యక్తి చనిపోయిన తర్వాత నుంచి ఆ శవాన్ని ఖననం చేసేవరకు ఈ కథ ఉంటుంది. ఆ శవాన్ని పూడ్చనీయకుండా ఓ ఊరి వాళ్లు ఎందుకు అడ్డుకున్నారు? అసలు ఆ ఊరి సమస్య ఏంటి? దానికి పరిష్కారం దొరికిందా? లేదా? అనే అంశాలతో దీన్ని రూపొందించాం‘ అని చెప్పారు.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**

# ప్రతి వినియోగదారుడు హక్కులపట్ల అవగాహన కలిగి ఉండాలి

**ఈ-జాగృతి పోర్టల్ ద్వారా ఫిర్యాదులను ఆన్ లైన్ లో చేయొచ్చు**

**సోక్రటీస్ చెప్పినట్లు ప్రతి వినియోగదారుడు ప్రశ్నించే తత్వాన్ని కల్గి ఉండాలి**

**రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. ఢిల్లీ రావు**




**విజయవాడ:** వినియోగదారులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండటంతోపాటు డిజిటల్ లావాదేవీలపై అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. ఢిల్లీ రావు తెలిపారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం-2025 సందర్భంగా స్థానిక తుమ్మలపల్లి కళా క్షేత్రంలో బుధవారం రాష్ట్ర స్థాయి వేడుకలను డిజిటల్ న్యాయపాలన ద్వారా సమర్థ సత్వర పరిష్కారం అనే థీమ్ తో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. ఢిల్లీ రావు హాజరై మాట్లాడుతూ ప్రముఖ తత్వవేత్త సోక్రటీస్ పేర్కొన్న విధంగా ప్రశ్నించే తత్వాన్ని ప్రతి వినియోగదారుడు కల్గి ఉండాలన్నారు. వినియోగదారుల కోర్టుల తీర్పులు వేగంగా, సమర్థవంతంగా వెలువడటంలో డిజిటల్ పద్ధతుల ప్రాముఖ్యతను వివరించారు. పెరుగుతున్న సాంకేతికతతోపాటు వినియోగదారులకు ఇబ్బందులు కూడా ఏర్పడుతున్నాయన్నారు. 1986 వినియోగదారుల హక్కుల రక్షణ చట్టానికి, 2019 నాటి వినియోగదారుల హక్కుల రక్షణ చట్టానికి మధ్య ఉన్న వ్యత్యాసాలను వివరించారు. ముఖ్యంగా ఈ-కామర్స్ ఆన్ లైన్, సైబర్ మోసాల నేపథ్యంలో వినియోగదారులు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. గతంలో ఎక్కడైతే వస్తువు కొనుగోలు చేస్తామో ఆ కోర్టులోనే కేసు వేయాల్సి ఉండేదని ప్రస్తుత కొత్త చట్టం ప్రకారం, వినియోగదారుడు ఎక్కడ నివసిస్తుంటే అక్కడి నుండే ఆన్ లైన్ లో కేసు ఫైల్ చేసుకునే సౌకర్యం ఏర్పడిందన్నారు. కోర్టు విచారణలకు స్వయంగా హాజరు కావాల్సిన అవసరం లేకుండా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరు కావచ్చునన్నారు. బిస్ కేర్ యాప్ ద్వారా హాల్‌మార్క్, క్వాలిటీ కంట్రోల్ వంటి అంశాలపై ఈ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. ఈ-జాగృతి యాప్ ద్వారా కేసు ప్రస్తుత స్థితి, ట్రాకింగ్, ఆన్ లైన్ లో ఫీజుల చెల్లింపు తదితరమైనవి ట్రాక్ చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. కొత్త చట్టం ప్రకారం, జిల్లా కోర్టులో పరిహారం ఎంతైనా అడగవచ్చు కానీ ఆ వస్తువు లేదా సేవ కోసం చెల్లించిన విలువ 50 లక్షల లోపు ఉండాలన్నారు. వ్యక్తిగత అవసరాల కోసం వస్తువులను కొనేవారు మాత్రమే వినియోగదారులు అవుతారన్నారు. వ్యాపార లావాదేవీల కోసం వస్తువులు కొనేవారు ఈ చట్టం పరిధిలోకి రారన్నారు. ఫిర్యాదు చేసిన 21 రోజుల్లోపు సిసి (కన్స్యూమర్ కంప్లైంట్) నంబర్ ఇవ్వకపోతే, అది ఆమోదించబడినట్లుగా పరిగణించబడుతుందని వీసీ మరియు ఎండీ ఎస్. ఢిల్లీ రావు తెలియజేశారు. పౌర సరఫరాల సంస్థ సంచాలకులు ఆర్. గోవిందరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బంగారు దుకాణాల్లో ఒక మిల్లీగ్రామ్ స్కేల్ ఖచ్చితత్వాన్ని అమలు చేయడం ఒక గొప్ప విజయమని, దీన్ని దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నారన్నారు. యూరోపియన్ దేశాలతో పోలిస్తే భారతదేశంలో వినియోగదారుల అవగాహన ఇంకా పెరగాల్సి ఉందన్నారు. పాఠశాలల్లో కన్స్యూమర్ క్లబ్‌ల ద్వారా విద్యార్థులకు వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించాలని, డైరెక్టర్ ఆఫ్ కన్స్యూమర్ అఫైర్స్, జిల్లా యంత్రాంగం చేస్తున్న కృషిని అభినందించారు. వినియోగదారులు తమకు అన్యాయం జరిగినప్పుడు బిల్లులు, వోచర్లు వంటి ప్రాథమిక ఆధారాలతో కేసు ఎలా ఫైల్ చేసుకోవాలో, ఆ విషయంలో జిల్లా యంత్రాంగం, సంబంధిత అధికారులు అందుబాటులో ఉంటారని భరోసా ఇచ్చారు. జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మాట్లాడుతూ సమాజంలో మనం ఏ వృత్తిలో ఉన్నా మనందరం వినియోగదారులమేనని, ప్రతి ఒక్కరూ తమ హక్కులను గురించి తెలుసుకోవాలన్నారు. వినియోగదారుడు ప్రశ్నించే హక్కును కలిగి ఉండాలన్నారు. ప్రస్తుతం స్మార్ట్ ఫోన్లు, ఇంటర్నెట్ వినియోగం పెరగడంతో డిజిటల్ ఫ్రాడ్స్ పెరుగుతున్నాయని, దీనిపై వినియోగదారులు అవగాహన కల్గి ఉండాలన్నారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించాలని అప్పుడే చైతన్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశ తెలిపారు. బిస్ (బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్) డైరెక్టర్ ప్రేమ్ సజానీ పట్నాలా మాట్లాడుతూ వినియోగదారులు కొనుగోలు చేసిన వస్తువు హాల్ మార్క్ క్వాలిటీ కంట్రోల్ వంటి అంశాల పై ఫిర్యాదు చేయాలనుకుంటే బిస్ కేర్ యాప్ లో ఉచితంగా ఫిర్యాదు చేయొచ్చు అన్నారు. లీగల్ మెట్రాలజీ శాఖ జాయింట్ కంట్రోలర్ కృష్ణ చైతన్య మాట్లాడుతూ ప్రతి వినియోగదారుడు తూకాల మోసాలను ప్రశ్నించినప్పుడే వ్యాపారస్థులు భయానికి గురై మోసానికి పాల్పడరన్నారు. కార్యక్రమం అనంతరం వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించే పోస్టర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియా, సివిల్ సప్లైస్ అదనపు సంచాలకులు కె. రంగ కుమారి, జిల్లా విద్యాశాఖాధికారి చంద్రకళ, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఏ. పాపారావు, ఏఎస్వో వేంపాటి శ్రీనివాసులు, విద్యార్థులు, ఎన్జీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రద్ధగా చదవాలి

**టెన్త్ విద్యార్థులకు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సూచనలు**

**కృష్ణాజిల్లా రాష్ట్రంలో టాప్-5లో రావాలి**

**అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆకాంక్ష**

**మూడు మండలాల టెన్త్ విద్యార్థులకు విద్యానికేతన్ లో ఒకరోజు శిక్షణ కార్యక్రమం**



**అవనిగడ్డ:** శ్రద్ధగా చదవాలి.. మననం చేసుకోవాలి.. సరైన విశ్రాంతి తీసుకోవాలి.. అని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ టెన్త్ విద్యార్థులకు సూచించారు. బుధవారం అవనిగడ్డ విద్యానికేతన్ స్కూల్లో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు మండలాల ప్రభుత్వ పాఠశాలల టెన్త్ విద్యార్థులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ తమ స్వరాష్ట్రం కర్ణాటకలో తాను టెన్త్ పరీక్షల్లో మొదటి స్థానం సాధించేందుకు అనుసరించిన స్వీయ అనుభవం చెప్పి స్ఫూర్తినిచ్చారు. విద్యార్థులు నిద్రాహారాలు మాని చదివితే బుర్రకు ఎక్కదన్నారు. మెదడుకు, శరీరానికి రోజుకు తగిన విశ్రాంతినిచ్చి చదివితే గుర్తుండిపోయేలా చదివే శక్తి లభిస్తుందన్నారు. చదివే ముందు ఐదు నిమిషాలు ప్రాణాయామం, చదివిన తరువాత మననం చేసుకోవటం ముఖ్యం అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించాలనే పట్టుదలకు తోడు గ్రూప్ స్టడీ ఇంపార్టెంట్ అన్నారు. విద్యార్థులు తమకు పట్టున్న సబ్జెక్ట్ గురించి ఆ సబ్జెక్టులో బలహీనంగా ఉన్న విద్యార్థికి వివరించే ప్రయత్నం చేస్తే ఇద్దరికీ పాఠం బాగా గుర్తుంటుందన్నారు. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ కృష్ణాజిల్లా టెన్త్ ఫలితాల్లో స్టేట్ టాప్-5లో రావాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ప్రతి హైస్కూల్లో టాపర్స్ 590/600 మార్కులు సాధించాలని పిలుపునిచ్చారు. గత ఏడాది టెన్త్ ఫలితాల్లో నియోజకవర్గం ఉత్తమ స్థానంలో నిలిచినప్పటికి, తప్పిన కొద్దిమంది విద్యార్థులు ఎక్కువ సబ్జెక్టుల్లో తప్పిన అంశాన్ని గమనించి ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు తమలోని భయాన్ని పూర్తిగా విడనాడి పట్టుదల, క్రమశిక్షణతో చదివి నియోజకవర్గానికి జిల్లాలో రాష్ట్రంలో మంచి పేరు తేవాలని పిలుపునిచ్చారు.

జిల్లా విద్యాశాఖ అధికారి యూవీ సుబ్బారావు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, విద్యానికేతన్ విద్యాసంస్థల చైర్మన్ పంద్రాజు లంకమ్మ ప్రసాద్, ఆరు మండలాల ఎంఈఓలు, మూడు మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, విద్యా శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పురిటిగడ్డ హైస్కూల్ ప్లస్ తెలుగు అధ్యాపకురాలు ఓలేటి ఉమా సరస్వతి తమ హైస్కూల్ విద్యార్థులు రచించిన కవితలతో ముద్రించిన తేనె చినుకులు పుస్తకాన్ని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, డీఈఓ ఆవిష్కరించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ రంగాల్లో నిపుణులతో అవగాహన, శిక్షణ ఇచ్చారు. అతిథులను చైర్మన్ లంకమ్మ ప్రసాద్ ఘనంగా సత్కరించారు.

# మత్స్యకారుల సమస్యలపై క్షేత్రస్థాయి సమీక్ష

**బీవీ పాలెంలో కొల్లు పెద్దిరాజు పర్యటన**



**తడ:** బీవీ పాలెంలో మత్స్యకారుల సమస్యలు, అవసరాలను ప్రత్యక్షంగా తెలుసుకునే కార్యక్రమం జరిగింది. ఏపీ మత్స్యకార సంక్షేమ, అభివృద్ధి చైర్మన్ కొల్లు పెద్దిరాజు, ఏపీ రాష్ట్ర బెస్త కార్పొరేషన్ చైర్మన్ బొమ్మన శ్రీధర్ కలిసి బీవీ పాలెం ల్యాండింగ్ సెంటర్‌ను సందర్శించి తడ మండల మత్స్యకారులతో విస్తృతంగా సంభాషించారు. ఈ సందర్భంగా మత్స్య అభివృద్ధి అధికారి, టీడీపీ నాయకులు, మత్స్యకారులు, విఎఫ్ఏలు, సాగర్ మిత్రలు పాల్గొన్నారు. మత్స్యకారులకు ప్రస్తుతం ఎదురవుతున్న సమస్యలు, వేటకు సంబంధించిన సదుపాయాలు, మౌలిక వసతులు, ఉపాధి భద్రత, ప్రభుత్వ పథకాల అమలు స్థితిగతులపై చర్చ జరిగింది. మత్స్యకారులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన పథకాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని కొల్లు పెద్దిరాజు భరోసా ఇచ్చారు. వేటకు అవసరమైన సదుపాయాలు, ల్యాండింగ్ సెంటర్ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ఉన్న లోపాలను గుర్తించి తక్షణమే పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. మత్స్యకారుల ప్రతి అవసరాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని ఆయన పేర్కొన్నారు. బొమ్మన శ్రీధర్ మాట్లాడుతూ మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా బెస్త కార్పొరేషన్ ద్వారా అన్ని విధాలా సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశం మత్స్యకారుల్లో నూతన ఆశలు కలిగించిందని, తమ సమస్యలను నేరుగా నాయకులకు చెప్పుకునే అవకాశం లభించిందని మత్స్యకారులు తెలిపారు.

# తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ వైస్ ప్రెసిడెంట్ గా తమరాన సింహాద్రి అప్పన్న



**బుచ్చియ్యపేట:** తెలుగుదేశం జిల్లా పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షుడిగా మండలంలోని ఎల్.బి.పి అగ్రహారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తమరాన సింహాద్రి అప్పన్న (దాసు)ను నియమించారు. ఈమేరకు పార్టీ అధిష్టానం జిల్లాలో వివిధ నియోజకవర్గాలలో పార్టీకి కష్టపడి పనిచేసిన తొమ్మిది మందిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా సింహాద్రి అప్పన్న (దాసు) మాట్లాడుతూ, పార్టీకి మరింత సేవ చేసే భాగ్యం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే టిడిపి జిల్లాపార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, చోడవరం శాసనసభ్యులు కేఎస్ఎన్ఎస్ రాజు, విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ కు కృతజ్ఞతలు తెలిపారు. నాపై మరింత బాధ్యతను పెంచారని ఇకపై పార్టీ అభివృద్ధికి కార్యకర్తల సంక్షేమంకోసం మరింత కృషి చేస్తానని సింహాద్రి అప్పన్న చెప్పారు. ఈసందర్భంగా పార్టీ కార్యకర్తలు, అభిమానులు, పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షులుగా నియమితులైన తమ నాయకుడు సింహాద్రి అప్పన్నకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం భారీ ఎత్తున బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

# టీడీపీ జిల్లా ఉపాధ్యక్షునిగా జూరెడ్డి రాము



**కె.కోటపాడు:** తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా మండలంలోని రొంగలినాయుడుపాలెం గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు జూరెడ్డి రాము నియమితులయ్యారు. ఇప్పటి వరకూ టీడీపీ మాడుగుల అసెంబ్లీ నియోజకవర్గం పోల్ మేనేజ్ మెంట్ ఇంచార్జిగా కొనసాగుతున్న రాము గతంలో టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా, జిల్లా తెలుగు యువత అధ్యక్షులుగా పనిచేశారు. అలాగే కె.కోటపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులుగా సేవలు అందించారు. తనకు బాధ్యతలు అప్పగించిన మాడుగుల ఎమ్మెల్యే, బండారు సత్యనారాయణ మూర్తి, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్, టిడిపి జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు తదితర పెద్దలకు రాము కృతజ్ఞతలు తెలిపారు. టిడిపి జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఐటీ మంత్రి, యువ కిశోరం నారా లోకేష్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు తదితరుల ఆదేశానుసారం వారి మార్గ దర్శకంలో పార్టీ బలోపేతం కోసం తనవంతు కృషిచేస్తానని రాము పేర్కొన్నారు.

# అప్పలరాజు అరెస్టుకు నిరసనగా సీపీఎం ఆందోళన




**నర్సీపట్నం:** సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.అప్పలరాజు అరెస్టును నిరసిస్తూ, స్థానిక ఐదు రోడ్ల జంక్షన్ కు సమీపంలో ఉన్న బస్ స్టాప్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం నిరసన తెలియజేసారు. అనంతరం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు మాట్లాడుతూ, నక్కపల్లిలో ప్రజల పక్షాన సీపీఎం చేస్తున్న పోరాటాలను అణగదొక్కాలనే దురుద్దేశంతో సీపీఎం నాయకులు అప్పలరాజుపై తప్పుడు కేసులు పెట్టారని ఆరోపించారు. అక్రమ కేసులతో ప్రజా పోరాటాలను ఆపలేరని అన్నారు. అప్పలరాజుపై పెట్టిన తప్పుడు కేసులను రద్దు చేసి తక్షణమే విడుదల చేయాలని రాజు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఈరెల్లి చిరంజీవి, డి.శివ, నానాజీ, గోవింద్, రమణ, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు




**చల్లపల్లి:** క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామాల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. పురిటిగడ్డ ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా క్రీస్తు జనన నాటికను అత్యద్భుతంగా ప్రదర్శించారు. ఐవీఎం డైరెక్టర్ డా. వేములపల్లి సురేష్ రోజా దంపతులు పాల్గొని క్రిస్మస్ సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఐవీఎం ప్రతినిధులు వేములపల్లి విజయ, సోఫి, విద్యార్థినీ విద్యార్థులు, విశ్వాసులు పాల్గొన్నారు. అనంతరం క్రిస్మస్ క్యారల్స్ ఆలపించారు..

# వాటర్‌టెక్ నుంచి నూతన శ్రేణి సీపీ ఫిట్టింగ్‌లు, శానిటరీవేర్




**విజయవాడ:** గత 27ఏళ్లుగా దేశంలోని బాత్‌వేర్, ప్లంబింగ్ సొల్యూ షన్స్ పరిశ్రమలో ఒక మార్గదర్శక, విశ్వసనీయ సంస్థగా ఉన్న వాటర్ టెక్ ఇండియా తన సీపీ ఫిట్టింగ్స్, శానిటరీవేర్ విభాగాన్ని వ్యూహాత్మక ఆవిష్కరణను ప్రకటించింది. ఇది ఆధునిక భారతీయ కుటుంబాల మారుతున్న అంచనాలకు అనుగుణంగా రూపొందించబడిన, సమగ్రమైన, సాంకేతికంగా అధునాతనమైన, డిజైన్-ఆధారిత ఉత్పత్తి శ్రేణిని పరిచయం చేస్తుంది. ఈ ఆవిష్కరణ కంపెనీకి పూర్తి కేటగిరీ పునఃసృష్టిని సూచిస్తుందని సీపీ ఫిట్టింగ్స్ అండ్ శానిటరీవేర్ బిజినెస్ హెడ్ మయాంక్ శర్మ పేర్కొన్నారు. నగరంలోని ఓ హోటల్లో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, 500 కంటే ఎక్కువ కొత్తగా అభివృద్ధి చేయబడిన, మెరుగుపరచబడిన ఉత్పత్తులను ఈ నూతన శ్రేణి కలిగి ఉందని ఆయన అన్నారు. ఎర్గోనామిక్ డిజైన్, ఉన్నతమైన ప్రవాహ నియంత్రణపై దృష్టి సారించి, మినిమలిస్ట్ మోడర్న్ నుండి టైమ్‌లెస్ క్లాసిక్ వరకు వివిధ సౌందర్య ప్రాధాన్యతలను తీర్చడానికి రూపొందించబడిన 10 విభిన్న నల్లాల సేకరణ శ్రేణులు ఇందులో ఉన్నాయని చెప్పారు. పెరుగుతున్న పట్టణీకరణ, ప్రీమియమైజేషన్, మెరుగైన పరిశుభ్రత ప్రమాణాలు, గృహ మెరుగుదలలో పెరిగిన పెట్టుబడుల కారణంగా శానిటరీవేర్, సీపీ ఫిట్టింగ్‌ల విభాగం బలమైన వృద్ధిని కొనసాగిస్తోందని వెల్లడించారు. వాటర్ టెక్ పునరుద్ధరించబడిన పోర్ట్‌ఫోలియో నాణ్యత, డిజైన్ స్థిరత్వం, పనితీరును అందించడం ద్వారా ఈ వృద్ధిని సాధించడానికి సిద్ధంగా ఉందని మయాంక్ శర్మ తెలిపారు.

# పెడిమికొండ అటవీ ప్రాంతంలో మద్యం తయారీపై దాడులు

### 1,200 లీటర్ల ఎఫ్.జే. వాష్ ధ్వంసం : ఎస్ఐ వై.తారకేశ్వరరావు



**నాతవరం:** జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ పి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, ఎస్సై వై.తారకేశ్వరరావు,సిబ్బంది, ఎక్సైజ్ పోలీసులతో కలిసి అక్రమ మద్యం తయారీపై చర్యలు చేపట్టారు. పక్కా సమాచారం మేరకు బుధవారం ఉదయం మండల పరిధిలోని పెడిమికొండ అటవీ ప్రాంతంలో పోలీస్, ఎక్సైజ్ సిబ్బంది సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అక్రమ మద్యం తయారీలో ఉపయోగించే 12 డ్రమ్స్, సుమారు 1,200 లీటర్లు ఎఫ్.జే. వాష్ ను గుర్తించి అక్కడికక్కడే పూర్తిగా ధ్వంసం చేశారు. అక్రమ మద్యం తయారీ, రవాణా, విక్రయాలపై జిల్లా వ్యాప్తంగా కఠినమైన నిఘా కొనసాగుతుందని తెలిపారు. ఇటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ వై. తారకేశ్వరరావు హెచ్చరించారు. ప్రజలు కూడా తమ పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినట్లయితే తక్షణమే సమాచారం అందించాలని ఎస్ఐ కోరారు.

# ఇరకం దీవిలో ఏర్పాట్లపై అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన



**తడ:** రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో తడ మండలంలో ఈ నెల 10, 11 తేదీలలో నిర్వహించనున్న ఫ్లెమింగో ఫెస్టివల్ ఏర్పాట్లను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. బీవీ పాలెం పరిధిలోని ఇరకం దీవితో పాటు ఫెస్టివల్‌కు సంబంధించిన వివిధ ప్రదేశాలను సందర్శించి, అవసరమైన మౌలిక వసతులు, భద్రతా ఏర్పాట్లు, పర్యాటకుల సౌకర్యాలపై అధికారులకు సూచనలు చేశారు. ఈ పరిశీలనలో ఏపీ టూరిజం రీజినల్ డైరెక్టర్ రమణ ప్రసాద్, జిల్లా పర్యాటక మరియు సాంస్కృతిక అధికారి జనార్ధన్, ఏపీ టిడిసీ డివిజనల్ మేనేజర్ శ్రీనివాసరావు, పర్యాటక శాఖ డీఈ శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు. అలాగే తడ మండల తహసీల్దార్ శరత్ బాబు, ఎంపీడీవో శేఖర్ నాయక్, ఎస్సై కొండప నాయుడులు కూడా అధికారులతో కలిసి ఏర్పాట్లను సమీక్షించారు. ఫ్లెమింగో ఫెస్టివల్ ద్వారా ప్రాంతీయ పర్యాటకాన్ని ప్రోత్సహించడం అని అధికారులు తెలిపారు. ప్రకృతి అందాలు, వలస పక్షుల సందడి మధ్య నిర్వహించనున్న ఈ ఫ్లెమింగో ఫెస్టివల్ రాష్ట్ర పర్యాటకానికి కొత్త ఊపునిస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# పర్యాటక అభివృద్ధిలోనూ స్పీడ్ ఆఫ్ డూయింగ్

- వినూత్న నమూనాలను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం
- హోమ్‌స్టేలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలి
- క్యాలెండర్ ప్రకారం పర్యాటక కార్యక్రమాలు
- జిల్లా పర్యాటక కౌన్సిల్ సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




విజయవాడ: ముఖ్యమంత్రి పిలుపునిచ్చిన స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ స్ఫూర్తికి అనుగుణంగా పర్యాటక రంగ అభివృద్ధికి కూడా సమష్టిగా కృషిచేయాల్సిన అవసరముందని, టూరిజంలో వినూత్న నమూనాలను ప్రభుత్వం ఎప్పుడూ ప్రోత్సహిస్తుందని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్‌లో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన జిల్లా పర్యాటక కౌన్సిల్ (డీటీసీ) సమావేశం జరిగింది. పర్యాటక శాఖ అధికారులతో పాటు ట్రావెల్స్, బోటింగ్ అసోసియేషన్ల ప్రతినిధులు హాజరైన ఈ సమావేశంలో కొండపల్లి ఎక్స్‌పీరియన్స్ సెంటర్, హోమ్‌స్టేలు, పర్యాటక ఈవెంట్లు, ట్యాక్సీ యాప్ తదితరాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు తీసుకున్న నిర్ణయాల సత్వర అమలుకు చర్యలు తీసుకోవాలన్నారు. పర్యాటక రంగంలో పెట్టుబడిదారులకు పూర్తిస్థాయి సహాయసహకారాలు అందజేయడం జరుగుతుందన్నారు. పర్యాటక రంగ సుస్థిర అభివృద్ధికి, స్థానిక ప్రజలకు ప్రత్యక్షంగా ఆర్థిక ఫలాలు అందించడంలో హోమ్‌స్టేలు కీలకపాత్ర పోషిస్తాయని.. వీటిపై ఔత్సాహికులకు అవగాహన కల్పించి, రిజిస్ట్రేషన్ చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. పర్యాటక సేవలు, ప్రత్యేక ప్యాకేజీలకు సంబంధించిన సమస్త సమాచారం అందుబాటులో ఉన్న ట్యాక్సీ యాప్‌ను అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. ప్రతి ఆటో, ట్యాక్సీలోనూ జిల్లాలోని పర్యాటక ప్రాంతాలు, ప్యాకేజీలకు సంబంధించిన బ్రోచర్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. డిజిటల్ కంటెంట్ ద్వారా కూడా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కొండపల్లి ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని.. హౌస్ బోట్, హెలీ టూరిజం తదితరాలపైనా ప్రత్యేకంగా దృష్టిసారించాలని సూచించారు. డిమాండ్ దృష్ట్యా వీలైనన్ని ఎక్కువ హౌస్ బోట్‌లు ఏర్పాటుచేసేలా ఔత్సాహికులను ప్రోత్సహించాలన్నారు. జనవరి 8 నుంచి మూడు రోజులపాటు జరగనున్న ఆవకాయ్ సినిమా, సంస్కృతి, సాహిత్యాల అమరావతోత్సవాన్ని విజయవంతం చేసేందుకు టూరిజం అధికారులు సమష్టిగా కృషిచేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సమావేశంలో పర్యాటక శాఖ ఆర్‌డీ వైవీ ప్రసన్నలక్ష్మి, ఎన్‌టీఆర్ జిల్లా పర్యాటక అధికారి ఎ.శిల్ప, ఏపీటీడీసీ ఈఈ ఎం.శ్రీనివాసరావు, బీఐటీసీ ఈడీ జి.ఉమామహేశ్వరరావు, డా. తరుణ్ కాకాని (అమరావతి బోటింగ్ క్లబ్), వాటర్ ఫ్లీట్ జీఎం నాంచారి, డీఆర్‌డీఏ, మెప్మా తదితర సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఈవీఎం, వీవీప్యాట్ గోదాముకు పటిష్ట భద్రత



## జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ రూరల్:** ఎలక్ట్రానిక్ వోటింగ్ మెషీన్లు (ఈవీఎం), వీవీప్యాట్ల గోదాముకు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని.. అయినా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సమన్వయ శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాలు, మార్గదర్శకాలకు అనుగుణంగా సాధారణ నెలవారీ తనిఖీలతో పాటు మూడు నెలలకోసారి రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి త్రైమాసిక తనిఖీలు నిర్వహించడంలో భాగంగా గా విజయవాడ గ్రామీణం, గొల్లపూడిలోని ఈవీఎం, వీవీప్యాట్ల గోదామును కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరుతో పాటు అగ్నిమాపక పరికరాలను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్లను భద్రపరుస్తున్న గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి ఎప్పటికప్పుడు సమగ్ర నివేదికను అందించడం జరుగుతోందన్నారు. అదేవిధంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోనూ త్రైమాసిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమెరాల పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలని సూచించినట్లు కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, ఎదుపాటి రామయ్య (తెలుగుదేశం), వై.ఆంజనేయ రెడ్డి (వై.ఎస్.ఆర్.సి.పి), బొంతు కృష్ణారెడ్డి (బీజేపీ), బొర్రా కిరణ్ (కాంగ్రెస్) తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు బోధనలు ఆదర్శనీయం

## ప్రజలకు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ క్రిస్మస్ శుభాకాంక్షలు



**విజయవాడ:** ఏసుక్రీస్తు త్యాగం అందరికీ ఆదర్శనీయమని.. క్రీస్తు జన్మదినం క్రిస్మస్ పండుగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సవాలతో ఆనందంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఏసు ప్రభువు ప్రేమ, కరుణ అనుసరణీయమని.. దైవదూతగా వచ్చిన ఏసు.. త్యాగం, ప్రేమ, కరుణలతో ప్రజలందరికీ ఒక మార్గం చూపారని తెలిపారు. పాపులను కూడా క్షమించడం, ఆయన క్షమాగుణానికి నిదర్శనమని అన్నారు. ఆయన చూపిన మార్గం స్ఫూర్తిదాయకమన్నారు. ఇతరులకోసం కూడా ప్రార్థనలు చేసే గొప్ప మనసు క్రైస్తవుల సొంత మని పేర్కొన్నారు. ఈ పర్వదినం జిల్లా ప్రజలంద రికీ ఆనందం, ఆరోగ్యం, సమృద్ధి తీసుకురావాలని ఆకాక్షిం చారు. క్రీస్తు కరుణతో జిల్లా అగ్రగామిగా నిలవాలని కోరుకుంటూ డా. లక్ష్మీశ శుభాకాంక్షలు తెలిపారు.

# సోలార్ విద్యుత్ వినియోగం మరింతగా పెరగాలి

## ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



అవనిగడ్డ, మహానగర్: పర్యావరణ హితమైన సోలార్ విద్యుత్ వినియోగం మరింతగా పెరగాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆకాంక్ష వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో సోలార్ విద్యుత్ 400వ కనెక్షనుదారుకు సబ్సిడీ మంజూరు ధృవీకరణ పత్రం అందించే కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, విద్యుత్ శాఖ ఎస్ఈ వీవీ చిరంజీవి కలిసి సోలార్ విద్యుత్ కనెక్షన్ పొందిన బొప్పన శేషారావుకు రూ.78వేలు సబ్సిడీ మంజూరు ధృవీకరణ పత్రం అందచేశారు. అవనిగడ్డ సబ్ డివిజనులో 400 సోలార్ విద్యుత్ కనెక్షన్ల లక్ష్యం సాధించిన సందర్భంగా కేక్ కట్ చేసి విద్యుత్ శాఖ అధికారులకు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇదే వేగం, తపనతో మరింత శ్రద్ధగా పని చేసి సోలార్ విద్యుత్ కనెక్షన్ల సంఖ్య గణనీయంగా పెరిగేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. గుజరాత్ రాష్ట్రంలో గృహాలు, వ్యవసాయ మోటార్లకు సోలార్ విద్యుత్ ఎప్పటినుంచో వినియోగంలో ఉందన్నారు. రాష్ట్రంలో సోలార్ విద్యుత్ వినియోగం విస్తృతంగా పెరిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, కేంద్ర ప్రభుత్వం సబ్సిడీతో సంపూర్ణ ప్రోత్సాహం అందిస్తోందని తెలిపారు. సోలార్ విద్యుత్ వినియోగం ప్రయోజనాల గురించి మరింతగా ప్రచారం చేసి ప్రజలను చైతన్యపర్చాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో అంతరాయము లేని విద్యుత్ సరఫరా ఎవరి ఇంటి నుంచి వాళ్లే పొందే అవకాశం సోలార్ విద్యుత్ సౌకర్యం ద్వారా కలుగుతుందని తెలిపారు. ఉయ్యూరులో ఉన్న విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయం చల్లపల్లిలో ఏర్పాటు చేయాలని ఎస్ఈ చిరంజీవికి ఎమ్మెల్యే సూచించారు. విద్యుత్ శాఖ ఎస్ఈ వీవీ చిరంజీవి మాట్లాడుతూ సోలార్ విద్యుత్ వినియోగంతో వినియోగదారులకు డబ్బు ఆదా కావడంతో పాటు, పర్యావరణానికి సైతం మేలు కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై సోలార్ విద్యుత్తు సౌకర్యం ఏర్పాటు చేసుకొని పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ సూచనల మేరకు విద్యుత్ శాఖ ద్వారా గ్రామాల్లో చేపట్టిన పనులు పూర్తి చేశామన్నారు. మిగిలిన చోట్ల ట్రాన్స్ఫార్మర్లు విద్యుత్తు స్తంభాల ఏర్పాటు త్వరలో పూర్తి చేస్తామన్నారు. నియోజకవర్గంలో వ్యవసాయ గృహ వినియోగ లైన్లను వేరు చేసే ప్రక్రియ 95శాతం పూర్తి చేశామని, మిగిలిన గ్రామాల్లో కూడా వేసవిలో పూర్తి చేస్తామని తెలిపారు. నియోజకవర్గంలో సోలార్ విద్యుత్ వినియోగం పెరిగేందుకు కృషి చేస్తున్న అధికారులను ఎమ్మెల్యే అభినందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఉయ్యూరు ఈఈ బీవీ సుధాకర్, అవనిగడ్డ, చల్లపల్లి డీఈఈలు నడకుదుటి సుబ్రహ్మణ్యేశ్వర రావు, పులి శివ నాగేశ్వరరావు, చల్లపల్లి ఈఆర్ఓ కార్యాలయ ఏఏఓ షణ్ముఖి, ఏఈఈలు ఎస్.వి.వి.సత్యనారాయణ, కే.గోపీచంద్, జి.వెంకటరాజు, జి.బసవశాస్త్రులు, పి.రవికుమార్, ఎం.పాండురంగారావు, సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా ఎస్ఈగా నూతనంగా బాధ్యతలు చేపట్టి తొలిసారి అవనిగడ్డ వచ్చిన సందర్భంగా ఎస్ఈ చిరంజీవి ఎమ్మెల్యేను తమ సిబ్బందితోపాటు మర్యాదపూర్వకంగా సత్కరించారు.